www.velthuru.com RNI TEL TEL/ 2019 / 78609 మంగళవారం

# వెలుతురు

రంగారెడ్డి। 12, మార్చి 2024 తెలుగు దిన పత్రిక

సంపుటి: 5 సంచిక: 292, పేజీలు: 12, వెల: రూ.5/-

బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు
కావలెను
తెలంగాణ రాష్ట్రంలో వెలుతురు తెలుగు దిన పత్రిక, యందు పని చేయుటకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
86398 40328
రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్, హైదరాబాద్, నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, జిల్లా కేంద్రాల్లో ఉండి పనిచేసేవారికి ప్రాధాన్యత



## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహ స్వామి

# బ్రహ్మోత్సవాలు

**పట్టువస్త్రాలు సమర్పించిన సిఎం రేవంత్ దంపతులు**

**మంత్రులు భట్టి, ఉత్తమ్ తదితరుల రాక**

**భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు**

**తీర్థప్రసాదాలు ఇచ్చి, ఆశీర్వాదం చేసిన పండితులు**

యాదగిరిగుట్ట,మార్చి11(వెలుతురు): శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు వేడుకలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సతీసమేతంగా పాల్గొన్నారు. ఆయనతోపాటు మంత్రులు, ఇతర కాంగ్రెస్ నేతలు పూజల్లో పాల్గొన్నారు. తొలిసారిగా సీఎం హోదాలో యాదగిరిగుట్టకు వచ్చిన రేవంత్ రెడ్డికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా తొలిరోజు పూజలో పాల్గొన్న రేవంత్ రెడ్డి సతీసమేతంగా స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పండితుల వేదాశీర్వచాలు తీసుకున్నారు. వారికి వేద పండితులు ప్రత్యేక తీర్థప్రసాదాలు అందించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా జరిగిన తొలి రోజు వేడుకలో సీఎం రేవత్‌తోపాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కొండా సురేఖ, కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ పూజల్లో పాల్గొన్నారు. యాదగిరిగుట్టలో లక్ష్మీనరసింహ స్వామివారి బ్రహ్మోత్సవాలు సోమవారం నుంచి 11 రోజులపాటు జరుగనున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి యాదగిరి గుట్టకు వస్తున్న వేళ భారీగా కాంగ్రెస్ శ్రేణులు అక్కడకు చేరుకున్నారు. ఈ సందర్భంగా కాసేపు తోపులాట జరిగింది. కొందరు కాంగ్రెస్ నేతలను గుడి వద్దకు వెళ్లనీయకుండా పోలీసులు అడ్డుకోవడం చర్చనీయాంశమైంది. పోలీసుల తీరుకు నిరసనగా వారంతా ధర్నా చేపట్టారు. పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వారికి సర్దిచెప్పడంతో వారంతా శాంతించి ఆందోళన విరమించారు. ఇకపోతే యాదగిరిగుట్టపై వెలసిన లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు ఇప్పటికే పూర్తి చేశారు. కాంగ్రెస్ సర్కారు వచ్చిన తర్వాత జరుగుతున్న తొలి

మిగతా.. 2లో

# 14 ఎంపీ సీట్లు గెలుస్తాం..

**బీఆర్ఎస్, బీజేపీ.. రెండు పార్టీలు ఒక్కటే**

**కాంగ్రెస్ ఓడించాలని భ్రమలు పడుతున్నాయి**

**ప్రభుత్వాన్ని కూల్చేయాలని చూస్తున్నాయి**

**మణుగూరు ప్రజాదీవెన సభలో సీఎం రేవంత్ రెడ్డి**



హైదరాబాద్,మార్చి11(వెలుతురు): తెలంగాణలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం ముమ్మరం చేసింది. మహబూబ్ నగర్ లో తొలి సభ నిర్వహించి ఎన్నికల సమర శంఖారాన్ని పూరించింది. తాజాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో ప్రజాదీవెన సభ నిర్వహించింది. ఈ సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. బీఆర్ఎస్, బీజేపీలపై విమర్శనాస్త్రాలు సంధించారు. ఈ రెండు పార్టీలు ఒక్కటేనని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, బీజేపీ కలిసి కాంగ్రెస్ ను లక్ష్యంగా చేసుకున్నాయని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడించాలని భ్రమలు పడుతున్నాయని విమర్శించారు. తమ ప్రభుత్వాన్ని కూల్చేయాలని చూస్తున్నాయని సీఎం రేవంత్ ఆరోపించారు. మణుగూరు సభ వేదికగా బీఆర్ఎస్ కు సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరికలు జారీ చేశారు. తాము గేట్లు తెరిస్తే గులాబీ పార్టీలో ఎవరూ మిగలరని స్పష్టంచేశారు. కేసీఆర్ ఫ్యామిలీ తప్ప అందరూ కాంగ్రెస్ లోకి వచ్చేస్తారని అన్నారు. బీజేపీ ప్రకటించిన 9 సీట్లలో బీఆర్ఎస్ తమ అభ్యర్థులను ప్రకటించలేదని తెలిపారు. బీఆర్ఎస్ ప్రకటించిన 4 సీట్లలో బీజేపీ అభ్యర్థులను ప్రకటించడంలేదన్నారు. వీళ్ల అవగాహన ఎలా ఉందో ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. ఖమ్మం అభ్యర్థిగా నామా నాగేశ్వరరావు పేరును ఎందుకు ప్రకటించలేదు? అని నిలదీశారు. గులాబీ పార్టీకి దిక్కులేదా? అని ప్రశ్నించారు. మహబూబాబాద్ సిట్టింగ్ ఎంపీ మాలోత్ కవిత పేరు ఎందుకు ప్రకటించలేదు? ఆమెకు టికెట్ ఇవ్వరా? అని అడిగారు. కేసీఆర్, హరీష్ రావు ప్రాతినిధ్య వహిస్తున్న మెదక్ జిల్లాలో బీఆర్ఎస్ కు అభ్యర్థి దొరకడంలేదా? అన్నారు. నిజామాబాద్ లో కవితకు టికెట్ ఎందుకు ఇవ్వడం లేదు? ప్రజలు మళ్లీ బండకేసి కొడతారని అనుమానమా? అని ప్రశ్నించారు. సికింద్రాబాద్ లో గతంలో పోటీ చేసిన శ్రీనివాస్ యాదవ్ కొడుకుకి టికెట్ ఎందుకు ఇవ్వడంలేదు? అని రేవంత్ నిలదీశారు. లోక్ సభ ఎన్నికల విజయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో 14 ఎంపీ సీట్లు గెలుస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కు పార్టీకి కార్యకర్తలే బలమని స్పష్టం చేశారు. వారే హస్తం పార్టీని తెలంగాణలో అధికారంలోకి తీసుకొచ్చారని తెలిపారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ 9 స్థానాలు గెలిచింది. ఒక్కస్థానంలో మాత్రమే బీఆర్ఎస్ విజయం సాధించింది. 10 స్థానాలకుగాను 9 సీట్లు గెలిపించినందుకు ఓటర్లకు రేవంత్ కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తుందని రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. 6 గ్యారంటీలను అమలు చేసి తీరుతామన్నారు. ఇప్పటికే మహలక్ష్మి, గృహజ్యోతి , ఆరోగ్యశ్రీ పథకాలను ఇచ్చిన మాట ప్రకారమే అమలు చేస్తున్నామన్నారు. మరో గ్యారంటీని అమలు చేయడానికి ఖమ్మంలో శ్రీకారం చుట్టామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని తాజాగా సీఎం రేవంత్ రెడ్డి ఖమ్మంలో ప్రారంభించారు. పేదల ఇళ్లను దేవాలయాలుగా సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి రూ. 22, 500 కోట్లు కేటాయించామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయలేదని విమర్శించారు. కేసీఆర్ తెలంగాణ ప్రజలను పదేళ్లపాటు మోసం చేశారని మండిపడ్డారు.



## నేటి నుంచే రంజాన్

# ఉపవాస దీక్షలు

హైదరాబాద్,మార్చి11(వెలుతురు): ఈసారి సౌదీ అరేబియాలో మార్చి 10వ తేదీన ఆదివారం సాయంత్రం నెలవంక దర్శనం ఇచ్చింది. దీంతో 11వ తేదీ సోమవారం నుంచి అక్కడ చంద్రుడు దర్శనమివ్వనున్నాడు. భారతదేశం, పాకిస్థాన్‌తో పాటు మరికొన్ని దేశాల్లో మరుసటిరోజున చంద్రుడు దర్శనమిస్తాడు. అందుకే సౌదీ తర్వాతి రోజు నుంచి మన దేశంలో ఉపవాస దీక్షలు ప్రారంభమవుతాయి. ఈ నేపథ్యంలో ఈ ఏడాది మన దేశంలో 12వ తేదీ నుంచి

మిగతా.. 2లో

# అక్రిడీటేషన్ సాధనకై నాజా అలుపెరుగని పోరాటం

- **జర్నలిస్ట్ పోరాటానికి నాజా అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్ధారం సహకారం**
- **అక్రిడిటేషన్ కార్డు సాధించేవరకు నాజా అత్యంత సహకారం**
- **నాజా జాతీయ అధ్యక్షుల ఆధ్వర్యంలో హై కోర్టును ఆశ్రయించి యుద్ధం**
- **చివరకు నేడు అక్క్రిడిటేషన్ స్వీకరణ**
- **నాజా జాతీయ అధ్యక్షులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపిన రాఘవేందర్ గౌడ్**
- **హైకోర్టు ఆదేశాలు పాటించిన గద్వాల కలెక్టర్‌కు ధన్యవాదములు తెలిపిన ఉమ్మడి జిల్లా నాజా అధ్యక్షులు రవి కుమార్**





వెలుతురు హైదరాబాద్ ఫిబ్రవరి 11,2024: గద్వాల జిల్లాకు చెందిన రాఘవేందర్ గౌడ్ కు అక్రిడేషన్ కార్డు పొందెందుకు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ డిపిఆర్ఓ చెన్నమ్మ రాఘవేందర్ గౌడ్ కు అక్రిడిటేషన్ కార్డు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేసింది. ఈ క్రమంలో ఒక సంవత్సరకాలం గడిచిపోయింది. అక్రిడేషన్ కార్డుకు ఎందుకు అర్హుని కాను అంటూ రాఘవేందర్ గౌడ్ ఆర్టిఐ సైతం పెట్టగా నాకే ఆర్టిఐ పెడతావా అంటూ అది రిటర్న్ తీసు కుంటే అక్రిడిటేషన్ కార్డు ఇవ్వాలో వద్దు ఆలోచిస్తానంటూ లేకపోతే నీపై కేసులు పెడతా అంటూ అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తూ వచ్చింది. ఈ క్రమంలో నాన్ అక్రిటిషన్ జర్నలిస్ట్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్ధారంని సంప్రదించగా తాను కూడా డిపిఆర్వో తో మాట్లాడగా సాకులు చెబుతూ నానుస్తూ వచ్చింది. విషయాన్ని గ్రహించిన నాన్ అక్రిడిటేషన్ జర్నలిస్ట్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్ధారం ఈ అంశంపై తెలంగాణ రాష్ట్ర హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. జి. ఓ.129 ప్రకారము వాస్తవాలు స్వీకరించిన తెలంగాణ హైకోర్టు నాలుగు వారాల్లోగా అక్రిడిటేషన్ కార్డు మంజూరు చేయాలని ఆదేశాలు జారీ చేయడంతో గద్వాల జిల్లాలో పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల అందరికి అక్రిడిటేషన్ కార్డులు నేడు ఇవ్వడం జరిగింది. ఈ విధంగా అక్రిటేషన్ కార్డులు రావడానికి కృషి చేసిన జాతీయ అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్ధారంకు గద్వాల జిల్లాకు చెందిన జర్నలిస్టులు మరియు రాఘవేందర్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మిగతా.. 2లో

# వేడెక్కిన తెలంగాణ రాజకీయం

**నేడు మూడు పార్టీల ప్రచారహోరు**

**కరీంనగర్‌లో కెసిఆర్ కదనభేరీ**

**పరేడ్‌గ్రౌండ్స్‌లో కాంగ్రెస్ నారీశక్తి**

**ఎల్బీ స్టేడియంలో అమిత్‌షా సమావేశం**



హైదరాబాద్,మార్చి11(వెలుతురు): తెలంగాణ రాజకీయాలు వేడెక్కాయి. కాంగ్రెస్‌లోకి చేరికలు ఊపందుకున్నాయి. కాంగ్రెస్, బిజెపిల్లోకి చేరికలు ఊపందు కున్నాయి. తాజా రాజకీయాలాతో బిఆర్ఎస్ దిక్కుతోచని స్థితికి వెళ్లింది. అధికారం కోల్పోవడంతో బిఆర్ఎస్ నుంచి నేతలంతా వెళ్లిపోతున్నారు. మరోవైపు బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ సభలతో రాజకీయాలను వేడెక్కిస్తున్నాయి. 12వ తేదీ ఈ మూడు పార్టీలు ముఖ్య కార్యక్రమాలను ప్రకటించాయి. తెలంగాణ పాలిటిక్స్‌లో 12వ తేదీ బిగ్ డే కానుంది. మార్చి 12 తెలంగాణలో పొలిటికల్ హీట్ పెంచుతోంది. ఒకేరోజు రంగంలోకి అమిత్ షా, రేవంత్ రెడ్డి , కేసీఆర్ దిగనున్నారు. మంగళవారం కాంగ్రెస్ , బీజేపీ , బీఆర్ఎస్ పోటా పోటీ సభలు నిర్వహించారు. షెడ్యూల్‌కు ముందే పార్లమెంట్ ఎన్నికల శంఖారావాన్ని పార్టీలు

మిగతా.. 2లో

# ఎన్నికల సన్నద్ధతపై సమీక్ష

**అన్ని రాష్ట్రాల అధికారులతో సీఈసీ భేటీ**

**ఈ వారంలోనే ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం!?**




న్యూఢిల్లీ,మార్చ్11(వెలుతురు): సార్వత్రిక ఎన్నికల నిర్వహణ కోసం కేంద్ర ఎన్నికల సంఘం సన్నద్ధమవుతోంది. త్వం లోనే ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనుంది. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు తెలుస్తోంది. కేంద్ర ఎన్నికల సంఘం బృందం ఇప్పటికే ఆయా రాష్ట్రాల్లో పర్యటించి పరిస్థితులను అంచనా వేశారు. ఇక ఈ వారంలోనే ఎన్నికల నోటిఫికేషన్ రావొచ్చని వార్తలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే ఎన్నికల నిర్వహణలో భాగంగా సోమవారం రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు సంబంధించిన ఎన్నికల పరిశీలకులతో కేంద్ర ఎన్నికల సంఘం సమావేశం అయింది. సీఈసీ రాజీవ్‌కమార్, సీనియర్ ఎన్నికల అధికారులు ఈ భేటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో తీసుకోవల్సిన జాగ్రత్తలు, అనుసరించాల్సిన విధానంపై ఎన్నికల సంఘం పలు సూచనలు చేసింది. ఈ సమావేశంలో మొత్తం 2150 ఐఏఎస్, ఐపీఎస్

మిగతా.. 2లో



**పౌరసత్వ సవరణ చట్టం-2019**

# అమలుకు చర్యలు

**గెజిట్ విడుదల చేసిన కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ**


న్యూఢిల్లీ,మార్చ్11(వెలుతురు): ఎంతో వివాదాస్పదమైన పౌరసత్వ సవరణ చట్టం-2019 కు సంబంధించిన విధి విధానాలు, అమలు నిబంధనలను.. నాలుగేళ్ల తర్వాత నేడు ప్రకటించింది. కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ వీటిని గెజిట్ విడుదల చేసింది. పౌరసత్వ సవరణ చట్టం - 2019కి డిసెంబర్‌లోనే రాష్ట్రపతి అనుమతి లభించింది. కేబినెట్

మిగతా.. 2లో

## ఢిల్లీ-గురుగ్రామ్ మార్గంలో

# ట్రాఫిక్ సులభతరం

**ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వేను ప్రారంభించిన మోడీ**



న్యూఢిల్లీ,మార్చ్11(వెలుతురు): ఢిల్లీ-గురుగ్రామ్ మార్గంలో ట్రాఫిక్‌ను సులభతరం చేసే ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వేను ( ప్రధాని మోడీ ప్రారంభించారు. ఈ ఎక్స్‌ప్రెస్ ద్వారా ఢిల్లీ-గురుగ్రామ్ ప్రయాణం ఇకపై సులభతరం కానుంది. ఈ ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వేను స్తంభాలపై నిర్మించారు. మొత్తం 18 కి.మీల పొడవునా ఉన్న ఈ మార్గంలో అనేక అండర్‌పాస్‌లు, సర్వీస్ రోడ్లు ఉన్నాయి. మొత్తం ఎనిమిది లైన్లతో ఈ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మించారు. ఈ రూటు ఐజీఐ విమానాశ్రయం, గురుగ్రామ్ బైపాస్‌లను కనెక్టివిటీ చేయనుంది. భారతదేశంలోనే మొట్ట మొదటి 8 లైన్ల ఎక్స్‌ప్రెస్‌వే కావడం దీనికే సొంతం. అత్యాధునిక మౌలిక సదుపాయాలతో దీన్ని నిర్మించారు. ఢిల్లీ-హర్యానా సరిహద్దు నుంచి బసాయి రైల్వే ఓవర్‌బ్రిడ్జ్ వరకు 10.2

మిగతా.. 2లో

GeneralNEWS

## వేడెక్కిన తెలంగాణ రాజకీయం

**మొదటిపేజీ తరువాయి..**

పూరిస్తున్నాయి. అభివృద్ధి పనుల ప్రారంభం, శంకు స్థాపనలతో సీఎం రేవంత్ స్పీడ్ పెంచారు. రేపు పరేడ్ గ్రౌండ్‌లో రేవంత్ మహిళాశక్తి సభ.. మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. పార్లమెంటు ఎన్నికల కోడ్ ముందే పథకాలను రేవంత్ ప్రారంభించేస్తున్నారు. అలాగే కరీంనగర్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కదన భేరి బహిరంగ సభ నిర్వహించనున్నారు. కాళేశ్వరంపై ప్రభుత్వ వైఖరిని ఎండగట్టి ఎన్నికలకు పార్టీని సిద్ధం చేసేలా కేసీఆర్ ప్రసంగించనున్నారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా సభ నిర్వహించనున్నారు. ఒకే రోజు మూడు ప్రధాన పార్టీల సభలతో ఆసక్తిగా తెలంగాణ రాజకీయం ఆసక్తికరంగా మారింది. ఈ క్రమంలో పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

## అక్రిడీటేషన్ సాధనకై నాజా అలుపెరుగని పోరాటం

**మొదటిపేజీ తరువాయి..**

ఈ సందర్భంగా నాన్ అక్రిడీటేషన్ జర్నలిస్ట్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్ధారం మాట్లాడుతూ జర్నలిస్టు ప్రతి ఒక్కరూ ప్రతి విషయాన్ని చాలెంజింగ్ గా తీసుకొని అధికారులు పెట్టే ఇబ్బందులను ఇబ్బందిగా కాకుండా ఛాలెంజింగ్ గా తీసుకొని ముందుకు వెళితే రాఘవేందర్ గౌడ్ లాంటి వారికి అనేకమందికి నా వంతు సహకారం ఉంటుందంటూ కలం కార్మికుల కోసం గతంలో అనేక ఉద్యమాలు చేపట్టిన విషయాలను గుర్తుకు చేస్తూ ఇబ్బందులు ఎదుర్కొనే ఏ కలంకార్మికుడైన నేరుగా నన్ను సంప్రదిస్తే (9441739988) వారికి న్యాయం జరిగే వరకూ నా పోరాటం ఉంటుందని తెలియజేశారు.

## ఎన్నికల సన్నద్ధతపై సమీక్ష

**మొదటిపేజీ తరువాయి..**

అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి సంబంధించిన వివరాలను కేంద్ర ఎన్నికల సంఘం ట్వీట్ చేసింది. 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో అనుసరించాల్సిన విధానంపై అధికారులతో సమీక్ష నిర్వహించినట్లు ఈసీ ట్వీట్ చేసింది. మరోవైపు దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల పార్టీలు ఎన్నికల యుద్ధంలోకి దిగిపోయాయి. ఆయా పార్టీలు ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించేశాయి. బీజేపీ ఇప్పటికే 195 మందితో కూడిన తొలి జాబితాను ప్రకటించింది. అలాగే కాంగ్రెస్ కూడా 39 మందితో కూడిన ఫస్ట్ జాబితాను రిలీజ్ చేసింది. ఆదివారం తృణమూల్ కాంగ్రెస్ కూడా పబ్లిక్ మీటింగ్‌లో అభ్యర్థులను ప్రకటించి.. ప్రజలకు సీఎం మమత పరిచయం చేశారు. ఇలా ఆయా ప్రధాన పార్టీలన్నీ అభ్యర్థులను ప్రకటించి.. ప్రచారంలో దూసుకుపోతున్నాయి. ప్రధాని మోడీ కూడా దేశ వ్యాప్తంగా ఆయా రాష్ట్రాల్లో పర్యటిస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తున్నారు. ఎన్డీఏ కూటమి 400 సీట్లకు పైగా గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇంకోవైపు ఇండియా కూటమి కూడా అధికారంపై ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

## పౌరసత్వ సవరణ చట్టం-2019 అమలుకు చర్యలు

**మొదటిపేజీ తరువాయి..**

ఆమోదం కూడా వచ్చింది. కానీ.. దీనిపై నిబంధనలు ఇంతవరకూ రాకపోవడంతో ఈ చట్టం అమల్లోకి రాలేదు. తాజాగా ఈ చట్టం విధివిధానాలపై కేంద్రం ప్రకటన చేసింది. లోక్ సభ ఎన్నికలకు మరో నాలుగురోజుల్లో షెడ్యూల్ విడుదల కానున్న నేపథ్యంలో.. అంతకంటే ముందే పౌరసత్వ సవరణ చట్టాన్ని అమలు చేయాలని కేంద్రం భావించింది. ఇటీవల కేంద్రహోంమంత్రి అమిత్ షా సైతం దీనిపై మాట్లాడారు. జూలైపై లోక్ సభ ఎన్నికలకు ముందే నోటిఫికేషన్ విడుదలవుతుందని పేర్కొన్నారు. ఇది కూడా కాంగ్రెస్ పార్టీ నేతల వాగ్దానమేనని షా తెలిపారు. దేశ విభజన తర్వాత పొరుగు దేశంలో వేధింపులకు గురవుతున్న వారికి పౌరసత్వం కల్పిస్తామని వాగ్దానం చేసిన నాటి కాంగ్రెస్ ప్రభుత్వం.. ఆ తర్వాత దానిని నుంచి వెనక్కి తగ్గిందన్నారు. సీఏఏ పేరు చెప్పి ముస్లింలను భయపెడుతున్నారని, నిజానికి దీనివల్ల ఎవరి పౌరసత్వానికీ ఇబ్బంది ఉండదని తెలిపారు.

బంగ్లాదేశ్, ఆఫ్గనిస్థాన్‌లలో హింసకు గురై భారత్‌కు వలసగా వచ్చిన ముస్లిమేతరులకు పౌరసత్వం ఇచ్చేందుకు తీసుకొచ్చిన చట్టం సీఏఏ అని అమిత్ షా వివరించారు. ఈ ప్రక్రియ అంతా ఆన్ లైన్ లోనే జరుగుతుంది. దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్న ప్రధాని మోదీ.. దీనిపై కీలక ప్రకటన చేస్తారని సమాచారం.

## ఢిల్లీ-గురుగ్రామ్ మార్గంలో ట్రాఫిక్ సులభతరం

**మొదటిపేజీ తరువాయి..**

కిలోమీటర్ల దూరం. మరియు బసాయి =ాదీ నుంచి ఖేర్కి దౌలా క్లోవర్‌లీఫ్ ఇంటర్‌ఛేంజ్ వరకు 8.7 కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉంది.

ముఖ్యాంశాలు ఇవే..

1. భారతదేశంలోనే ప్రీమియర్ ఎలివేటెడ్ అర్బన్ ఎక్స్‌ప్రెస్ వే కావడం విశేషం. ఎనిమిది



లేన్‌లతో సింగిల్ పిల్లర్ ఫ్లైఓవర్‌ను కలిగి ఉంది. దీన్ని సుమారు రూ. 9 వేల కోట్లతో నిర్మించారు.

2. హర్యానాలో 19 కిలోమీటర్లు.. ఢిల్లీలో 10 కిలోమీటర్లు విస్తరించి ఉంది. ఈ ఎక్స్‌ప్రెస్‌వే ఢిల్లీ-గురుగ్రామ్ ఎక్స్‌ప్రెస్‌వేలో శివ్-మూర్తి నుంచి ప్రారంభమై ఖేర్కి దౌలా టోల్ ప్లాజా దగ్గర ముగుస్తుంది.

3. టన్నెల్‌లు మరియు అండర్‌పాస్‌లు, అట్-గ్రేడ్ రోడ్ సెక్షన్, ఎలివేటెడ్ ఫ్లైఓవర్ మరియు ఫ్లైఓవర్ కాన్ఫిగరేషన్‌పైన ఉన్న ఫ్లైఓవర్‌తో సహా నాలుగు బహుళ-స్థాయి ఇంటర్‌ఛేంజ్‌లను కలిగి ఉంది.

4. ఒకే పిల్లర్‌పై ఎనిమిది లేన్లలో 9-కిలోమీటర్ల పొడవు.. 34 మీటర్ల వెడల్పు గల ఎలివేటెడ్ రహదారి ద్వారా ప్రత్యేకించబడింది,. ఇది దేశంలోనే మొట్టమొదటి ఇంజనీరింగ్ అద్భుతం.

5. ద్వారకా సెక్టార్ 25లో రాబోయే ఇండియా ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ (%××జజ%)కి నేరుగా యాక్సెస్ అందించడం మరియు లోతులేని సొరంగం ద్వారా ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి ప్రత్యామ్నాయ మార్గంగా సేవలు అందించబడుతుంది.

6. సమర్థవంతమైన రవాణా వ్యవస్థ (%×ూ%)తో పాటు అధునాతన భద్రతా యంత్రాంగాలు మరియు పూర్తి ఆటోమేటెడ్ టోల్ సేకరణ వ్యవస్థను కలిగి ఉంటుంది.

7. నిర్మాణం నాలుగు దశలుగా నిర్వహించబడింది. మహిపాల్‌పూర్‌లోని శివమూర్తి నుంచి బిజ్వాసన్ వరకు. బిజ్వాసన్ %=ాదీ% నుంచి గురుగ్రామ్‌లోని ఢిల్లీ-హర్యానా సరిహద్దు వరకు. ఢిల్లీ-హర్యానా సరిహద్దు నుంచి బసాయి %=ాదీ% వరకు. బసాయి %=ాదీ% నుంచి ఖేర్కి దౌలా క్లోవర్‌లీఫ్ ఇంటర్‌చేంజ్ వరకు విస్తరించి ఉంది.

8. మొత్తం ఈ నిర్మాణానికి 2 లక్షల %మీ% ఉక్కు, 20 లక్షల క్యూబిక్ మీటర్ల కాంక్రీటు వినియోగించారు.

2019. మార్చి 9వ తేదీన ఆనాటి కేంద్ర మంత్రులు సుష్మా స్వరాజ్, అరుణ్ జైట్లీ, నితిన్ గడ్కరీలు శంకుస్థాపన చేశారు. మొత్తానికి ఐదేళ్ల తర్వాత ఈఅర్బన్ రహదారి అందుబాటులోకి వచ్చింది. దీని ద్వారా చాలా సమయం ఆదా అవుతుంది. ఈ కార్యక్రమంలో హర్యానా ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, కేంద్ర మంత్రి గడ్కరీ పాల్గొన్నారు.

# నేటి నుంచే రంజాన్ ఉపవాస దీక్షలు

**మొదటిపేజీ తరువాయి..**

మంగళవారం నుంచి రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ మాసంలో ప్రపంచంలోని ముస్లింలందరూ ఉపవాస దీక్షను కొనసాగిస్తారు. ఇస్లాం మతం ఆచారాల ప్రకారం, ఉపవాసాన్ని విరమించడానికి, ఉపవాసం ప్రారంభించే ముందు సెహ్రీ, ఇఫ్తార్ నిర్వహిస్తారు. ముస్లింలు ఈ నెల అంతా ఉపవాసం ఉంటారు. ఇందులో సూర్యోదయానికి ముందు సెహ్రీని, సాయంత్రం ఇఫ్తార్ తింటారు. సెహ్రీ సమయంలో పొరపాటున కూడా ఈ పదార్థాలు తినవద్దని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అవేంటో తెలుసుకుందాం. సెహ్రీ సమయంలో మీరు తృణధాన్యాల అల్పాహారం తినకుండా ఉండాలి. శరీరానికి కావాల్సిన దానికంటే చాలా ఎక్కువ షుగర్ ఉంటుంది. అటువంటి పరిస్థితిలో, మీ రక్తంలో చక్కెర వేగంగా పెరుగుతుంది. ఇది మంచిది కాదు అని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. చికెన్ ఫ్రై, సమోసా, పకోడాలు లేదా చిప్స్ మీకు రుచికరంగా అనిపించవచ్చు, కానీ అవి ఉపవాస సమయంలో మీకు సమస్యగా మారవచ్చు. దీని వల్ల కడుపు ఉబ్బరం, అజీర్తి, ఎసిడిటీ వంటి సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. అటువంటి పరిస్థితిలో సెహ్రీ సమయంలో వీటిని కూడా తినడం మానుకోండి. సెహ్రీ సమయంలో మీరు శీతల పానీయాలు, సోడా వంటి ప్రమాదకరమైన పానీయాలను తీసుకోకూడదు. అవి అధిక చక్కెరను కలిగి ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిని వేగంగా పెంచుతాయి. అంతేకాకుండా, వీటిని తాగడం ద్వారా రోజంతా ఆకలి, ఇతర కోరికలను ఎదుర్కోవలసి ఉంటుంది. సెహ్రీ సమయంలో పిజ్జా, బర్గర్, చీజ్ మొదలైన కొవ్వు పదార్థాలు కూడా తినకూడదు. ఇది అజీర్ణానికి కారణమవుతుంది. జీర్ణం కావడానికి చాలా సమయం పడుతుంది కాబట్టి, మీరు రోజంతా అసౌకర్యంగా ఉండవచ్చు. ఉపవాస సమయంలో భగవంతుడిని ఆరాధించడంలో కూడా ఇది ఆటంకంగా మారుతుంది. మీరు స్పైసీ ఫుడ్‌ను ఎంతగా ఇష్టపడినా, సెహ్రీ సమయంలో అలాంటి ఆహారాన్ని తినడం వల్ల మీ కడుపు, ఛాతీలో మంట వంటి సమస్యలు వస్తాయి. అందువల్ల లైట్ ఫుడ్‌ను తీసుకోవడం మంచిది. సెహ్రీ సమయంలో మీరు కెఫీన్ ఉన్న వస్తువులను కూడా తీసుకోకూడదు. ఇది శరీరంలో నిర్జలీకరణానికి కారణమవుతుంది. మీరు రోజంతా దాహంతో బాధపడవచ్చు. మీరు టీ లేదా కాఫీని ఎక్కువగా తీసుకుంటే అవి మీ శరీరం నుంచి నీటిని పీల్చుకుంటాయి.

# వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు

**మొదటిపేజీ తరువాయి..**

బ్రహ్మోత్సవాలు కావడంతో ఆ పార్టీ నాయకులు కూడా దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు. తొలి రోజు స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వస్తీవాచనం, అంకురారోపణం, విశ్వక్సేనారాధన, రక్షాబంధనంతో ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఉదయం 11 గంటలకు సీఎం రేవంత్ తో పాటు సీనియర్ మంత్రులు వేడుకల్లో పాల్గొని భద్రాచలం వెళ్లారు. యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి వస్తున్న నేపథ్యంలో కొండపైన దేవస్థానం అధికారులు ఆంక్షలు విధించారు. ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు దర్శనాలను నిలిపివేసారు. కొండపైకి వచ్చే భక్తుల వాహనాలను అనుమతించలేదని స్పష్టం చేశారు. సీఎం, మంత్రుల పర్యటన తర్వాత యధావిధిగా భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు. 11 రోజులపాటు జరగనున్న స్వామి వారి బ్రహ్మోత్సవాలు 21న జరిగే శృంగార డోలోత్సవంతో ముగియనున్నాయి. ప్రధాన ఆలయ ఉద్ఘాతన తర్వాత రెండోసారి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఉత్తర మాడ వీధుల్లో స్వామి వారి కళ్యాణం నిర్వహించనున్నారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలు జరిగే 11 రోజులపాటు స్వామి వారికి నిత్య మొక్కు, కళ్యాణాలు, సుదర్శన నారసింహ హవన పూజలను నిలిపివేసినట్లు అధికారులు వెల్లడించారు. కాగా బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లను పూర్తి చేసినట్లు అధికారులు చెప్పారు. స్వామివారి బ్రహ్మోత్సవాలను వీక్షించేందుకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశారు.

పదివేల మంది కూర్చునేలా ప్రత్యేక కళ్యాణ మండపాన్ని ఆలయ అధికారులు సిద్ధం చేశారు.

## దళిత డిప్యూటీ సీఎం పట్ల కులవివక్షపై అగ్రకుల దురహంకారానికి ఈ వివక్షే నిదర్శనం

**సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి.**

**టెంపుల్ ఈవో పై చర్యలు తీసుకోవాలి**

**డి హెచ్ పి ఎస్ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ డిమాండ్**



**వెలుతురు హైదారాబాద్ మార్చి 11:** యాదాద్రి గుట్టపై బ్రహ్మోత్సవాల ప్రారంభానికి ప్రభుత్వం తరపున వెళ్ళిన దళిత డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను నేలపై కూర్చోబెట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉత్తమ్ కుమార్ రెడ్డి వారి సతీమణుల సైతం కుర్చీలలో కూర్చొని మల్లు భట్టి విక్రమార్క పట్ల కులవివక్ష పాటించారని ఇది వారి అగ్రకుల దురహంకారానికి నిదర్శనమని తక్షణమే సీఎం బహిరంగ క్షమాపణ చెప్పాలని దళిత హక్కుల పోరాట సమితి డి హెచ్ పి ఎస్ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ డిమాండ్ చేసింది. ఈ దుర్మార్గమైన అమానుష సంఘటనను ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఖండించాలని డి హెచ్ పి ఎస్ కోరింది. ఈ కుల వివక్ష ఘటనను డి హెచ్ పి ఎస్ తీవ్రంగా ఖండిస్తూ డి హెచ్ పి ఎస్ రాష్ట్ర కౌన్సిల్ ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ మేరకు మాట్లాడుతూ డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ మాట్లాడుతూ అందరితో సమానంగా కాక కింద ఎందుకు కూర్చున్నాడు? బ్రాహ్మణ్య కుట్రల ప్రకారం, భట్టి హిందువే ఐనా, నిచ్చెనమెట్ల కుల వ్యవస్థలో అతడు దళితుడు పంచముడు. కాబట్టే అలా తక్కువ స్థాయిలో నేలపై కూర్చోబెట్టారా? సీఎం సమాధానం చెప్పాలి. సీఎం రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులు కూడా కుర్చీలపై కూర్చుంటారు మరీ డిప్యూటీ సీఎం మాత్రం కింద కూర్చోవాలా? ఇది కాంగ్రెస్ మార్కు రాజకీయమా? వివరణ ఇవ్వాలన్నారు. యాదాద్రి బ్రహ్మోత్సవాల ప్రారంభం సందర్భంగా ప్రభుత్వ అధికారిక కార్యక్రమం నిర్వహించి డిప్యూటీ సీఎంను అవమానించడం ప్రోటోకాల్ పాటించకపోవడం పట్ల తీవ్ర అభ్యంతరం డి హెచ్ పి ఎస్ వ్యక్తం చేసింది. టెంపుల్ ఈవో పై చర్యలు తీసుకోవాలని డి హెచ్ పి ఎస్ డిమాండ్ చేసింది

ఒక డిప్యూటీ సీఎం స్థాయిలో కులవివక్ష అంటరానితనం ఇలా ఉంటే సాధారణ దళితుల పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవాలన్నారు. నేటి హైటెక్ యుగంలో ఈ కులవివక్ష సంఘటనలు మాయని మచ్చలు అని ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని టెంపుల్ ఈవో పై చర్యలు తీసుకోవాలని, లేనట్లయితే రాష్ట్ర వ్యాప్త ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని డి హెచ్ పి ఎస్ హెచ్చరించింది.

# సికింద్రాబాద్-విశాఖపట్టణం మధ్య మరో వందేభారత్

**నేడు ప్రారంభించనున్న ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ,మార్చ్11(వెలుతురు):** దేశంలో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఈ క్రమంలోనే 12న మంగళవారం దేశవ్యాప్తంగా రూ.85,000 కోట్ల విలువైన 6 వేల ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేయనున్నారు. దీంతోపాటు దేశంలోని వివిధ స్టేషన్ల మధ్య 10 కొత్త వందే భారత్ రైళ్లను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు. అయితే వీటిలో మన తెలుగు రాష్ట్రాల్లోని సికింద్రాబాద్-విశాఖపట్టణం మధ్య నడవనున్న రెండో వందే భారత్ రైలును కూడా ప్రధాని ప్రారంభించనున్నారు. ఇది రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ప్రారంభంకానున్న మూడో వందే భారత్ రైలు కావడం విశేషం. ఈ ట్రైన్ ఈనెల 13 నుంచి ప్రయాణికులకు అందుబాటులోకి రానుంది. ఈ రైలు వారానికి ఆరు రోజులు నడుస్తుంది. గురువారం మినహా, రెండు తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య మెరుగైన కనెక్టివిటీని అందించనుంది. రైలు నంబర్ 20707 ట్రైన్ సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వందే భారత్ ఎక్స్‌ప్రెస్, సికింద్రాబాద్



నుంచి ఉదయం 05:05 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం 01:50 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. మరో రైలు నంబర్ 20708 ట్రైన్ విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ విశాఖపట్నం నుంచి మధ్యాహ్నం 02:35 గంటలకు బయలుదేరి రాత్రి 11:20 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది.

ఈ వందే భారత్ రైలుతో పాటుగా 55 వన్ స్టేషన్-వన్ ప్రొడక్ట్ స్టాల్స్, 3 పీఎం గతిశక్తి కార్గో టెర్మినల్స్, 4 గూడ్స్ షెడ్స్, ఒక పీఎం జన్‌ఔషధీ కేంద్రం, 2 రైల్ కోచ్ రెస్టారెంట్లను ప్రధాని ప్రారంభించనున్నారు. దీంతోపాటు కాజీపేట్-బల్లార్షా, కాజీపేట్- విజయవాడ మధ్యన నిర్మిస్తున్న మూడో లైన్‌లో రెండు మార్గాల్లోని రెండు సెక్షన్లలో పూర్తయిన ట్రాక్‌లను ప్రారంభించనున్నారు. అయితే తెలుగు రాష్ట్రాల్లో పలు పనుల ప్రారంభం సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ(పనీటతి), రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌లకు కిషన్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

# భద్రాద్రి వేదికగా ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం

**పథకాన్ని ప్రారంభించిన సిఎం రేవంత్**

**డబుల్ ఇళ్ల పేరుతో పేదలకు కెసిఆర్ మోసం**

**డబుల్ ఇళ్లున్న ఊరుచూపితే ఓట్లు అడగబోం**


**కెసిఆర్‌కు సిఎం రేవంత్ సవాల్**

**ఎన్ని ఇళ్లు కట్టించారో చూపాలని బిజెపికి కూడా సవాల్**

**వరదనీటి కరకట్ట నిర్మించేందుకు 500కోట్లు మంజూరు**

**భద్రాద్రి కొత్తగూడెం,మార్చ్11(వెలుతురు):** భద్రాచలంలో శ్రీ సీతారామచంద్ర స్వామి ఆశీస్సులతో ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభం ఎంతో సంతోషంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. భగవంతుడి సన్నిధిలో ఈ కార్యక్రమం ప్రారంభించడంఆనందంగా ఉందన్నారు. అన్నింటికి మించి కాంగ్రెస్‌ను ఆదరిస్తున్న ఖమ్మం జిల్లా నుంచి కార్యక్రమం చేపట్టడం మరింతి ద్విగుణీకృతంగా ఉందన్నారు. సోమవారం భద్రాద్రిలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. పేదల సొంతింటి కల నాడు ఇందిరమ్మ పాలనలో ఉంటే నేడు ప్రజా

పాలనలో మళ్లీ ఇందిరమ్మ ఇళ్ల పథకం అని అన్నారు. ఇల్లాలి ముఖంలో సంతోషం ఉండేలా పేద వాళ్ళు ఆత్మ గౌరవంతో బతికేలా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఇంటి పట్టా ఆడబిడ్డ పేరు మీద ఇస్తామన్నారు. డబ్బా ఇళ్ళు వద్దు పండగ పూట బిడ్డ అల్లుడు వస్తే ఎక్కడ ఉంటారు అంటూ పేదల కలల మీద కేసీఆర్ రాజకీయ వ్యాపారం చేశారని మండిపడ్డారు. కేసీఆర్ మోసానికి కాలం చెల్లిందని తెలంగాణ ప్రజలు కేసీఆర్‌ను బొంద పెట్టారన్నారు. ఇలా పదేళ్లు ప్రజలను మోసం చేశారని అన్నారు. బడుగు వర్గాల ఆత్మ గౌరవమే ఇందిరమ్మ ఇళ్లని.. పేదల కష్టాలు చూసి ఆనాడు ఇందిరాగాంధీ ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభించారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. భద్రాచలం స్వామి వారి ఆశీర్వాదం తీసుకుని పథకం ప్రారంభించానని.. ఇల్లాలి ముఖంలో సంతోషం ఉంటే ఆ ఇల్లు బాగున్నట్లేనని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు మహిళల పేరుతోనే ఉంటాయని స్పష్టం చేశారు. అంతకు ముందు సీఎం రేవంత్ భద్రాచలం సీతారాముని ఆలయానికి వెళ్లారు. ఆలయ ఈవో, వేద పండితులు పూర్ణ కుంభంతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామిని దర్శించుకుని పట్టు వస్త్రాలు సమర్పించారు. సీఎం వెంట మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క ఉన్నారు. పేదవాడి సొంతింటి కలను సాకారం చేయడమే ఈ పథకం లక్ష్యమని చెప్పారు. రూ.22,500 కోట్లతో 4,50,000 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నాంమని.. పదేళ్లు చెప్పిన కథనే మళ్లీ మళ్లీ చెప్పి తెలంగాణ ప్రజలను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మోసం చేశారని మండిపడ్డారు. అందుకే



కేసీఆర్ పాలనను బొందపెట్టి ప్రజలు ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ కు సవాల్ విసిరారు. ఏ ఊరిలో కేసీఆర్ డబుల్ బెడ్రూం ఇండ్లు ఇచ్చారో ఆ ఊర్లోనే ఆయన ఓట్లు అడగాలని.. ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన గ్రామాల్లో తాము ఓట్లు అడుగుతామని ఛాలెంజ్ చేశారు. పేదలకు ఇళ్లు ఇస్తామన్న బీజేపీ తెలంగాణ రాష్ట్రంలో ఎన్ని ఇళ్లు ఇచ్చిందో చెప్పాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని డిమాండ్ చేశారు. 2022 నాటికి అందరికి ఇళ్లు అని చెప్పి మోడీ మోసం చేశారని అన్నారు. ఢిల్లీలో రైతులను బలి తీసుకున్న ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వమని ధ్వజమెత్తారు. కేసీఆర్‌తో పాటు బీజేపీ నేతలు కిషన్‌రెడ్డి, లక్ష్మణ్‌లకు కూడా ముఖ్యమంత్రి సవాల్ విసిరారు. 'తెలంగాణలో ఎన్ని ఇళ్ళు ఇచ్చారో బీజేపీ నాయకులు చెప్పాలి. ఢిల్లీలో రైతులను తుపాకీ తూటాలకు బలి తీసుకుంది మోదీ సర్కార్. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఎక్కడ బీజేపీ నేతలని నిలదీయాలి. కేసీఆర్, మోదీనీ బహిరంగ సభలో బండకేసి ఉతుకుతాం' అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు.'ఖమ్మం జిల్లాకు కాంగ్రెస్ కు ఓ బలమైన బంధం ఉంది. అందుకే ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ఖమ్మం జిల్లాలో ప్రారంభించామని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. పేదలకు ఇల్లు కట్టుకునేందుకు రూ.5 లక్షలు అందించేందుకు ఈ పథకాన్ని ప్రారంభించాం. నిజమైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం అని రేవంత్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజల బాధ చూసే కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రకటించిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. 'ఇచ్చిన హామీలను 90 రోజుల్లోగా అమలు చేస్తున్నాం. సొంతింటి కల సాకారం కోసం ప్రజలు పదేళ్లుగా ఎదురు చూశారు. ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభించాం. గత ప్రభుత్వాలు కట్టిన ఇళ్లకూ పట్టాలు ఇస్తాం. భద్రాచలం అభివృద్ధికి మా వద్ద కార్యాచరణ ప్రణాళిక ఉందని భట్టి పేర్కొన్నారు. అటు, భద్రాద్రి రాముడిని కూడా కేసీఆర్ మోసం చేశారని.. ఆలయ

అభివృద్ధికి రూ.100 కోట్లు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని మంత్రి పొంగులేటి మండిపడ్డారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా మార్చారని.. పదేళ్ల పాలనలో రూ.7 లక్షల కోట్లు అప్పు చేశారని విమర్శించారు. డబుల్ బెడ్రూం ఇళ్ల పేరుతో పేదలను మోసం చేస్తే.. తాము పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ కమ్యూనిస్టుల మధ్య గతంలో వైరుధ్యాలున్నా నేడు కాంగ్రెస్ సీపీఐ కలసి పనిచేస్తున్నామన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు కేసీఆర్‌ను నమ్మలేదన్నారు. రామాలయం అభివృద్ధిపై మంత్రి తుమ్మల చెప్పారని.. రిటైనింగ్ వాల్ కోసం రూ.500 కోట్లు ఈరోజే మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. 92 రోజుల్లోనే గ్యారంటీ పథకాలు అమలు చేస్తామని మరోసారి స్పష్టం చేశారు. 24 కోట్ల మంది ఆడ బిడ్డలు ఉచిత ప్రయాణం చేశారన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకంతో పేదల ఆరోగ్యం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఆడబిడ్డల కన్నీళ్ళు తుడవడానికి సోనియమ్మ ఆలోచనలతో రూ.500 కే గ్యాస్ సిలిండర్‌ను అందజేస్తున్నట్లు చెప్పారు. పేదల ఇళ్లకు కరెంట్ బిల్లులు భారం లేకుండా గృహ జ్యోతి పథకం తీసుకొచ్చామన్నారు. 4 లక్షల 50 వేల ఇళ్లు నిర్మాణం కోసం నేడు ఇందిరమ్మ పథకం ప్రారంభించామన్నారు. వేలాది మంది ఆడ బిడ్డల సమక్షంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభించామని తెలిపారు. మీడియా రంగంలో ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం వర్తిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రులు తుమ్మల, పొంగులేటి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, కొండా సురేఖ , శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. అలాగే ఎమ్మెల్యేలు కూనంనేని, తెల్లం వెంకట్రావ్, కోరం కనకయ్య, రాగమయి, జారే ఆదినారాయణ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## భారతీయ జనతాపార్టీ బీజేవైఎం నంగునూరు మండల అధ్యక్షులు శిలే దీపక్ గౌడ్


**నంగునూర్ మండలం, వెలుతురు:** భారతీయ జనతాపార్టీ బీజేవైఎం నంగునూర్ మండల అధ్యక్షులుగా పాలమాకుల గ్రామానికి చెందిన శిలే దీపక్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికోవడం జరిగింది దిపక్ మాట్లాడుతూ భారతీయ జనతాపార్టీని గ్రామ గ్రామాన బలోపేతం దిశగా నియామకాలను చేపడుతున్నామన్నారు. ఇందులో భాగంగానే బీజేపీని గడప గడపకు చేర్చేలా బీజేవైఎం కృషిచేస్తాం అని తెలిపారు. నాపై నమ్మకం ఉంచి నన్ను బీజేవైఎం నంగునూరు మండల అధ్యక్షుడిగా నియామకం చేసిన నంగునూర్ మండల అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి కి అలాగే నాకు సహకరించిన బిజేపి జిల్లా అధ్యక్షులు శ్రీ గంగాడి మోహన్ రెడ్డికి అలాగే బీజేవైఎం జిల్లా అధ్యక్షులు నీలం దినేష్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు పార్టీని ముందుకు తీసుకెళ్లే విధంగా అహర్నిశలు కృషి చేస్తానని నాకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పార్టీ గెలుపు కు కష్ట పడ్తానని తెలియజేసారు.



## జానకంపేట్ గ్రామంలో వైభవంగా నిర్వహించిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర

### స్వామి దీవెనలు ప్రజలపై ఉండాలి : కాట సుధా శ్రీనివాస్ గౌడ్

**అమీన్‌పూర్, వెలుతురు మార్చి 11:**
అమీన్ పూర్ మండలం జానకంపేట్ గ్రామంలో వైభవంగా నిర్వహించిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి జాతరలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్న సంగారెడ్డి జిల్లా





మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు సుధా గారిని ఘనంగా సన్మానించారు.

## కరాటే పోటీల్లో రామాయంపేట విద్యార్థులు టాప్

### సన్ షైన్ సెకండ్ నేషనల్ లెవెల్ కరాటే టోర్నమెంట్

### కరాటే విద్యార్థులను ప్రశంసించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

**మనోహరబాద్ వెలుతురు మార్చి 11:**
జాతీయ స్థాయి కరాటే పోటీల్లో రామాయంపేట విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి టాప్ లో నిలిచారు. సన్ షైన్ సెకండ్ నేషనల్ లెవెల్ కరాటే టోర్నమెంట్ ఆదివారం మనోహరబాద్ లోని శుభం ఫంక్షన్ హాల్ అవరణలో కరాటే గ్రాండ్ మాస్టర్ రొయ్యల హరిప్రసాద్, రెంజుంకి వ్యవస్థాపకులు నగేష్ ల అధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు హాజరై కరాటే విద్యార్థుల ప్రదర్శన తిలకించి





విద్యార్థులను ప్రశంసించారు. ఈ ప్రతిభ పోటీల్లో రామాయంపేట, తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు అగ్ర భాగంలో నిలిచి పతకాల పంట పండించారు. ముఖ్య అతిథి విచ్చేసిన మైనంపల్లి హనుమంత్ రావు గారు ముఖ్యంగా తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభను చూసి ప్రశంసించారు అందులో మొత్తం 21 మంది విద్యార్థులు పాల్గొనగా 11 మొదటి బహుమతి బంగారు పతకాలు సాధించారు. 6గురు ద్వితీయ బహుమతి వెండి పతకాలు సాధించారు. 4గురు ద్వితీయ బహుమతులు కాంస్య పతకాలు సాధించారు. దీనికి కృషి చేసిన కరాటే గ్రాండ్ మాస్టర్ రొయ్యల హరిప్రసాద్ గారిని రెంజుంకి వ్యవస్థాపకులు నగేష్ మరియు తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అంతుల్ జమాల్ అశ్రా లను ప్రజాప్రతినిధులు అధికారులు రాజకీయ నాయకులు విద్యార్థులను మరియు కరాటే మాస్టర్ హరిప్రసాద్ లను అభినందించారు.

## ఉత్తరప్రదేశ్‌లో ఘోర ప్రమాదం..

### హై టెన్షన్ విద్యుత్ వైర్లను తాకడంతో ఆర్టీసీ బస్సుదగ్ధం

### పూర్తిగా కాలి బూడిదైన బస్సు.. సుమారు ఐదు మంది మృతి

**లక్నో మార్చ్ 11 (వెలుతురు న్యూస్):** ఘాజీపూర్ జిల్లాలో సోమవారం ఈ ఘటన చోటు చేసుకుంది. ఆర్టీసీ బస్సు సుమారు 30 మంది ప్రయాణికులతో మహాహర్ పట్టణానికి వెళ్తోంది. మార్దా పట్టణ సమీపంలోకి రాగానే బస్సు హై టెన్షన్ విద్యుత్ వైర్లను తాకింది. దీంతో బస్సుకు ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. అవి కొద్దిసేపటికే బస్సుమొత్తం వ్యాపించాయి. ఈ ఘటనలో బస్సు పూర్తిగా కాలి బూడిదైంది. ఈ ఘోర ప్రమాదంలో సుమారు ఐదు మంది ప్రాణాలు కోల్పోయారు. మిగతా ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు.గమనించిన స్థానికులు వెంటనే రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు. మంటలు అదుపుచేసేందుకు తీవ్రంగా శ్రమించారు. గాయపడిన వారిని వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.





## ఈనెల 17న హైదరాబాదులో

# బీసీల ఆత్మీయ సమ్మేళనం

### బీసీ మంత్రులకు ఆత్మీయ అభినందన సభ

### బీసీ కుల సంఘాల ఐక్యవేదిక సమావేశంలో నిర్ణయం

### జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి

**హైదరాబాద్ వెలుతురు మార్చి 11:**
ఈనెల 17వ తేదీన ఆదివారం రోజున హైదరాబాదులో వేలాది మంది బీసీ ప్రతినిధులతో బీసీ కులాల ఆత్మీయ అభినందన సభను పెద్ద ఎత్తున నిర్వహించాలని నిర్ణయించినట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు. సోమవారం రోజున హైదరాబాదులోని ఒక ప్రైవేట్ హోటల్లో బీసీ కుల సంఘాల ఐక్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 100 కుల సంఘాల ప్రతినిధులు పాల్గొని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు

గౌడ సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగోని బాలరాజ్ గౌడ్ అధ్యక్షతన జరిగిన బీసీ కుల సంఘాల సమావేశంలో వందకు పైగా బీసీ కుల సంఘాల రాష్ట్ర అధ్యక్షులు, బీసీ సంఘాలు, ఉద్యోగ సంఘాలు, బీసీ విద్యావంతులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డాక్టర్ చిరంజీవిలు, ఎంబీసీ మాజీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, కో చైర్మన్ చిన్న శ్రీశైలం యాదవులు పాల్గొని మాట్లాడారు

ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుల గణన చేపడుతామని కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో తీర్మాన చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని, తీర్మానానికి ప్రత్యేక చొరవ తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డి గారికి ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క గారికి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి, బీసీ సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి బుర్ర వెంకటేశం గారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

సమగ్ర కులగనన చారిత్రాత్మక ఘట్టాన్ని పురస్కరించుకొని ఈనెల 17న బిసి మంత్రులు పొన్నం ప్రభాకర్ గారికి, కొండా సురేఖ గారికి, బుర్ర వెంకటేశం గారికి ఆత్మీయ అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు

రాజకీయ పార్టీలకతంగా జరిగె ఈ ఆత్మీయ అభినందన సభకు బిసి పార్లమెంట్ సభ్యులను శాసనసభ్యులను ఆహ్వానిస్తున్నట్లు ఆయన ప్రకటించారు ఈ ఈ అభినందన కార్యక్రమాన్ని అన్ని కుల సంఘాలు, బీసీ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు

ఈ సమావేశంలో శేఖర్ సగర (సగర ఉప్పర సంఘం) గోషిక యాదగిరి (పద్మశాలి సంఘం) జయంతి రావు (శాలి వాన సంఘం) మద్ది లింగయ్య (పెరిక సంఘం) వేముల వెంకటేష్ (వడ్డెర సంఘం) నగేష్ ముదిరాజ్ (ముదిరాజ్ సంఘం) ప్రొఫెసర్ బాగయ్య (బీసీ ఏ కులాల సంఘం), ఎరోజు బిక్షపతి (విశ్వబ్రాహ్మణ సంఘం) కృష్ణమాచారి (మనుమయ సంఘం) డాక్టర్ విజయభాస్కర్ (బీసీ సమాఖ్య) డాక్టర్ బండి సాయన్న( బీసీ విద్యావంతుల వేదిక) వేణుమాధవ్ ( శ్రీ వైష్ణవ సంఘం) డాక్టర్ ఎన్ బాల చారి (బీసీ ఉద్యోగుల సంఘం) కుల్కచర్ల శ్రీనివాస్, తాటికొండ విక్రమ్ గౌడ్, కనకల శ్యాం కుర్మ, బి మని మంజరి, సమతా యాదవ్, ఈడిగ శ్రీనివాస్ గౌడ్ ఐలి వెంకన్న గౌడ్ ఎలుకట్టే విజయ్ కుమార్, పి బడే సాబ్, వరికుప్పల మధు, తారకేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## వరిగుంతంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**కొల్చారం 11 మార్చి 2024 (వెలుతురు న్యూస్):**
వారిగుంతంలోని ZPHS ప్రభుత్వ పాఠశాలలో పూర్స్ డెవలప్ మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుల్చారం మండల జెడ్పీటీసీ మెగమాల సంతోష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలందరూ అన్నిరంగాల్లో ముందుండాలని, చదువుల్లో ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. గ్రామస్థాయిలో పని చేస్తున్న అంగన్వాడీ, ఆశా వర్కర్లను శాలువాలతో సత్కరించారు. అనంతరం పూర్స్ డెవలప్ మెంట్ సొసైటీ ప్రతినిధి నాగమణి మాట్లాడుతూ విద్యార్థులు తమకు సమస్యలు ఎదురైనప్పుడు 1098 చైల్డ్ హెల్ప్ లైన్ ను ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ జగదీశ్వర్, ఉపాధ్యాయులు నాగభూషణం, ఇతర ఉపాధ్యాయులు, పూర్స్ డెవలప్ మెంట్ సొసైటీ ప్రతినిధి నాగమణి, సభ్యులు శేకర్, నాగరాజు, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.






# సంపాదకీయం..

## అధికారమే అన్ని పార్టీల లక్ష్యం !

దేశంలో రాజకీయాల తీరు మారుతోంది. అధికారమే లక్ష్యంగా ఎత్తులు పైఎత్తులు వేస్తున్నారు. రాజకీయ నాయకులు కూడా తమకు ఎక్కడ అనుకూలమో అక్కడ చేరుతున్నారు. అధికారమే పరమావధిగా నేతలు పావులు కదుపుతున్నారు. తెలంగ్గాణలె ఎన్నికైన ప్రజాప్రతినిధులంతా అధకార కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఓటమి చెందిన లేకుంటా ఇంతకాలం రాజకీయంగా అవకాశం కోల్పోయిన వారంతా బిజెపిలో చేరుతు న్నారు. ఎపిలో బిజెపితో పొత్తుకోసం వెంటపర్లాడిన టిడిపి-జనసేన కూటమి ఎట్టకేలకు ఎన్‌డిఎ కూటమిలో భాగస్వామ్యం అయ్యింది. మొత్తంగా రాజీయ నాయకులు గెలుపు ఎలా అన్న సూత్రం ఆధారంగా తమ రాజకీయాలను నెరపుతున్నారు. అయితే ప్రజలు సచ్ఛీల రాజకీయాలను కోరుకుంటున్నారు. బతకాడానికి అవకాశాలు కలిగేలా పాలన చేసే నేతలు రావాలని ఆశిస్తున్నారు. ప్రజలకు కావాల్సింది సమస్యలను పరిష్కరించడం.. శాంతిభద్రతలను పరిరక్షించడం..అవినీతికి దూరంగా ఉండడం ముఖ్యం. ప్రజలు విజ్ఞులు. రాజకీయ నేతలను మించి ఆలోచన చేయగలరు. రాజకీయ నేతలు అదేపనిగా తాయిలాలు ఎందుకు ఇస్తున్నారో తెలుసుకోగలరు. చిత్తశుద్దితో పనిచేస్తున్నారా లేదా తెలుసుకోగలరు. అందుకే ఎప్పుడైనా ఫలితాలు ప్రజల విజ్ఞతకు దర్పణంగా చూడాలి. వారు విచక్షణతో వేసిన ఓటుగా భావించాలి. ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ కూడా అన్నాహజారే స్ఫూర్తితో అవినీతికి వ్యతిరేకంగానే రాజకీయాల్లోకి వచ్చారు. ఢిల్లీలో కొత్తగా ప్రయోగాలు చేయడానికి ఏమీ లేకున్నా సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇచ్చారు. దాని ప్రభావం పంజాబ్‌పై పడింది. సాగుచట్టాలపై మొండి వైఖరి కారణంగా పంజాబ్‌లో బిజెపి భారీ మూల్యం చెల్లించుకుందనే చెప్పాలి. అయితే పన్నుల రూపంలో వసూలు చేస్తున్న ఆదాయాన్ని పాలకులు సంక్షేమం పేరిట అప్పనంగా నగదుబదిలీలు, ఉచిత పంపిణీ పథకాలతో ప్రజలను ఓట్ల యంత్రాలుగా మారుస్తున్నారు. ఈ విషయంలో ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు ఢిల్లీ ముందంజలో ఉంది. తాత్కాలికంగా ఇది మంచి ఫలితమే ఇచ్చినా అభివృద్దికి నిరోధకంగా తయారవుతుందని గుర్తించాలి. ఇకపోతే యూపిలో యోగి ఆదిత్యనాథ్ రాకుముందు ఉన్న యూపికి..నేటి యూపికి భారీ తేడాను గమనించవచ్చు. ఎస్పీ కాలంలో అక్కడ గూండారాజ్యం కొనసాగింది. ములాయం సిఎంగా ఉన్నప్పుడు, అఖిలేశ్ యాదవ్ సిఎం అయిన తరవాత కూడా ఇదే కొనసాగింది. గుండాలు తమ ఇష్టం వచ్చినట్లుగా రాజ్యాన్ని ఏలారు. యూపిలో పాలనపై దృష్టి పెట్టిన యోగి గూండాలను నిర్దాక్షిణ్యంగా అణచివేశారు. అక్రమార్కులకు సింహస్వప్నంగా నిలిచారు. శాంతిభద్రతలకు ప్రాధాన్యం ఇచ్చారు. గ్రామాల్లో ప్రజలు నిర్భయంగా తమ పనులు చేసుకునే విధంగా పాలనను తీర్చి దిద్దారు. రేపులు, దందాలు చేసే వారిని అణచివేశారు. ఈ క్రమంలోనే ప్రజలు మరోమారు యోగికి పట్టం కట్టారని తెలుసుకోవాలి. ప్రజల పాలనను మరచి ఇప్పుడు ప్రశాంత్ కిశోర్ లాంటి వారిపై ఆధారపడి గెలుపు ఎలా అనే సూత్రాన్ని పాటించాలనుకునే వారికి ప్రజలు ఎప్పటికప్పుడు బుద్ద ఇచెబుతూనే ఉన్నారు. నిజానికి ప్రజలకు కావాల్సింది ఇది కాదు. వారికి ప్రశాంత జీవనం, బతకడానికి అవకాశాలు కావాలి. ప్రజలను ప్రేమతో,పనులతో గెలవాల్సిన పాలకులు ఎదుటి వారిని శతృవులుగా చూస్తున్నారు. సవాళ్లు విసురుతున్నారు. అభివృద్ధి, పాలన తదితర అంశాలనే ప్రధానంగా దృష్టి సారిస్తే ప్రలజు తప్పకుండా ఆదరిస్తారు. అయినా కాంగ్రెస్ తన రాజకీయాల తీరును మార్చుకోవడం లేదు,. అధికార బిజెపి తప్పులను ఎత్తిచూపి తాము ఎలా ముందుకు పోవాలనుకుంటున్నామో..ప్రత్యామ్నాయం ఎందుకో చెప్పడం లేదు. కొడుకు, కూతురు మాత్రమే కాంగ్రెస్ అన్న విధానంలో ఉన్న సోనియా తీరు ప్రజలకు రుచించలేదు. అందుకే వారు ఎక్కడ ప్రచారం చేసినా కాంగ్రెస్ ఓటమి పొందుతోంది. ఇండియా కూటమి కూడా బలంగా అడుగులు వేయడం లేదు. బెంగాల్లో తృణమూల్ ఒంటరి పోరాటం చేస్తామని ప్రకటించింది. ఇది కాంగ్రెస్‌పై నమ్మకం లేకనే అని తెలుసుకోవాలి.ప్రతిఎన్నికల్లో గెలుపోటములు సమజమే అయినా గెలిచిన వారి ప్రత్యేకతను మాత్రమే చర్చించాలి. ఇదే క్రమంలో జాతీయ కాంగ్రెస్ తిరుగులేని పతనాన్ని లిఖించు కుంది. తాజా ఎన్నికల ఫలితాలతో దేశంలోనే కాంగ్రెస్ ఒక అప్రధాన రాజకీయ శక్తిగా మిగిలిపోయింది. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్‌కు పూర్వ వైభవాన్ని పునరుద్ధరించేందుకు చేస్తున్న ప్రయత్నా లు ఫలించడంలేదు. ఇండియా కూటమి పెట్టినా పెద్దగా ముందుకు కదలడం లేదు. ఇందుకు కారణాలను వారే విమర్శ చేసుకోవాలి. ఓ రకంగా చెప్పాలంటే కాంగ్రెస్ పునరుజ్జీవానికి ఎంతగా ప్రయత్నం చేసినా ప్రజలను ఆకట్టుకోలేక పోయారు. అంటే ప్రజలు నమ్మగలిగేలా వారి ప్రయత్నాలు లేవనే చెప్పాలి. పదేళ్ల యూపిఎ పాలనలో మన్మోహన్‌ను కీలుబొమ్మ ప్రధానిగా పెట్టుకున్న సోనియా,రాహుల్‌లు అవినీతిలో మునిగి తేలారు. గత పదేళ్ల యూపిఎ పాలనతో పోలిస్తే మోడీ పదేళ్ల పాలన వెయ్యి రెట్లు మెరుగన్న భావనలో ప్రజలు ఉన్నారు. గతంలో తమ పాలనలో ప్రజల విశ్వాసాన్ని చూరగొనడంలో కాంగ్రెస్ విఫలమయింది. తత్ఫలితంగానే అధికారాన్ని మళ్లీ కైవసం చేసుకోలేకపోయింది. అందుకే ప్రస్తుత నాయకత్వంలో కాంగ్రెస్ మళ్లీ జాతీయ రాజకీయాలలో ప్రధాన శక్తి కావడం అసంభవమనే చెప్పాలి. ప్రజలతో మమేకం కావడం ద్వారా వారి మనసులను గెలుచునే రాజకీయాలు చేయాలి. అప్పుడే ప్రజలు నమ్ముతారు. ప్రజలను నమ్మించేలా కార్యక్రమాలు ఉండాలి. కార్యాచరణ ఉండాలి. అప్పుడే విజయానికి చేరువ అవుతారు.

## బ్రిటన్ యువరాణి ఫొటో విడుదల

బ్రిటన్ యువరాజు విలియం సతీమణి, ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్ కేట్ మిడిల్టన్ గత జనవరి నుంచి అదృశ్యమయ్యారు. కడుపులో ఆమెకు శస్త్ర చికిత్స జరిగిందని వాదనలు వినపడ్డాయి. అప్పటి నుంచి ఆమె అధికారికంగా ఎక్కడా కనిపించలేదు. దీంతో సోషల్ మీడియాలో రకరకాలైన వాదనలు పుట్టుకొచ్చాయి. సీరియస్‌గా ఉందని కొందరు.. ఇంకేదో అయిందని మరికొందరు పుకార్లు సృష్టించారు. అయినా కూడా ఇప్పటి వరకు రాజకుటుంబం ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. తాజాగా రాజకుటుంబం నుంచి కేట్ మిడిల్టన్‌కు సంబంధించిన ఫొటోను విడుదల



చేసింది. అయినా దీనిపైన కూడా నెట్టిజన్లు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఫొటో ఎడిట్ చేసి విడుదల చేశారంటూ కామెంట్లు చేస్తున్నారు. దీంతో ఆమె ఆరోగ్యం గురించి మరోసారి చర్చ మొదలైంది. కేట్ ఆరోగ్యం గురించి గత కొన్ని రోజులుగా అనేక వదంతులు వినిపించాయి. ఆమె శస్త్రచికిత్స చేయించుకున్నారని ప్రిన్స్ అండ్ ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్ కార్యాలయం జనవరిలో వెల్లడించింది. అప్పటి నుంచి ఆమె బాహ్య ప్రపంచానికి ఎక్కడా కన్పించకపోవడంతో అనేక ఊహాగానాలు మొదలయ్యాయి. దీంతో ఆమె కోమాలోకి వెళ్లి ఉండొొచ్చని ప్రచారం జరిగింది. ఆదివారం బ్రిటన్‌లో మదర్స్ డే పురస్కరించుకుని కెన్సింగ్టన్ ప్యాలెస్ ఓ ఫొటో విడుదల చేసింది. అందులో కేట్ తన ముగ్గురు పిల్లలతో కలిసి కన్పించారు. గత రెండు నెలలుగా మద్దతుగా నిలిచిన వారికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఆ ఫొటోను తన భర్త, ప్రిన్స్ ఆఫ్ వేల్స్ విలియం తీసినట్లు ఆ పోస్ట్‌లో పేర్కొన్నారు.అయితే ఆ ఫొటోపై కొద్ది గంటల్లోనే నెట్టింట చర్చ మొదలైంది. రాజకుటుంబం విడుదల చేసిన ఫొటో ఎడిట్ అయి ఉంటుందని కొన్ని అంతర్జాతీయ మీడియా సంస్థలు అనుమానం వ్యక్తం చేశాయి. ఫొటోలో కేట్ కుమార్తె ఎడమ చేయి సరైన అలైన్‌మెంట్‌లో లేకపోవడంతో అది నిజమైంది కాకపోవచ్చని అనుమానాలు వ్యక్తం చేసింది. ఇక కేట్ చేతికి ఎంగేజ్‌మెంట్ రింగ్ లేకపోవడం కూడా ఈ అనుమానాలను మరింత బలపరిచాయి. అయితే దీనిపై స్పందించేందుకు కెన్సింగ్టన్ ప్యాలెస్ నిరాకరించినట్లు మీడియా కథనాలు వెల్లడించాయి. ఇకపోతే కేట్‌కు శస్త్రచికిత్స జరిగితే మూడ్రోజుల్లోనే తిరిగి కోలుకోవచ్చు. కానీ ఇన్ని రోజుల్లో బాహ్య ప్రపంచానికి కనిపించకుండా ఎందుకుంటారు? అంటే ఏదో జరిగిందని నెటిజన్లు భావిస్తున్నారు. ఇదిలా ఉంటే ఆమె సమాచారాన్ని గోప్యంగా ఉంచాలనుకుంటున్నట్లు అధికారులు భావిస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే ఆమె ఇంకా ఏదో పెద్ద రోగంతో బాధపడుతున్నట్లు మీడియా కథనాలు వస్తున్నాయి. అసలేం జరిగిందో ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని నెటిజన్లు కోరుతున్నారు.

### స్వయంకృత రాజకీయాలతో

# పార్టీ వీడుతున్న నేతలు

వరుస పరాజయాలు,పరాభవాలు ఎదురవుతున్నా కాంగ్రెస్‌లో ఆత్మవిమర్శ కానరావడం లేదు. పటిష్టమైన నాయకత్వాన్ని నిర్మించుకోవాలన్న ఆలోచనచేయడం లేదు. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసుకునే చర్యలపై దృష్టి పెట్టడం లేదు. వందిమాగధ పొగగడ్తలకు అలవాటు పడ్డ ప్రాణాలు నిజాలు గ్రహించడం లేదు. 2019 సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ అవమానకరమైన పరాజయం మూట గట్టుకున్న అనంతరం కాంగ్రెస్ అధ్యక్ష పదవికి రాహుల్ గాంధీ రాజీనామా చేయడం ద్వారా తానో అసమర్థ నేతగా నిరూపించుకున్నారు. పార్టీ సారథ్యాన్ని తల్లి సోనియా గాంధీ చేపట్టాక కూడా మార్పు రాలేదు. ఆమె సారథ్యం తాత్కాలికమే అని వారే చెప్పుకున్నారు. తరవాత కాంగరెస్ అధ్యక్షుడిగా మల్లికార్జున ఖర్గే వచ్చారు. ఆయన కూడా ఉత్సవ విగ్రహంగా మారారు. ఈలోగా కాంగ్రెస్ వృద్దులు అనేకులు పార్టీని వీడం ద్వారా నాయకత్వంపై ఒత్తిడి పెంచారు. ఇప్పటికీ సోనియా కుటుంబ నియంత్రణ లోనే కాంగ్రెస్ కొనసాగుతోంది. ఇది కాంగ్రెస్‌కు ఎటువంటి మేలు చేసిందని గమనిస్తే..వరుస పరాజయాలే నిదర్శనంగా చూడాలి. 2019 తరవాత కాంగ్రెస్ బలోపేతానికి వచ్చిన అవకాశాలను చేజార్జుకుంది. కాంగ్రెస్ విధానాలు కావచ్చు..మోడీ ఎత్తులు కావచ్చు..కాంగ్రెస్ కూరుకుపోయిన బురద నుంచి బయటకు రాలేక.. స్నేహహస్తం చాచలేక చస్తోంది. వచ్చిన ప్రతి అవకాశాన్ని కాంగ్రెస్ జారవిడుచుకుంటోంది. మరి ఇప్పుడేం చేద్దామన్న ఆలోచన కూడా చేయలేకపోతోంది. ఇండియా కూటమి కూడా బలోపేతంగా లేదు. కాంగ్రెస్ నాయకత్వంలో పనిచేయడం చాలాపార్టీలకు రుచించడం లేదు. నాయకుడిగా రాహుల్ విఫలమయ్యారు. ప్రియాంక విఫలం అయ్యింది. అయినా ఇంకా ప్రయోగాలు చేస్తూనే ఉన్నారు. పార్టీ శ్రేయస్సు కోసం, పార్టీ భవిష్యత్తు కోసం సోనియా కుటుంబం నిజాయితీగా పార్టీనాయకత్వం నుంచి నిష్క్రమించడం ద్వారా కొత్త రక్తాన్ని ఎక్కించాలి. రాష్ట్రాల్లోను, జాతీయ రాజకీయాలలోనూ కాంగ్రెస్‌ను ఒక ప్రధానశక్తిగా నిలపగల శక్తి సామర్థ్యాలు తమకు లేవని రాహుల్, ప్రియాంకలు తమకుతామే నిరూపించుకున్నారు. వరుసగా వచ్చిన ఎన్నికల్లో ఎక్కడా నాయకత్వ లక్షణాలను వీరు ప్రదర్శించలేక పోయారు. వంశపారంపర్యంగా వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకుని నేతలుగా ఎదగలేదు. మరో ముఖ్య విషయమేమిటంటే కాంగ్రెస్ నాయకత్వం వంశపారంపర్యమన్న విమర్శలతో ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మరల్చడంలో నరేంద్ర మోదీ



విజయవంతమవుతున్నారు. గత కాంగ్రెస్ వైఫల్యాలపైనే చర్చలు జరిగేలా చేయడం ద్వారా మోదీ తన ప్రభుత్వ వైఫల్యాలు ప్రజల దృష్టికి వెళ్లకుండా చేసుకుం టున్నారు. ఇందిరాగాంధీ, అత్యవసర పరిస్థితి గురించిన ప్రస్తావనలతో తిప్పి కొడుతున్నారు. చైనాకు అరుణాచల్ భూమిని కోల్పోవడం ,కర్తార్‌పూర్ సాహిబ్‌ను నెహ్రూ కారణంగానే కోల్పోయామని మోడీ అంటారు. అలాగే కాశ్మీర్ చిచ్చుకు కూడా నెహ్రూ కారణమని విమ్మలు సంధిస్తున్నారు. ఇవన్నీ కూడా నిజాలే. ఇవన్నీ కూడా ఇప్పుడు కాంగ్రెస్‌కు చుట్టుకునేలా చేస్తున్నారు. వీటిని సమర్థంగా తిప్పికొట్టగల శక్తి రాహుల్ లేదా ప్రియాంకలకు లేదు. అందుకే వారి నాయకత్వ వైఫల్యం బయటపడుతూనే ఉంది. కాంగ్రెస్‌లో బలమైన నేతలు వెళ్లిపోతున్నా ఆపలేకపోతున్నారు. ప్రభుత్వాలు కూలుతున్నా చేష్టలుడిగి చూస్తున్నారు. అన్నింటికి మించి ప్రజలతో కలసి సాగలేక పోతున్నారు. రాష్ట్రాల్లో బలమైన నేతలను నాయకులుగా ప్రోత్సహించడం లేదు. ఈ కారణంగా రాష్ట్రాల్లో కూడా బలమైన పునాదులు లేకుండా పోతున్నాయి. వారసత్వంగా నాయకత్వం లభించడం సమస్యను మరింత సంక్లిష్టం చేస్తోంది. తన తండ్రి, నానమ్మ, ముత్తాత గురించి పదేపదే ప్రస్తావించడం తప్ప మరో విషయం రాహుల్‌కు తెలియడం లేదు. దేశ రాజకీయాలపై అవగాహన లేకుండా పోయింది. వర్తమాన రాజకీయాలకు అనుగుణంగా తన నాయకత్వాన్ని నిరూపించుకోలేక పోతున్నారు. అందుకే వారు విజయం కాలేరని రుజువయ్యింది. ప్రజలు కూడా వారి గురించి పట్టించుకోవడం మానేశారు. దీంతో కాంగ్రెస్ తన గొయ్యిని తానే తవ్వుకుంటూ పోతోంది.

# బిజెపి అన్యాయాలను ఎలా విస్మరిస్తారు

ఎన్‌డిఎలో టిడిపి చేరడంతో ఇప్పుడు బిజెపి ఎపి ఎన్నికల్లో కీలకం కాబోతున్నది. అయితే విబజన తరవాత బిజెపికి పెద్దగా ఆదరణ దక్కలేదు. ఇప్పుడు టిడిపి-జనసేనతో కలసి పోరాడుతున్న వేళ ప్రజలకు ఎలాంటి హామీలు ఇస్తారన్నదే ముఖ్యం. ఎలా వారి మనసులు గెల్చుకుంటారన్నది కూడా ముఖ్యం. అధికారం నిలుపుకోవడం కోసం బిజెపి దక్షిణాదిలో ఎక్కువ సీట్లు సంపాదించే క్రమంలో పొత్తులకు ప్రాధాన్యం ఇస్తోంది. ఇంతకాలం ఎపిలోనూ పాగా వేస్తామని అంటూ వచ్చిన నేతలు ఇప్పుడు డిపితో కలసి పోరాడబోతున్నారు. తాడూ బొంగరం లేని చోట ఆట ఎలా ఆడుతారో బిజెపిని చూసి నేర్చుకోవాలేమో. ఎందుకంటే ఎపి విషయంలో బిజెపి తీరు దారుణంగా ఉంది. కాంగ్రెస్ పార్టీ చేసిన నిర్వాకాలను ఎండగడుతూ వచ్చిన బీజేపీ కూడా తాము అధికారంలో లేని రాష్ట్రాల

విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. 2014లో ఆంధ్రప్రదేశ్ విభజన జరిగిన అనంతరం... విభజిత ఆంధ్ర ప్రదేశ్‌కు జరిగిన అన్యాయాన్ని పట్టించుకోలేదు. తెలంగాణకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు. నరేంద్రమోదీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు మేలు చేయక పోగా, పునర్వ్యవస్థీకరణ చట్టం–2014లో పేర్కొన్న రెవెన్యూలోటు భర్తీ, వెనుకబడిన 7 జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ, విశాఖకు రైల్వేజోన్ తదితర కీలకమైన అంశాలను; పార్లమెంట్ సాక్షిగా ఇస్తామని వాగ్దానం చేసిన రాష్ట్రానికి ప్రత్యేక హోదా అంశాన్ని పక్కన పెట్టేసింది. ఆంధప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం–2014 ప్రకారం 9వ షెడ్యూల్‌లో 91 సంస్థలు, 10వ షెడ్యూల్‌లో 142 సంస్థలు ఉన్నాయి. వీటిని రెండు తెలుగు రాష్ట్రాల మధ్య విభజన; ఉద్యోగుల విభజన; ఆస్తులు, అప్పులు, ఆదాయ విభజన వంటి అంశాలు ఇంకా పూర్తికాలేదు. ఆంధప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ముగిసిన అధ్యాయం అని బీజేపీ చెబుతోంది. ప్రత్యేక హోదా వల్ల ఒరిగేదేమిటని ప్రశ్నించిన తెలుగుదేశం పార్టీ ఇప్పుడు తన ఉనికి కోసం బిజెపి పంచన చేరింది. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఐదేళ్లు కాదు.. పదేళ్లు ఇవ్వాల్సిందేనని విభజన బిల్లు ఆమోదం పొందే సందర్భంలో రాజ్యసభలో పట్టుబట్టి, గొంతెత్తి పోరాడిన బీజేపీ నేతలు ప్రత్యేక హోదాను పక్కన పెట్టిన తీరు మోసం చేయడం తప్ప మరోటి కాదు. రాజకీయ కారణాల వల్లనే ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వడం లేదని ప్రజలకు కూడా అర్థమైంది. ఈ నేపథ్యంలోనే కేంద్ర, రాష్ట్ర సంబంధాలపై చర్చ మరోసారి మొదలైంది. కేంద్రం నియంతృత్వ ధోరణిని



అవలింబిస్తోందని ప్రాంతీయపార్టీల నేతలు అంటున్నారు. ఇదే సమయంలో సమీప భవిష్యత్తులో దేశంలో చోటు చేసుకోబోయే రాజకీయ పరిణామాల్ని సైతం చర్చిస్తున్నారు. గత కొంతకాలంగా ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రాలతో సంప్రదించకుండా కొన్ని అంశాల్లో ఏకపక్షంగా తీసుకొంటున్న నిర్ణయాలతో ఆందోళన చెందుతున్నారు. కేంద్రంలో ఇటీవల వరకూ ఎవరు అధికారంలోకి వచ్చినా ఏకపక్ష పోకడలు పోవడం ఎక్కువగా కనిపిస్తోంది. కేంద్రంలో సుదీర్ఘ కాలం అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నప్పుడు... రాష్ట్రాలను చిన్నచూపు చూసేది. రాజకీయ ఫిరాయింపులను ప్రోత్స హించింది. దీంతో దానికి వ్యతిరేకంగా దేశంలో అనేక ప్రాంతీయ పార్టీలు పుట్టుకొచ్చాయి. ప్రాంతీయ అస్తిత్వం, ఆత్మగౌరవం, రాష్ట్రాల హక్కుల పరిరక్షణ అనే అంశాల ఆధారంగానే అవి ప్రజల విశ్వాసాన్ని చూరగొని అధికారంలోకి రాగలిగాయి. ఇప్పుడు బిజెపి కూడా అదే పద్దతిలో రాష్ట్రాలను చూస్తోంది. విభజన హామీలను నెరవేర్చే విషయంలో ఆంధ్రప్రదేశ్‌తోపాటు తెలంగాణకూ న్యాయం జరగలేదు. ఇందుకు కూడా రాజకీయాలే కారణం. విభజన బిల్లులో పేర్కొన్న ప్రకారం తెలంగాణకు ఇవ్వాల్సిన కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు కర్మాగారం, కాళేశ్వరం సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా; నీతి ఆయోగ్ సిఫార్సు మేరకు మిషన్ భగీరథ, మిషన్ కాకతీయలకు రూ. 24,000 కోట్ల ఆర్థిక సాయం వంటివి అనేకం పెండింగ్‌లో ఉన్నాయి. రాష్ట్రాలను బలహీన పర్చడం వలన సాధించేదేమీ ఉండదని ప్రధాని నరేంద్ర మోదీ గ్రహించడం లేదు.

ఇది ఓరకంగా ప్రజలను విస్మరించడమే అని బిజెపి కూడా గుర్తించడం లేదు. రాజ్యాంగ బద్ధంగా లభించాల్సిన నిధులు, హక్కులు బదలాయించి సమాఖ్య స్ఫూర్తిని చాటుతామన్న తొలినాళ్ల హామీలను మోడీ విస్మరించారు. ఈ క్రమంలో పొత్తులతో ముందుకు వస్తున్న బిజెపి ప్రజలకు ఏ రకంగా హామీలు ఇస్తుందన్నది ఆసక్తిగా మారింది.

# అసెంబ్లీ, పార్లమెంట్ సీట్ల కేటాయింపుపై చర్చలు

ఎన్నికల బరిలోకి దిగేందుకు ఏర్పాటైన టిడిపి-జనసేన, బిజెపి నేతలు సీట్ల సర్దుబాటు, కేటాయింపులపై భేటీ అయ్యారు. టీడీపీ, బీజేపీ, జనసేన ముఖ్య నేతలు సీట్ల సర్దుబాటుపై ఉండవల్లిలోని టీడీపీ అధినేత చంద్రబాబు నివాసంలో చర్చించారు. ఈ భేటీకి టీడీపీ నుంచి చంద్రబాబు, జనసేన నుంచి పవన్ కళ్యాణ్, నాదెండ్ల మనోహర్, బీజేపీ నుంచి కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షేకావత్, పార్టీ జాతీయ నేత బైజయంత్ పండా హాజరయ్యారు. వీరితో పాటు టీడీపీ ఏపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యేలు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. బీజేపీ ఏపీ అధ్యక్షురాలు పురంధేశ్వరీ ఈ భేటీకి హాజరు కాలేదని సమాచారం. పొత్తులో భాగంగా టీడీపీ 145 అసెంబ్లీ స్థానాలు, 17 లోక్ సభ స్థానాల్లో బరిలోకి దిగనుంది. కూటమిలో ఉన్న జనసేన, బీజేపీకి కలిపి 30 అసెంబ్లీ, 8 లోక్‌సభ స్థానాలు కేటాయించారు. వీటిలో జనసేన 6 అసెంబ్లీ సీట్ల అభ్యర్థులను జనసేన పార్టీ ప్రకటించింది. బీజేపీ 6 అసెంబ్లీ, 6 లోక్‌సభ స్థానాల్లో పోటీ చేయనుంది. అయితే ఏ సీట్లు కేటాయి స్తారు, అక్కడ పోటీ చేసే అభ్యర్థులపై తేల్చేందుకు కూటమి నేతలు చంద్రబాబు నివాసంలో భేటీ అయి చర్చించారు. రెండున్నర గంటలుగా చంద్రబాబు నివాసంలో మూడు పార్టీల సమావేశం కొనగింది. పలు అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలపై సందిగ్ధత వీడలేదు. ముఖ్యంగా మదనపల్లె, శ్రీకాళహస్తి, కదిరి, పి.గన్నవరం స్థానాలపై చర్చించినట్లు సమాచారం. సమావేశం జరుగుతున్న



సమయంలోనే చంద్రబాబు నివాసానికి

సీఎం రమేష్ వచ్చారు. ఆయన విశాఖ ఎంపీ సీటు ఆశిస్తున్నారని పార్టీలో వినిపిస్తోంది. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ గతవారం ఢిల్లీలో పర్యటించారు. బీజేపీ పెద్దలతో, కేంద్ర మంత్రి అమిత్ షాతో ఇరువురు నేతలు భేటీ అయిన తరువాత పొత్తులపై స్పష్టత ఇచ్చారు. టీడీపీ, జనసేన పార్టీలో ఎన్డీఏలోకి వచ్చాయని.. ఏపీలో ఈ పార్టీలతో కలిసి బీజేపీ పనిచేయనుందని పార్టీ అధిష్టానం ఓ ప్రకటనలో పేర్కొనడం తెలిసిందే.

టీడీపీ, జనసేనతో పొత్తు ఖరారు కావడంపై ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి ఆదివారం నాడు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దుష్టపాలనకు చరమగీతం పాడాలంటే వైసీపీని ఓడించడం ఒక్కటిమే మార్గమన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం బీజేపీ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్నా అందుకు కట్టుబడి ఉంటామని పురంధేశ్వరి స్పష్టం చేశారు. విజయవాడలో బీజేపీ మేనిఫెస్టో రథాలను ఆదివారం ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. మేనిఫెస్టో తయారీలో ప్రజల నుంచి సేకరించిన అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇస్తామన్నారు.



## తెలంగాణ రాష్ట్ర కార్మికుల శ్రేయస్సే
# సిఎం రేవంత్ రెడ్డి ఆశయం

**- మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి.**

**కూకట్‌పల్లి, వెలుతురు:** తెలంగాణ రాష్ట్ర కార్మికుల శ్రేయస్సే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయం అని ఏ. బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. సోమవారం రేవంత్ రెడ్డి ఆర్టీసీ కార్మికులకు 21 శాతం పీఆర్సీని, 4శాతం డీఏ ను ప్రకటించడంతో ఆర్టీసీ కార్మికులు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ కూకట్ పల్లి ఆర్టీసీ డిపో వద్ద ఆర్టీసీ కార్మికులు, కాంగ్రెస్ నాయకులు మేడ్చెల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షులు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గ అభ్యర్థి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఏ. బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కార్మికులు, మహిళ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దుబ్బకుంట కబ్జా కాకుండా కాపాడండి

## కలెక్టర్,ఆర్డిఓకు వినతిపత్రం అందజేసిన గ్రామ యువకులు

**తుర్కయంజాల్, వెలుతురు మార్చి 11:** తుర్కయంజాల్ లోని గ్రామ కంఠం పరుధిలోని దుబ్బకుంటకు ఉన్న ఆనకట్టను చదును చేసి హద్దులు చేరిపి కబ్జాకు పా లుపడుతున్న ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి చెర నుంచి దుబ్బకుంటను కాపాడమని కోరుతూ తుర్కయంజాల్ గ్రామ యువకులు సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్,ఆర్డివోకు వినతి పత్రాలను అందచేశారు ఆర్ డి ఓ మాట్లాడుతూ గ్రామస్తుల పిర్యాదు మేరకు వెంటనే చర్యలు తీసుకుంటామని వారు పేర్కొన్నారు. వెంటనే తుర్కయంజాల్



మున్సిపల్ కమిషనర్ కు పోన్ చేసి వెంటనే బోర్డ్ ఏర్పాటు చేయాలని చెప్పారు. యువకులు మాట్లాడుతూ దీని వెనకాల ఎవ్వరు ఉన్న వదిలిపెట్టే ప్రసక్తే లేదని, ఇకనైనా అధికారులు దుబ్బకుంటా అన్యక్రాంతం కాకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

# బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన గొల్లగూడా వాసులు

### ఉపసర్పంచ్ దేవమ్మ కొడుకు నాగేష్. గొల్లగూడ వాసులు అంజి
### కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్
### చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామేనా భీమ్ భరత్ సమక్షంలో చేరిక

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వంలో బి ఆర్ ఎస్ విడి కాంగ్రెస్ పార్టీలో చేరిన గొల్లగూడెం ఉపసర్పంచ్ నాగేష్ అంజి లను స్వాగతించిన కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఇంచార్జ్ బీమ్ భరత్ . కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే బి ఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న నాయకులను కార్యకర్తలను హక్కును చేసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన మూడు నెలల్లోనే ప్రజల్లోకి 6 గ్యారంటీలను సముచిత స్థానంగా తీసుకు వెళుతున్న విధానాన్ని ప్రజలు గుర్తించి కాంగ్రెస్కు వచ్చే ఎన్నికల్లో ఎంపీ సర్పంచ్ ఎలక్షన్లో 100% పూర్తి మెజార్టీతో గెలుపొందే విధంగా



పార్టీ కార్యకర్తలు పని చేస్తున్న విధానాన్ని చూసి బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న ప్రతి ఒక్కరు స్వాగతిస్తుల ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో. బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆంజనేయులు, చేవెళ్ల అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భానూరి ఉపేందర్ రెడ్డి, నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.





## ఎన్నికల బాండ్ల వివరాలను
# తక్షణమే బహిర్గతం చేయాలి

### CPM జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పగడాల యాదయ్య

**మంచాల , వెలుతురు దినపత్రిక:** CPM మంచాల మండల కమిటీ ఆధ్వర్యంలో ఆరుట్ల గ్రామంలోని SBI బ్యాంకు ముందు జరిగిన నిరసన కార్యక్రమం లో పగడాల యాదయ్య మాట్లాడుతు ఎలక్ట్రోలలు బాండ్ల వివరాలను వెల్లడించాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలను ఎస్బిఐ పాటించాల్సిందేనని అన్నారు మోడీ ప్రభుత్వం ఒత్తిడికి తలోగ్గి ఎన్నికలు అయ్యేదాకా ఎలక్ట్రోలు బాండ్ల వివరాలను వెల్లడించకుండా నాంచాలని ఎస్బిఐ చూస్తుందని అన్నారు బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని తీర్పు చెపుతూ ఈ బాండ్లకు సంబంధించిన వివరాలన్నింటిని మార్చి 6లోపు ఎన్నికల కమిషన్ అందజేయాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయడంలో ఎస్బిఐ విఫలమయింది. ఈ సమాచారాన్ని ఇవ్వడానికి ఎస్బిఐకి ఇచ్చిన మూడు వారాల గడువు ముగిసింది. ఆ వివరాలను వెల్లడించడానికి బదులు ఎస్బిఐ గడువు ముగిస్తున్న సమయంలో మరో 116 రోజులు అదనపు గడువు కావాలని కోర్టును ఆశ్రయించింది. జూన్ 30 కల్లా మొత్తం కోరిన సమాచారమంతా అందజేస్తామని తెలిపింది. అంటే ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికల బాండ్ల వివరాలు వెల్లడించకుండా ఉండేందుకు పన్నాగం పండినట్టుగా స్పష్టం అవుతుంది తన కార్యకలాపాలన్నింటినీ డిజిటల్ చేసిన ఎస్ బి ఐ ఎన్నికల బాండ్లకు సంబంధించిన వివరాలను కొద్ది రోజుల్లో పొందుపరిచి ఇవ్వలేకపోయిందంటే నమ్మశక్యంగా లేదని పేర్కొన్నారు ఎన్నికల బాండ్లకు సంబంధించిన వివరాలన్నీ ఎస్బిఐ అందజేసేలా సుప్రీంకోర్టు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. సుప్రీంకోర్టు ఆదేశాలను ధిక్కరించిన ఎస్బిఐ చైర్మన్ అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. పబ్లిక్ బ్యాంకును బిజెపి బ్యాంకుగా మార్చవద్దని కోరుతున్నాము ఎన్నికల బాండ్లు మోడీ గారి అతిపెద్ద అవినీతి బాగోతం అని అట్టి బాగోతాన్ని బయటపెడితే పరువు పోతుందని అనే ఆలోచనతో ఇలా చేస్తోంది అన్నారు కార్పొరేట్ శక్తులకు వేల కోట్లు రాయితీలు ఇచ్చి ఆ కార్పొరేట్ శక్తులు ఇచ్చే డబ్బులు ఎందుకు బాండ్ల రూపంలో ఉండాలి అన్నారు కాబట్టి సుప్రీంకోర్టు ఆదేశించిన పద్ధతిలో SBI ఎన్ని ఎకల బాండ్ల వివరాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమం లో మండల కార్యదర్శి శ్యాం సుందర్, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బుగ్గరాములు, రాజు, స్వామి,మండల కమిటీ సభ్యులు గోపాల్, రవి, వెంకటేష్, నాయకులు అశోక్, పాండు, తదితరులు పాల్గొన్నారు..

# మహాలక్ష్మి సేవకులకు దక్కిన ఫలం..
# 21 శాతం ఫిట్మెంట్‌తో పెరిగిన మనోబలం..

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

**కూకట్‌పల్లి, వెలుతురు:** తెలంగాణ ఆర్టీసీ కార్మికులకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీ కార్మికులకు 21శాతం పీఆర్సీని, 4శాతం డీఏను ప్రకటించడంతో ఆర్టీసీ కార్మికులు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా కూకట్ పల్లి ఆర్టీసీ డిపోలో ఆర్టీసీ కార్మికులు, కాంగ్రెస్ నాయకులు కూకట్ పల్లి నియోజకవర్గ అభ్యర్థి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్పా రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణులు కలిసి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చెల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షులు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఆర్టీసీ



కార్మికులకు కెసిఆర్ పెట్టినన్ని కష్టాలు అవమానాలు అన్ని ఇన్ని కావని పదేళ్లలో ఒక్కసారి కూడా జీతాలు పెంచలేరని, నిజాయితీగా కష్టపడుతున్న ఆర్టీసీ కార్మికులను అవమానించి వాళ్ళ కడుపు కొట్టినందుకు ప్రజలు బుద్ధి చెప్పారని అన్నారు. మహా లక్ష్మి పథకంతో ఆర్టీసీ కళకళలాడుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కార్మికులు, మహిళ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చేవెళ్ల పార్లమెంట్‌లో కాంగ్రెస్ అఖండ విజయం తథ్యం

### చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జి భీమ్ భరత్

**చేవెళ్ల ప్రతినిధి (వెలుతురు న్యూస్):** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గమ్ లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం తథ్యమని చేవెళ్ల అసెంబ్లీ ఇంఛార్జి భీమ్ భరత్ అన్నారు.

సోమవారం నాడు చేవెళ్ల లోని కే జీ అర్ ఫంక్షన్ హాల్ లో ముఖ్య అతిథిగా వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ సునీత మహేందర్ రెడ్డి మరియు ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి విచ్చేసిన ఈ సమావేశం ఏర్పాటు చేసిన ముఖ్య కార్య కర్తల సమావేశానికి అధ్యక్షత వహించిన భీమ్ భరత్ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ఇప్పటికే ప్రజలు దేశ వ్యాప్తంగా గత పదేళ్లలో బీజేపీ దోపిడీ పాలన తో విసిగి పోయారని, ఆ క్రమంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీ ని చేవెళ్ల తో పాటు దేశ వ్యాప్తంగా భారీ ఆధిక్యత తో గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

తప్పుడు వాగ్దానాలతో , ప్రజల ఆస్తులను భారీగా కార్పొరేట్లు కు దో చిపెట్టిన విషయాన్ని ప్రజలు గమనిచారని తెలిపారు. చేసిన అభివృద్ధిని చెప్పుకోలేని స్థితి లో ఇటు రాష్ట్రం లో బి ఆర్ ఎస్, దేశం లో బీజేపీ లు ఉన్నాయని తెలిపారు. అదే క్రమం లో గడచిన మూడు నెలల్లో నే కాంగ్రెస్ ఇచ్చిన హామీల నేరవెర్పుకు చిత్త శుద్ధితో కృషి చేస్తున్న విష యాన్ని ప్రజలు గుర్తి న్చారని భీమ్ భరత్ అన్నారు. ఇక బీజేపీ విష యానికి వస్తే దేశాన్ని అన్ని రంగాల్లో బ్రష్టు పట్టించి చివరికి చేసిన అభివృద్ధి చెప్పుకోలేక మతం పేరుతో ఓట్లు అడుక్కునే నీచ స్థాయికి దిగా జారడం శోచనీయం అన్నారు.

కనుక ఈ విషయాలను కార్యకర్తలు ప్రజల్లోకి బలంగా తీసుకెళ్ళి, ప్రతి ఓటును అభివృద్ధి చేసే కాంగ్రెస్ కు చేరేలా కష్టపడి పనిచేయాలని కోరారు.

కష్టించి పనిచేసే ప్రతి కార్య కర్త వెనుక తాను అండగా నిలబడతా నని భరోసా ఇ చ్చారు.

ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ కార్యకర్తలు, ముఖ్య నాయకులు భారీ సంఖ్యలో పా ల్గొని విజయవంతం చేసినందుకు వారికి పేరునా భీమ్ భరత్ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్ల నరసింహ రెడ్డి , టీ పి సీసీ ఉపాధ్యక్షులు పలుగుట్ట



జనార్ధన్ రెడ్డి గారు ,రాష్ట్ర సమన్వయ కమిటీ చైర్మన్ చ్చింపుల సత్యనారాయణ రెడ్డి , టీపీసీసీ సెక్రటరీ సురేందర్ రెడ్డి, టీ పి సీ సి మెంబర్ షాబాద్ దర్శన్ , రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరీ సతీష్ , రంగా రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఆగి రెడ్డి , పి ఎ సీ స్ చైర్మన్ దేవర వెంకట రెడ్డి , చేవెళ్ళ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంట రెడ్డి , మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చేవెళ్ళ మండల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, నవాబుపేట్ మండల నాయకులు అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య, ఉపాధ్యక్షులు మేనేపల్లి శివప్రసాద్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సామా వెంకటరెడ్డి కొండల్ యాదవ్ , ప్రభాకర్ రెడ్డి మహమ్మద్ ఇక్బాల్ , వడ్డె రాములు , సాయికుమార్ , దుబ్బ గోపాల్, ఉపేందర్ రెడ్డి , మొయినాబాద్ మండల అధ్యక్షులు తమ్మలి మాణయ్య , శంకర్పల్లీ మండల అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి, నవాబు పేట మండల అధ్యక్షుడు వెంకటయ్య , షాబద్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి , చేవెళ్ళ మహిళా మండల అధ్యక్షురాలు అశ్విని ,

రామ్ రెడ్డి, వెంకట రెడ్డి , బద్రప్పన్ , ప్రతాప్ రెడ్డి , శ్రీనివాస్ , మరియు చేవెళ్ళ అసెంబ్లీ నియోజక వర్గ సీనియర్ నాయకులు కార్యకర్తలు నియోజక వర్గ అన్ని గ్రామాల సర్పంచ్లు ,మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు జెడ్పీటీసీలు మహిళా కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు. భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు..



## వృద్ధులకు అన్నదానం చేసిన శివకుమార్ దంపతులు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్):**
చొప్పరి శివ కుమార్ కూతురు అక్షిత పుట్టినరోజు సందర్భంగా వికారాబాద్ లోని ఓల్డ్ ఏజ్ హోమ్ నందు పండ్లు మరియు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది తల్లిదండ్రులను వృద్ధులను కొడుకులు చిన్నచూపు చూడరాదని తల్లిదండ్రులను గురువుల భావించాలని శివకుమార్ చెప్పడం జరిగింది ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు, మానసిక వికలాంగులకు గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించి పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారుఈ యొక్క కార్యక్రమంలో శివకుమార్ సతీమణి ఇద్దరు కూతుర్లు మరియు ఆర్కే మొబైల్ షాప్ అధినేత కుమ్మరిగూడ రవికుమార్ పాల్గొన్నారు అలాగే ఇలాంటి ఆశ్రమాలు నిర్వహిస్తున్న నిర్వాహకులకు ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు, దాతృత్వం గల దాతలు ఆశ్రమాలకు అవసరమైన వివిధ సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేయాలని అన్నారు.

## ఆశ వర్కర్లకు లెప్రసి సర్వేకు సపరేటుగా పారితోషికం ఇవ్వాలి

### పారితోషికం ఇవ్వకుండా సర్వే చేయించడం సరైనది కాదు

### సిఐటియు ఆధ్వర్యంలో వినతి

**జహీరాబాద్, మార్చి, 11 వెలుతురు :**
ఆశ వర్కర్లతో నిత్యము అనేక రకాల పనులు చేయిస్తున్న ప్రభుత్వం అందులో భాగంగా లెప్రసి




సర్వేకు కూడా పారితోషకం ఇవ్వకుండా చేయిస్తుందని, ఈసారి కూడా సర్వే చేయించుకుంటూ గతంలో నిర్వహించిన సర్వేలకు కూడా డబ్బులు చెల్లిస్తామని చెల్లించకుండా మళ్ళీ సర్వే చేయించడం సరైనది కాదని, గతంలో చేసిన వాటికి చెల్లించిన అనంతరమే చేయించాలని, చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా సహాయకార్యదర్శి ఎస్.మహిపాల్ తెలిపారు. ప్రభుత్వం వేతనాలు మాత్రం పెంచకుండా కనీసం పని చేయించుకున్న వాటికి కూడా బిల్లు చెల్లించకపోవడం సరైన పద్ధతి కాదని ఈసారి నిర్వహించే లెప్రసీ సర్వే కైనా సరే తక్షణమే డబ్బులు చెల్లించాలని అన్నారు. లేకుంటే సర్వే నిర్వహించేది లేదని జహీరాబాద్ క్లస్టర్ ఆఫీసర్ డిప్యూటీ డి యం, హెచ్ వో లకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయకార్యదర్శి ఎస్.మహిపాల్, నాయకులు కమల, శోభ తదితరులు ఉన్నారు.

## దేవరంపల్లి గ్రామ బీజేపీ నాయకుల భారీ బైక్ ర్యాలీ

**జహీరాబాద్, మార్చి, 11 వెలుతురు :**
ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలోని జహీరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థిగా బి బి పాటిల్‌ను బీజేపీ అధిష్టానం ప్రకటించిన అనంతరం మొదటిసారిగా వారు జహీరాబాద్ రానున్న సందర్భంగా వారికి స్వాగతం పలకడానికి సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంగం మండలం దేవరంపల్లి గ్రామం నుండి జహీరాబాద్ అసెంబ్లీ బిజెపి సోషల్ మీడియా కో కన్వీనర్ హరీష్ ఆధ్వర్యంలో సోమవారం బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో సతీష్, మహేష్, నవీన్,మల్లేష్ సాయి, రెడ్డి, భాగ్యరామ్, నందు, బాలరాజ్,నర్సింలు,నవీన్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## జీవితం

మనం పుడితే అమ్మ సంతోషపడాలి
మనం పెరిగితే నాన్న గర్వపడాలి
మనం చదివితే గురువు ఆనందించాలి
బాగా చదువుకొని ఊరు పేరు నిలబెట్టాలి
చదువు ద్వారా ఏదైనా సాధించాలి
బతికినన్ని రోజులు ఇతరులకు సాయపడాలి
చనిపోతే శత్రువు కూడా కన్నీరు పెట్టాలి
ఇదే మనిషి జీవితంలో జరిగి తీరాలి

- అదీబా
ఆరవ తరగతి
ZPHS హవేలీ ఘనపూర్
మెదక్ జిల్లా, 9849505014



## గురువులు

గురువులను గౌరవించాలి
గురువులు చెప్పే మాటలు వినాలి
గురువుల బాటలో నడవాలి
గురువుల బోధనలు వింటూ
ఆటలు పాటలు పాడాలి
గురువుల వలే నీతి, నిజాయితీగా ఉండాలి
గురువుల వద్ద మంచి, చెడులు తెలుసుకోవాలి
గురువులు చెప్పినట్లు మంచిగా చదువుకోవాలి
ఉన్నత స్థాయిలో అందరు నిలవాలి
ఎల్లప్పుడూ గురువులు దైవంతో సమానం
అందుకే గురువులందరికీ నమస్కారం

- మాలోత్ నిర్మల
ఎనిమిదవ తరగతి
ZPHS హవేలీ ఘనపూర్
మెదక్ జిల్లా
7893369603





# బడి పంతుల్ల గోస

## ఉద్యోగ ఉపాధ్యాయులకు శాపంగా 317 జీవో.....

**సిద్దిపేట రూరల్, వెలుతురు మార్చ్11:**
గోవులాంటి గురువులను గోస పెట్టిన గత ప్రభుత్వం గతంలో తీసుకువచ్చిన జీవో 317 ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారింది గత బీఆర్ఎస్ ప్రభుత్వంలోని కొందరు అధికారుల అనాలోచితమైన తొందరపాటు చర్యవల్ల వారికి వంతపాడే కొన్ని ఉపాధ్యాయ సంఘాల వల్ల ప్రస్తుతం ఉపాధ్యాయులు చాలా తీవ్రమైన మనోవేదనకు గురి అవుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన జిల్లాలు జోన్లు మల్టీజోన్లవారీగా ఉద్యోగ ఉపాధ్యాయులను శాశ్వత ప్రాతిపదికపై కేటాయించుటకు తీసుకువచ్చిన జీవో 317 చాలా లోపభూయిష్ఠంగా ఉంది గతంలో స్థానికులకు అన్యాయం జరుగుతుందని జీవో 610తో వారు చదువుకున్న జిల్లా స్థానికతను చూసి ఆయా జిల్లాలకు పంపించడం జరిగింది. కొత్త జిల్లాలు ఏర్పాటులో జీవో 317తో స్థానికతను విస్మరించి క్యాడర్ సీనియార్టీ ప్రాతిపదికగా తీసుకోవడం వలన ఒకే జిల్లాలోని ఉపాధ్యాయులు కొందరు కొత్తగా ఏర్పడిన జిల్లా స్థానికత చూడకుండా కేటాయించడం వలన వారు తమ ప్రాంతం నుంచి ఇతర కొత్తగా ఏర్పడిన జిల్లాక శాశ్వత ప్రాతిపదికన కేటాయించడం జరిగినది. దీంతో చాలాదూరంలో పనిచేయాల్సి వస్తోంది.

గత ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులను జిల్లాల వారిగా విభజిస్తూ 317 జీవో తీసుకురావడం శాపంగా మారింది. ఉద్యోగులందరూ చెట్టుకొకరు పుట్టకొకరు అన్నట్టు చెల్లాచెదురైనారు. స్థానికంగా జన్మించిన జిల్లా కాకుండా నూతనంగా స్వార్థ ప్రయోజనాల కోసం ఏర్పాటుచేసిన జిల్లాలలో స్థానికేతరులుగా ఉద్యోగాలు చేస్తూ దిక్కుతోచకుండా అయోమయ స్థితిలో నేడ ఉద్యోగులు ఉన్నారు.

సొంత ప్రాంతంలో నివాసాలు ఏర్పాటు చేసుకొని ఉంటున్న ఉద్యోగ ఉపాధ్యాయులను జూనియర్లుగా గుర్తించి నూతన జిల్లాలలో రెండు మూడు జిల్లాల పరిధి దాటేంత దూరంలో నెట్టివేసి అక్కడే నీ సొంత జిల్లా అని స్థానికతను మర్చిపోయిన వైనం నేడు కళ్ళ ముందు కనిపిస్తుంది. నూతన జిల్లాలు ఏర్పాటు చేసినప్పుడు పాత జిల్లా పరిధి మాత్రమే ఉండి తక్కువ జిల్లాలు ఏర్పాటు చేస్తే బాగుండేది. కానీ ఒక్కో జిల్లాలో మూడు నాలుగుగా జిల్లాలు విభజించి మళ్లీ పాత జిల్లాలోని కొన్ని మండలాల కలయిక మూలంగా అసలు స్థానికులు నేడు స్థానికేతరులుగా ఉద్యోగాలు చేస్తూ దిక్కు తోచని స్థితిలో ఉన్నారు.

తల్లిదండ్రులు భార్య పిల్లలు కుటుంబం తలో చోట ఉంటూ ఉద్యోగి వందలాది కిలోమీటర్లు ప్రతిరోజు ప్రయాణం చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. సూర్యోదయం ముందే బయలుదేరి సూర్యాస్తమం తర్వాతనే ఇల్లు చేరి ఉద్యోగి నేడు నానాతంటాలు పడుతున్నాడు. 317 మూలంగా న్యాయం ఎవరికి జరిగిందో ఏమో కానీ ప్రతి ఒక్క ఉద్యోగి మానసిక క్షోభను అనుభవిస్తూ అయోమయంగా జీవిస్తున్నారు. ప్రతిరోజు ఉద్యోగం చేయాలా ప్రయాణం చేయాలా అన్న మీమాంసకు గురై ఉద్యోగ జీవితంతో యుద్ధం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా మోక్షం కలగపోతుందా స్థానికతకై పోరాటం చేసి సాధించుకున్న తెలంగాణలో నేడు స్థానికేతరులుగా జీవించాల్సిన దుస్థితి ఏర్పడింది. ఏది ఏమైనా 317 ద్వారా స్థానికతకు దూరమైన ఉద్యోగులు పుట్టిన స్థానికత ఆధారంగా సొంత జిల్లాకు రావాల్సిందే. కష్టమో సుఖమో పుట్టిన గడ్డపై ఉద్యోగ జీవనం సాగిస్తేనే సకల సమస్యలకు పరిష్కారం లభిస్తుంది.

### జీవో 317 వల్ల భవిష్యత్తులో సమస్యలు

జీవో 317 ప్రకారం బదిలీకంటే ముందు 90శాతం ఉపాధ్యాయులు ఏప్రాంతంవారు ఆ ప్రాంతంలోనే పనిచేశారు. ఒక 10శాతం మంది మాత్రమే ఇతర ప్రాంతాలలో (కొత్త జిల్లాలో) వారి ఇష్టప్రకారం పనిచేసేవారు. 10శాతం ఉపాధ్యాయులను సర్దుబాటు చేస్తే సరిపోయేది. మొత్తం ఉపాధ్యాయులను సీనియార్టీ ప్రకారం బదిలీ చేయడం వలన గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి సీనియారిటీ వలన భార్యాభర్తలు వేర్వేరు జిల్లాలకు కేటాయించడం జరిగింది. స్పౌస్ ఒకే ప్రాంతంలో లేదా కనీసం ఒకే జిల్లాలో పనిచేయునట్లు నిర్ణయం తీసుకోలేదు.

గతంలో 1987లో ఎన్టీఆర్ ప్రభుత్వం ఒకే జిల్లాలోని ఉపాధ్యాయులను ఆ జిల్లాలోని ఒక రెవెన్యూ డివిజన్ నుంచి వేరొక రెవెన్యూ డివిజన్కు మార్పు చేయడం జరిగింది. అప్పుడున్న ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వానికి డివిజన్ మార్పు చేసి తీసుకువచ్చిన జీవో రద్దు చేయాలని విన్నపం చేసిన వెంటనే ఆ జీవో రద్దు చేసి తిరిగి ఎక్కడవారిని అక్కడికి పంపించడం జరిగింది. జీవో 317 వల్ల భవిష్యత్తులో ఎన్నో సమస్యలు ఏర్పడతాయి. కానీ కేసీఆర్ తన ప్రభుత్వ హయాంలో ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులను ఉపాధ్యాయ ఎమ్మెల్సీలను కలవడానికి కూడా అంగీకరించలేదు. వారికి అనుకూలమైన సంఘాల నాయకులను మాత్రమే కలిసేందుకు అంగీకరించేవారు.

### జీవో 317ను ప్రభుత్వం రద్దు చేయాలి

కొంతమంది ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు వారి వ్యక్తిగత స్వారంతో ప్రభుత్వం ఏది వ్యక్తిగత స్వార్థంతో ప్రభుత్వం ఏది చేసినా ఒప్పుకునేవారు తప్ప ఉపాధ్యాయుల తరఫున మాట్లాడే వారు కాదు ఒకప్పుడు ఎన్జీవో సంఘాలకు ఉపాధ్యాయ సంఘాలకు కేసీఆర్ ప్రభుత్వాని కంటే ముందు ఎంతో ప్రాముఖ్యత ఉండేది. అప్పటి ముఖ్యమంత్రులు వారు చెప్పిన మాటలు విని సానుకూలంగా స్పందించేవారు. జీవో 317తో ఏర్పడిన పరిస్థితుల వల్ల ఉపాధ్యాయులకు భార్యాభర్తలు ఇద్దరూ ఉపాధ్యాయులు అయినవారికి చాలా తీవ్రమైన మనోవేదనకు గురవుతున్నారు.

జీవో 317 బాధితుల సంఘం తరఫున ఎన్ని ధర్నాలు చేసినా రాజకీయాలకు అతీతంగా ఉద్యోగ ఉపాధ్యాయుల పక్షాన నిరాహార దీక్షలు ధర్నాలు చేసినా గత కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోలేదు. ఇప్పుడు ఉపాధ్యాయుల బాధలను చూడలేక ప్రస్తుత ప్రభుత్వం జీవో 317పై ఒక మంత్రివర్గ ఉపసంఘం వేయడం చాలా హర్షించదగ్గ విషయం. గతంలో ప్రభుత్వం ఏ జిల్లా సీనియార్టీ ప్రకారం ఆ జిల్లాలోనే ప్రమోషన్ఇచ్చేది. ఇప్పుడు మల్టీజోన్ సీనియార్టీ చూడటం వలన ఒక్కొక్క పీజీహెచ్ఎం సుమారు 300 కిలోమీటర్ల దూరంలో పనిచేయాల్సి వస్తోంది పరస్పర బదిలీకి అవకాశం కల్పించడం వలన సీనియార్టీకి కూడా ప్రాధాన్యత లేక ఉపాధ్యాయులు మధ్య అనైతికమైన ఆర్థిక లావాదేవీలు జరిగినవి. ప్రభుత్వం చేసిన నిర్వాహకం వల్ల ఈ పరిస్థితి ఏర్పడింది. తిరిగి పాఠశాలలు తెరిచేలోపే జీవో 317 రద్దు చేసి మనోవేదనకు గురవుతున్న ఉపాధ్యాయులకు, వారి కుటుంబ సభ్యులకు సంతోషం కలిగిస్తారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుతున్నాం. రేవంత్ సర్కారు తీసుకునే నిర్ణయం కోసం ఉపాధ్యాయ లోకం వేయికళ్ల ఎదురుచూస్తోంది.



## ముఖ్యమంత్రి, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం

**మేడిపల్లి, వెలుతురు:**
టీఎస్ఆర్టీసీ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం 22% పిఆర్సీ ప్రకటించిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రవాణా బిసి వెల్ఫేర్ మంత్రి పొన్నం ప్రభాకర్ ల చిత్ర పటాలకు ఉప్పల్ డిపో వద్ద ఉమ్మడి ఘట్కేసర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆర్టీసీ ఉద్యోగులతో కలిసి పాలాభిషేకం చేశారు.

ఈ సంధర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటోందని, ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో రెండు గ్యారంటీ స్కీమ్స్ అమలు చేసిన సర్కార్ అని అన్నారు. ఇటీవల పేదలకు ఎంతగానో ఉపయోగపడే రూ.500 కే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అమలు చేసిందినీ గుర్తు చేశారు. ఆర్టీసీ సంస్థ ఉద్యోగులు, కార్మికుల సంక్షేమం కోసం కొన్ని నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. గతంలో ప్రావిడెంట్ ఫండ్‌ను వాడుకున్నారని.. బాండ్స్ విషయంలో కొన్ని ఇబ్బందులు



ఎదుర్కొన్నారన్నారు. ఇప్పుడు 2017 పీఆర్సీని పూర్తి స్థాయిలో ఇవ్వాలని అనుకుంటున్నట్లు చెప్పారు.

దీనివల్ల ఏ ఆర్టీసీ ఉద్యోగులు కార్మికులకు సంక్షేమమే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఘట్కేసర్ మండల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలు వార్డ్ మెంబర్లు, కౌన్సిలర్లు కార్పొరేటర్లు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఓబీసీ సెల్, మైనారిటీ సెల్, కంటెస్టెంట్ కార్పొరేటర్లు, ఎన్.ఎస్.యు.ఐ, సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రభుత్వం ఇచ్చే రేషన్ బియ్యం

# అమ్ముకుంటున్నారా..

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి వెలుతురు న్యూస్:** ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా అమ్మే ఫోర్టి ఫైడ్ బియ్యంలో ఎన్నో పోషకాలు ఉన్నాయని నేషనల్ ఇన్స్టిట్యూట్ అఫ్ న్యూట్రిషన్ వెల్లడించింది.బి

ఇందులో జింక్ విటమిన్ A, B6, థయమిన్, రైబోఫ్లావిన్, నియసిన్ వంటి పోషకాలు కలపడం వల్ల మహిళల్లో రక్తహీనత ఉండదని పిల్లల్లో రోగానిరోధక శక్తి పెరుగుతుందని తెలిపింది.

ఈ బియ్యం వండుకోకుండు KGకి రూ,10 కోసం అమ్ముకుంటే ఆరోగ్యపరంగా నష్టపోతారని నిపుణులు అభిప్రాయపడుతున్నారు..

**హైదరాబాద్ వెలుతురు మార్చి 11:**
సోమవారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ కాంట్రాక్టర్‌తో కలిసి డివిజన్ లోని స్ట్రీట్ నెంబర్ 6 లో భయపడుతున్న నూతన సిసి రోడ్డును పరిశీలించారు. ఇష్టం



కార్యక్రమంలో స్థానికులుగా ఉన్న రాజ్ హాస్పిటల్ యాజమాన్య డాక్టర్ మరియు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్, మహేష్, జైస్వాల్, జగదీష్, హితేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా

# దర్శనం వేణు కుమార్

**మునుగోడు వెలుతురు మార్చి 11:**
నల్గొండ జిల్లా మునుగోడు మండల పరిధిలోని గూడపూర్ గ్రామానికి చెందిన దర్శనం వేణు కుమార్ .బాల్యంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా విద్యార్థి దశలో ఏబివిపి కార్యకర్తగా, గూడపూర్ బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడిగా,మండల కార్యవర్గ సభ్యుడిగా, మండల ఉపాధ్యక్షుడిగా, మండల ప్రధాన కార్యదర్శిగా, అనంతరం,బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్‌గా బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడిగా బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడిగా, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా, బీజేవైఎం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా, మూడు పర్యాయాలు బిజెపి జిల్లా కార్యదర్శిగా, ప్రస్తుతం జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు దర్శనం వేణు కుమార్.. పార్టీ ఎదుగుదలకు నిరంతరం



పాటు పడతానని,నన్ను నియమించిన జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి గారికి, తనపై నమ్మకం ఉంచి బాధ్యత ఇచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## భవన నిర్మాణరంగ కార్మికులకు అన్నదాన కార్యక్రమం

**నారాయణపురం వెలుతురు మార్చి 11:**
అల్లందేవిచెరువు గ్రామంలో కన్స్ట్రక్షన్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కౌన్సిల్ వారు గత 15 రోజులుగా నిర్వహిస్తున్న ట్రైనింగ్ క్యాంపు మంగళవారం రోజు తో ముగియనుండడంతో సోమవారం రోజున అక్కడ శిక్షణ తీసుకుంటున్న భవన నిర్మాణరంగ కార్మికులకు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ గారు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది దానికిగాను



కార్మికులందరూ రాజు గౌడ్ గారికి చిరు సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సుర్వి లింగస్వామి గౌడ్ సుర్వి వెంకటేష్ గౌడ్ గుండు రవి గౌడ్ సుర్వి నరేష్ గౌడ్ గుండు సుధాకర్ గౌడ్ గుండు లింగస్వామి గౌడ్ ఏర్పుల పరమేష్ సుర్వి హనుమంత్ గౌడ్ మరియు మహిళా కార్మికులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ మెదక్ పార్లమెంట్ మేధావుల సదస్సులో పాల్గొన్న బండారి మీనాక్షి గౌడ్

**సంగారెడ్డి జిల్లా, వెలుతురు, మార్చి 11:**
భారతీయ జనతా పార్టీ మెదక్ పార్లమెంట్ మేధావుల సదస్సు సమావేశానికి ముఖ్యఅతిథిగా కేంద్ర సాంస్కృతిక శాఖ సహాయక న్యాయశాఖ మంత్రివర్యులు గౌ. శ్రీ మన్నె శ్రీ అర్జున్ రామ్ మేఘవాల్ గారు, దుబ్బాక మాజీ శాసనసభ్యుడు రఘునందన్ రావు, సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి, సంగారెడ్డి జిల్లా నాయకురాలు మీనాక్షి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.








# సొంతగూటికి చేరుకున్న నవాబుపేట్ వైస్ ఎంపిపి

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం : వైస్ ఎంపిపి కౌకుంట్ల బందయ్య గౌడ్

**నవాబు పేట్ (వెలుతురున్యూస్):**
కాంగ్రెస్ పార్టీ అతి తక్కువ రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు చూసి తిరిగి సొంత గూటికి చేరుతున్నట్లు నవాబ్ పేట్ వైస్ ఎంపిపి బందయ్య గౌడ్ అన్నారు. సోమవారం చేవెళ్ల పట్టణంలోని కేజిఆర్ గార్డెన్లో జరిగినటువంటి కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, పరిగి ఎంఎల్ఎ రామ్మోహన్ రెడ్డి,వికారాబాద్? జడ్పీ ఛైర్‌పర్సన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి, చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేనా భీమ్ భరత్ ఆధ్వర్యంలో నవాబుపేట్ వైస్ ఎంపిపి కౌకుంట్ల బందయ్య గౌడ్, అక్నాపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ పెద్దగోళ్ళ గోపాల్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ ఈదూలపల్లి శ్రీనివాస్ గౌడ్,బానూరి బందయ్య,మాజీ వార్డు మెంబర్లు,పెద్దగోళ్ళ రాజు,సొంటెకొమ్ము యెల్లయ్య,బేగరి సంజీవ్ రావు,నాయకులు కుర్వ నర్సిములు, నారాయణ గౌడ్,బేగరి ఆనంద్ కుమార్,బేగరి రాజేందర్,బేగరి రవీందర్,మోహిన్ తో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరినారు.ఈ సందర్భంగా వైస్ ఎంపిపి బంధయ్య గౌడ్ మాట్లాడుతూ... గత కొన్ని సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీలో చేరి పార్టీ కోసం కష్టపడి పనిచేసిన పార్టీలో సరైన గౌరవం,గుర్తింపు లేక అనేక రకాల ఇబ్బందులకు గురి చేసినటువంటి నాయకుల దగ్గర ఇమడలేక పార్టీని వీడి సొంత గూటికి వచ్చానని అన్నారు.అంతే కాకుండా బిఆర్ఎస్ ప్రభుత్వంలో మండల ప్రజలకు,పార్టీ కార్యకర్తలకు,ఎలాంటి సంక్షేమ ఫలాలు అందలేవని అన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,నాయకులు, యువనాయకులు తదితరులు పాల్గొన్నారు.





# అట్టహాసంగా జహీరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం

## చైర్మన్‌గా ఎ.సాయిచరణ్

**జహీరాబాద్, 11 మార్చి, వెలుతురు :**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం సోమవారం అట్టహాసంగా జరిగింది. చైర్మన్ గా ఎ.సాయి చరణ్ (బిటెక్) భాద్యతలు స్వీకరించారు. ఈ ప్రమాణస్వీకరణ కార్యక్రమానికి మాజీ మంత్రి జహీరాబాద్ ఇన్ చార్జి చీఫ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఏ.చంద్రశేఖర్ విచ్చేశారు. వ్యవసాయ పాలక మండలి సభ్యులచే వ్యవసాయ శాఖ అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతనంగా భాద్యతలు స్వీకరించిన చైర్మన్ మాట్లాడుతూ రైతులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తాం అని అన్నారు. ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సంక్షేమ ఫలాలను అర్హులైన ప్రతి రైతుకు చెరవేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడానికి సర్వదా కృషి చేస్తాం అన్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం కాంగ్రెస్ శ్రేణులు అభిమానులు భారీ గజమాలతో చైర్మన్ ని సన్మానించారు. కార్యక్రమానికి హాజరైన నాయకులు నూతన ఛైర్మెన్ సాయి చరణ్ కి శాలువా పూల దండాలు కప్పి సన్మానించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా తిరుపతి రెడ్డి, డైరెక్టర్లుగా నరేష్ గౌడ్, కిషన్ రాథోడ్, వంశీ రాజ్, సుజాత, జాఫర్, శేఖర్, అశోక్, అఖిల్ హహ్మద్, అమ్జాద్ మియా, మల్లారెడ్డి, నర్సింహులు, శంకరప్ప పాటిల్ తదితరులు భాద్యతలు స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వివిధ మండలాల అధ్యక్షులు, జెడ్పీటీసీలు, యంపిపిలు యంపిటిసిలు, పలువురు ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు.

# ఎన్నికల బాండ్ల వివరాలు బయటపెట్టాల్సిందే

## సుప్రీం కోర్టు ఆదేశాలను ధిక్కరించిన ఎస్‌బిఐ ఛైర్మెన్‌ను అరెస్ట్ చేయాలి

## ఎస్.బి.ఐ బ్యాంక్ ముందు సిపిఎం ధర్నా

## మేనేజర్ గారికి వినతి పత్రం అందజేత

**జహీరాబాద్, మార్చి, 11 వెలుతురు :**
ఎన్నికల బాండ్ల వివరాలను బయట పెట్టాల్సిందేనని, సుప్రీం కోర్టు ఆదేశాలను ధిక్కరించిన ఎస్ బిఐ మేనేజర్ ను అరెస్టు చేయాలని సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు ఎస్.మహిపాల్ డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం అఖిల భారత కమిటీ పిలుపు మేరకు ఎస్బిఐ బ్యాంకు ముందు ధర్నా చేసి బ్యాంక్ మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లడుతూ సుప్రీం కోర్టు ఇచ్చిన గడువును ఎస్‌బిఐ ఉల్లంఘించడం సరికాదన్నారు. ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించి, మార్చి 6వ తేదీ కల్లా ఆ వివరాలను ఎన్నికల సంఘానికి అందజేయాలని సుప్రీం ఆదేశించిందన్నారు. తమకు జూన్ 30 వరకు గడువు కావాలంటూ సుప్రీం కోర్టుకు దరఖాస్తు చేయడం ఎంతమాత్రం సమర్థనీయం కాదన్నారు. 48 కోట్ల ఖాతాలు కలిగిన, ఉన్నత స్థాయిలో డిజిటలైజేషన్ జరిగిన, దేశంలోనే అతిపెద్ద బ్యాంక్ అయిన ఎస్‌బిఐ, రికార్డులు రాతపూర్వకంగా భద్రపరిచామనే పేలవమైన సాకు చూపి గడువు పొడిగించమని కోరడం హాస్యాస్పదంగా ఉందని వ్యాఖ్యానించారు. సార్వత్రిక ఎన్నికల్లోగా తాము సమాచారం అందించలేమని ఎస్‌బిఐ చెప్పడం చూస్తుంటే అధికారంలో వున్న ప్రభుత్వంపై ఎలాంటి విమర్శలు రాకుండా కాపాడేందుకు ఎస్‌బిఐ ఒక కవచంలా ప్రభుత్వం చేసి పెట్టిన పనుల వివరాలు కూడా బయటకు రావాలని కోరారు. దేశంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్




వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. బాండ్లు ఇచ్చినవారికి, తీసుకున్నవారికి మధ్య క్విడ్ ప్రోకో భాగోతం నడిచిందని అన్నారు. విరాళాలు ఇచ్చిన వారికి ను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు సలీమోద్దీన్, బక్కన్న, ముజాహెద్, మొసి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# సాగు నీటి కోసం రైతుల రాస్తారోకో

## సిద్దిపేట-హన్మకొండ రాజీవ్ రహదారి రాంపూర్ క్రాసింగ్ వద్ద రోడ్డు పై ఆగిన వాహనాలు

**నంగునూర్ మండలం, వెలుతురు మార్చ్11:**
నంగునూరు పెద్దవాగు పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. దీంతో సాగునీరు లేక పంట పొలాలు ఎండిపోతున్నాయని రంగనాయక సాగర్ నుంచి సాగునీరు సకాలంలో వదలక పోవడంతో తమ పంట పొలాలు ఎండిపోతున్నాయని ఆగ్రహించిన రైతులు సిద్దిపేట-హనుమకొండ రహదారిపై రాంపూర్ క్రాసింగ్ వద్ద గణపురం అక్కినపల్లి గ్రామాల రైతులు సోమవారం నాడు రాస్తారోకో చేశారు. ఈ రాస్తారోకో వల్ల రోడ్డుపై వాహనాలు నిలిచిపోయాయి. సుమారు గంటకు పైగా రాస్తారోకో చేసిన అనంతరం రాజగోపాల్ పేట ఎస్సై భాస్కర్ రెడ్డి అక్కడ చేరుకొని రైతులకు నచ్చచెప్పిన వినలేదు. దీంతో ఎస్ఐ



ఇరిగేషన్ డీఈ చంద్రశేఖర్‌కు ఫోన్ చేయడంతో అతను అక్కడకు చేరుకున్నారు

ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ రంగనాయక సాగర్‌లో సరైన నీరు లేక విడవలేకపోతున్నామని సాగుకు సరిపోయే నీటిని రెండు మూడు రోజుల్లో పెద్ద వాగులోకి వదులుతామని తెలపడంతో రైతులు రాస్తారోకోను విరమింపజేశారు. రాస్తారోకో చేసిన రైతులకు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి నంగునూరు పీఎసీఎస్ చైర్మన్ కొల రమేష్ మద్దతు పలికారు. ఈ రాస్తారోకోలో రైతులు సత్యనారాయణ రెడ్డి సుధాకర్ రామ్ రెడ్డి నాగేంద్రం యాదగిరి సదానందంలతో పాటు 50 మంది రైతులు తదితరులు పాల్గొన్నారు.



# వడదెబ్బతో మరణించిన వడ్డెర కార్మికుని ప్రభుత్వం ఆదుకోవాలి

## - జెడ్పిటిసి మేఘమాల సంతోష్ కుమార్

**కొల్చారం 11 మార్చి 2024 (వెలుతురు న్యూస్):**
వడదెబ్బతో మరణించిన వడ్డెర కార్మికుని అన్ని విధాలా ప్రభుత్వమే ఆదుకోవాలని కొల్చారం మండల జడ్పిటిసి ముత్యం గారు మేఘమాల సంతోష్ కుమార్ అన్నారు. వివరాలలోకి వెళితే

మెదక్ జిల్లా కొల్చారం మండలం వరిగుంతం గ్రామానికి చెందిన ద్యారంగుల ఎల్లయ్య ఈనెల 6న బుధవారం పగలు తన వృత్తి పని అయిన రాళ్లు కొడుతూ వడదెబ్బకు గురయ్యాడు. అతని పరిస్థితి గమనించిన తోటి కార్మికులు ఎల్లయ్యను మెదక్ ఏరియా హాస్పిటల్ కు తరలించారు. అక్కడ ఒక రోజు అబ్జర్వేషన్ లో ఉంచిన డాక్టర్లు పరిస్థితి విషమించడంతో గాంధీ ఆసుపత్రికి తరలించారు. గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు మరణించారు. కుటుంబ యజమాని మరణించడంతో అతని కుటుంబమంతా శోకసంద్రంలో మునిగిపోయారు. రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితిలో కష్టం చేసి కుటుంబాన్ని పోషించే పెద్దదిక్కును కోల్పోవడంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. బాధితునికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కూతుర్లు, భార్య ఉన్నారు. కాగా విషయం తెలుసుకున్న స్థానిక జడ్పిటిసి ముత్యం మేఘమాల సంతోష్ కుమార్ తన వంతుగా ఆర్థిక సహాయం అందించారు.

అలాగే వడ్డెర ఆత్మగౌరవ భవన సముదాయ ట్రస్ట్ చైర్మన్ జరుపటి సత్యనారాయణ రాజు, తెలంగాణ వడ్డెర సంఘం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఆయిల్ మల్లు శివరాత్రి లు కూడా తమ వంతుగా ఆర్థిక సహాయం అందజేశారు.

# వడదెబ్బతో మరణించిన వడ్డెర కార్మికుని ప్రభుత్వం ఆదుకోవాలి

## - జెడ్పిటిసి మేఘమాల సంతోష్ కుమార్

**కొల్చారం 11 మార్చి 2024 (వెలుతురు న్యూస్):**



వడదెబ్బతో మరణించిన వడ్డెర కార్మికుని అన్ని విధాలా ప్రభుత్వమే ఆదుకోవాలని కొల్చారం మండల జడ్పిటిసి ముత్యం గారు మేఘమాల సంతోష్ కుమార్ అన్నారు. వివరాలలోకి వెళితే... మెదక్ జిల్లా కొల్చారం మండలం వరిగుంతం గ్రామానికి చెందిన ద్యారంగుల ఎల్లయ్య ఈనెల 6న బుధవారం పగలు తన వృత్తి పని అయిన రాళ్లు కొడుతూ వడదెబ్బకు గురయ్యాడు. అతని పరిస్థితి గమనించిన తోటి కార్మికులు ఎల్లయ్యను మెదక్ ఏరియా హాస్పిటల్ కు తరలించారు. అక్కడ ఒక రోజు అబ్జర్వేషన్ లో ఉంచిన డాక్టర్లు పరిస్థితి విషమించడంతో గాంధీ ఆసుపత్రికి తరలించారు. గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు మరణించారు. కుటుంబ యజమాని మరణించడంతో అతని కుటుంబమంతా శోకసంద్రంలో మునిగిపోయారు. రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితిలో కష్టం చేసి కుటుంబాన్ని పోషించే పెద్దదిక్కును కోల్పోవడంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. బాధితునికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కూతుర్లు, భార్య ఉన్నారు. కాగా విషయం తెలుసుకున్న స్థానిక జడ్పిటిసి ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్ తన వంతుగా ఆర్థిక సహాయం అందించారు. అలాగే వడ్డెర ఆత్మగౌరవ భవన సముదాయ ట్రస్ట్ చైర్మన్ జరుపటి సత్యనారాయణ రాజు, తెలంగాణ వడ్డెర సంఘం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఆయిల్ మల్లు శివరాత్రి లు కూడా తమ వంతుగా ఆర్థిక సహాయం అందజేశారు.

# భట్టిని కింద కూర్చోబెట్టారు

## దళితజాతికి తీరని అవమానం

## మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ విమర్శలు

**హైదరాబాద్,మార్చి11(వెలుతురు):**
యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి సాక్షిగా డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు అవమానం జరిగిందని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ... రెడ్డి నాయకుల దగ్గర ఒక ఎస్సీ బిడ్డను క్రింద కూర్చోబెట్టారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి సతీమణినిపైన కూర్చోబెట్టి బీసీ బిడ్డ అయిన కొండా సురేఖను కింద కూర్చోబెట్టారన్నారు. దేవుడి దగ్గరే ఇంత అవమానం జరిగితే దళిత జాతి ఎక్కడ చెప్పుకోవాలి?... ఎవరికి చెప్పుకోవాలని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడైనా భట్టి విక్రమార్కనే అవమానించారన్నారు.

4 యేండ్ల స్వాతంత్ర భారతంలో దళితులకు కాంగ్రెస్ పార్టీలో అవమానం జరుగుతుందన్నారు. యావత్ దళిత జాతిని ఈరోజు అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి భట్టి విక్రమార్క ఫోటో పక్కన పెడుతున్నారని.... ప్రభుత్వ యాడ్స్‌లో డిప్యూటీ సీఎం ఫోటోను పక్కన పెట్టారన్నారు. జరిగిన ఘటనపై నయా దేశ్ ముఖ్ సీఎం రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. విసూనురి రామచంద్ర రెడ్డి లాంటి వాడు రేవంత్ రెడ్డి అని... భట్టి విక్రమార్కకు జరిగిన అవమానంపై కాంగ్రెస్ పార్టీ హైకామండ్ స్పందించాలన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటన జరగకుండా చూడాలని బాల్క సుమన్ డిమాండ్ చేశారు.

# డీఆర్‌డీవో శాస్త్రవేత్తలను అభినందించిన మోడీ

**న్యూఢిల్లీ,మార్చ్11(వెలుతురు):**
డీఆర్‌డీవో రూపొందించిన మిషన్ దివ్యాస్త్ర విజయవంతమైంది. మిషన్ దివ్యాస్త్ర పేరుతో అగ్ని-5 క్షిపణిని విజయవంతంగా ప్రయోగించింది. ఏకకాలంలో బహుళ లక్ష్యాలను ఇది ఛేదించింది. ఈ ప్రయోగం విజయవంతం కావడంతో శాస్త్రవేత్తలను ప్రధాని మోడీ 'ఎక్స్' ట్విటర్ వేదికగా అభినందించారు. ఎంఐఆర్‌వీ సాంకేతికతతో అగ్ని-5 క్షిపణి రూపొందించారు. మిషన్ దివ్యాస్త్ర పేరుతో డీఆర్‌డీవో అగ్ని-5 క్షిపణిని ప్రయోగించారు. దేశీయంగానే ఎంఐఆర్‌వీ సాంకేతికతతో ఈ క్షిపణిని డీఆర్‌డీవో అభివృద్ధి చేసింది. మల్టీపుల్ ఇండిపెండెంట్లీ టార్గెటబుల్ రీ-ఎంట్రీ వెహికల్ సాంకేతికతతో దేశీయంగా దీనిని అభివృద్ధి చేశారు. ఈ ప్రయోగం విజయవంతంగా సక్సెస్ అయింది. దీంతో డీఆర్‌డీవో శాస్త్రవేత్తలను అభినందిస్తూ ప్రధాని మోడీ ట్వీట్ చేశారు ఈ ప్రయోగం విజయవంతం కావడంతో చైనాకు భారత్ ఒక బలమైన సందేశాన్ని పంపించింది.

ఈ ప్రయోగంతో భారతదేశ రక్షణ సామర్థ్యాల్లో ఈ విజయం గణనీయమైన పురోగతిగా ప్రశంసింపబడుతోంది. అగ్ని-5 క్షిపణిని విజయవంతంగా ప్రయోగించి పరీక్షించినందుకు దీనికి దివ్యాస్త్ర అని పేరు పెట్టారు. MIRV సాంకేతికతతో ఒకే క్షిపణి బహుళ వార్‌హెడ్‌లను మోసుకెళ్లడానికి అనుమతించింది. ఇందులో ప్రతి ఒక్కటి స్వతంత్రంగా వివిధ శత్రు స్థానాలను లక్ష్యంగా చేసుకోగల సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. ఇది భారతదేశ వ్యూహాత్మక రక్షణ ఆయుధాగారంలో కీలకమైన ఆస్తిగా ఉండనుంది. అంతేకాకుండా MIRV సాంకేతికతతో కూడిన అగ్ని-5 దేశం యొక్క నిరోధక సామర్థ్యాలను మెరుగుపరుస్తుంది. అంతేకాకుండా సంభావ్య ముప్పుల నుంచి మరింత శక్తివంతమైన.. బహుముఖ రక్షణను అందిస్తుంది.





# ప్రజా పాలన దరఖాస్తుల డేటా ఎంట్రీలో అధికారుల నిర్లక్ష్యం...

## - ఒకవైపు మండుతున్న ఎండ

## మరోవైపు అధికారుల నిర్లక్ష్యం

## ప్రజలు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు

**నంగునూర్ మండలం, వెలుతురు మార్చ్11:**
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆరు గ్యారంటీల పథకంలో భాగంగా ప్రజా పాలనలో సేకరించిన దరఖాస్తులు అధికారుల నిర్లక్ష్యం మూలంగా సరిగా డేటా ఎంట్రీ చేయకపోవడంతో సామాన్య ప్రజలమైన మేము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నామన్నారు. దీనిపై ప్రభుత్వం పథకాలు అమలు కానీ లబ్ధిదారులు మరోసారి దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పాడంతో సోమవారం నంగునూరు ఎంపీడీవో కార్యాలయం ముందు వందల మంది క్యూలో నిల్చుని ఎండలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని గ్రామాల్లో కొందరికి పథకాలు అమలు కావడంతో పథకాలు రానీ నిరుపేదలు అయోమయానికి గురై ఎంపీడీవో ఆఫీస్ చుట్టూ ప్రదక్షిణలు చేస్తు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కరెంటు బిల్లు పక్కింటి వారికి జీరో బిల్లు వచ్చినప్పటికీ తమకు ఎందుకు రాలేదని ఆవేదన గురవుతున్నారు. గ్యాస్ బిల్లు సైతం గ్రామాల్లో కొంతమందికి వచ్చాయని మాకెందుకు రాదని మేము నిరుపేదలమేనని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిరుపేదలైన లబ్ధిదారుల డేటా ఎంట్రీని సరిగా చేసి ప్రభుత్వ పథకాలు అమలు అయ్యేలా చూడాలని ఆయా గ్రామాల నిరుపేదలు కోరుతున్నారు. ఆరు గ్యారంటీలు అందరికి అమలయ్యేలా చూడాలి కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలతో హామీ ఇచ్చి సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందని లబ్ధిదారుల ఎంట్రీలో అలసత్వం ఎందుకని నంగునూరు మండలం రాజగోపాల్ పేట గ్రామానికి చెందిన పరమాండ్ల మల్లేశం ఆరోపించాడు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు గ్రామానికి వచ్చి లబ్ధిదారుల ఎంట్రీని చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆఫీస్ చుట్టూ నిరుపేదలను తిప్పుకోవడం సమంజసం కాదని ఆరోపించారు.

# సంస్థాన్ నారాయణపురం ఎంపీడీఓ కార్యాలయంలో గృహజ్యోతి పథకం దరఖాస్తుల స్వీకరణలో జరుగుతున్న జాప్యాన్ని పరిశీలించిన బిజెపి మండల శాఖ అధ్యక్షుడు సుర్వి రాజు గౌడ్

**సంస్థాన్ నారాయణపురం వెలుతురు మార్చి 11:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఒకటైన గృహ జ్యోతి పథకంలో అర్హులైన పేదలందరికీ ఇవ్వకుండా నూటికి 25% శాతం మాత్రమే వెరిఫికేషన్ చేసి మిగతా లబ్ధిదారులందరికి కరెంటు బిల్లులు రావడం జరిగింది అదేమిటని ప్రజలు గ్రామ పంచాయతీ అధికారులను అడగగా వారు మీరు వెళ్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తులు ఇవ్వాలని చెప్పడంతో గత మూడు నాలుగు రోజులుగా ప్రజలు ఎంపీడీవో కార్యాలయం వద్ద దరఖాస్తులు చేత పట్టుకొని పడి గాపులు కాస్తున్నారనే విషయాన్ని తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ నాయకులు ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించి అసలు సమస్య ఏమిటి అని అధికారులను నిలదీయడంతో మాకు మండల వ్యాప్తంగా ఒకటే లాగిన్ ఇచ్చారని తద్వారా కేవలం రోజుకు 20 నుండి 30 అప్లికేషన్లను మాత్రమే స్వీకరిస్తున్నామని తెలిపారు కానీ రోజుకు మూడు నాలుగు వందల మంది దరఖాస్తుదారులు వస్తూ ఉండడంతో ఇబ్బందులు పడుతున్నారని ఈ దరఖాస్తుల స్వీకరణను గ్రామపంచాయతీ సెక్రటరీలకు ఇవ్వాలని, లేనిచో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన చెపడతామని హెచ్చరించడంతో ఎంపీడీవో గారు వెంటనే స్పందించి రేపటినుండి నాలుగు లాగిన్లతో నాలుగు కౌంటర్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో.. బీజేపీ నాయకులు ఎంపీడీఓ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ నాగరాజు గారికి వినతి పత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు వంగరి రఘు, నందగిరి జగత్ కుమార్, బూత్ అధ్యక్షులు సంపతి సుధాకర్ రెడ్డి,



ఏలే అశోక్,వంటల గణేష్, బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ రాపర్తి ప్రదీప్ గౌడ్, బీజేవైఎం నాయకులు ఉప్కాగుల గిరి, కోగూరి శ్రవణ్,గూడూరి మంజునాథ్ రెడ్డి, సుర్వి జంగయ్య, రాపర్తి నవనీత్, మద్ది అజయ్ తదితరులు పాల్గొన్నారు.






# న్యూ బోయగూడాలో మిడ్వైఫరీ ఎడ్యుకేటర్స్‌కి శిక్షణ కేంద్రం

**హైదరాబాద్ వెలుతురు మార్చి 11:**
రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర రాజనర్సింహ సికింద్రాబాద్ లోని న్యూ బోయగూడాలో హెల్త్ మెడికల్ & ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో 1 కోటి 50 లక్షల రూపాయలతో ఆధునికరించిన భవనంలో నేషనల్ మిడ్వైఫరీ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ప్రారంభించారు. ఈ శిక్షణ కేంద్రంలో మన రాష్ట్రం నించే కాకుండా ఇతర రాష్ట్రం నించి వచ్చే మిడ్వైఫరీ ఎడ్యుకేటర్స్‌కి కూడా ఇక్కడ శిక్షణ ఇస్తారు. ఈ సందర్భంగా ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్లో ఏర్పాటు చేసిన అన్ని విభాగాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ... మిడ్వైఫరీ శిక్షణ తీసుకున్న సిబ్బంది ప్రసూతి మరణాలను, నవజాత శిశువుల మరణాలను తగ్గించేందుకు కృషి చేస్తారని మంత్రి వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాలలో మహిళలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సంరక్షణ సవాళ్ళను, సిజేరియన్ ప్రసవాల నివారణకు మిడ్వైఫరీ శిక్షణ తీసుకున్న సిబ్బంది కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు.

తల్లికి ప్రసవ అనుభవం ఇవ్వడంలో Midwifery శిక్షణ పొందిన సిబ్బంది పాత్ర ఎంతో ఉందన్నారు. దేశంలోనే మిడ్వైఫరీ ట్రైనింగ్ లో తెలంగాణ రాష్ట్రం అగ్రభాగంగా నిలిచిందన్నారు. రాష్ట్రంలో మరిన్ని మిడ్ వైఫరీ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ లను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని మంత్రి వెల్లడించారు. మిడ్ వైఫరీ లో 18 నెలల నర్స్ ప్రాక్టీషనర్ కోర్సు పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్లను మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రధానం చేశారు. రాష్ట్రంలో నర్సింగ్ డైరెక్టరెట్ ఏర్పాటుకు సీఎం రేవంత్ రెడ్డి గారితో చర్చిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ ఆర్ వి కర్నన్, డైరెక్టర్ అఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డా. రవీంద్ర నాయక్, , డైరెక్ట రేట్ అఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ వాణి, తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, మాతా ఆరోగ్య మరియు పోషణ విభాగం జాయింట్ డైరెక్టర్ డా. పద్మజ, నర్సింగ్ కౌన్సిల్ రిజిస్ట్రార్ డా. విద్యావతి, డిప్యూటీ డైరెక్టర్ నర్సింగ్ ప్రొఫెసర్ విద్యుల్లత, యూనిసెఫ్ హైదరాబాద్ ఫీల్డ్ ఆఫీస్ చీఫ్ డా. జెలాలెం టఫెస్సా, ఫెర్నాండెజ్ ఫౌండేషన్ నించి డా. ఎవిట ఫెర్నాండెజ్ పాల్గొన్నారు.

# ఉత్తర్ ప్రదేశ్‌లో ఘోర బస్సు ప్రమాదం

## బస్సుపై తెగి పడిన హైటెన్షన్ వైరు

## పలువురు ప్రయాణికులు సజీవ దహనం

**గాజీపూర్,మార్చి11(వెలుతురు):** ఉత్తర్ ప్రదేశ్ లో ఘోర బస్సు ప్రమాదం జరిగింది. గాజీపూర్ జిల్లాల్లో బస్సుపై హైటెన్షన్ కరెంట్ వైరు తెగి పడింది. దీంతో ఒక్కసారిగా బస్సులో మంటలు చెలరేగాయి. ఈ బస్సు 35 మంది పెళ్లి బృందంతో వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో కొంత సజీవ దహనమయ్యారు. ఈ విషయాన్ని గాజీపూర్ జిల్లా ప్రభుత్వ అధికారులు ప్రకటించారు. బస్సులో మంటల చెలరేగగానే స్థానికులు స్పందించారు.

వెంటనే బస్సు వద్దకు చేరుకున్నారు. మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించారు. ఈ ప్రమాద సమాచారం తెలియగానే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని మంటలు ఆర్పేందుకు ప్రయత్నించారు. కానీ అప్పటికే బస్సు దగ్ధమైంది.ప్రమాద సమయంలో అగ్నికీలలు భారీగా ఎగిసిపడ్డాయి. దీంతో నిమిషాల వ్యవధిలోనే బస్సు పూర్తిగా దగ్ధమైంది. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు ఆరుగురి మృతదేహాలను బయటకు తీశారు. గాయపడిన వారిని స్థానిక ఆస్పత్రులకు తరలించారు. క్షతగాత్రుల్లో కొంతమంది పరిస్థితి విషయంగా ఉందని తెలుస్తోంది. ఈ బస్సు ప్రమాదంతో పెళ్లింట విషాదం నెలకొంది.



ఆరోగ్యంగా ఉండాలంటే...

# స్నాక్స్‌గా బాదం..

- ❖ భోజనానికి, భోజనానికి మధ్య స్నాక్స్‌గా బాదం గింజలు తింటే బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు మీ సొంతం అవుతాయి. శరీరానికి అవసరమైన పోషకాలు అందడంతోపాటు కొవ్వు తగ్గుతుంది. షుగర్ నియంత్రణలో ఉంటుంది.
- ❖ భోజనానికి, భోజనానికి మధ్య స్నాక్స్‌గా బాదం గింజలు తింటే బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు మీ సొంతం అవుతాయి.
- ❖ శరీరానికి అవసరమైన పోషకాలు అందడంతోపాటు కొవ్వు తగ్గుతుంది.
- ❖ షుగర్ నియంత్రణలో ఉంటుంది.
- ❖ బాదం ఆరోగ్యానికి మేలు చేస్తుందనే సంగతి తెలిసిందే. రోజూ క్రమం తప్పకుండా బాదం గింజలు తినడం వల్ల బోలెడు ఆరోగ్య ప్రయోజనాలను సొంతం చేసుకోవచ్చు. వీటిలో ఆరోగ్యకరమైన కొవ్వులు, యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. స్నాక్స్‌గా వీటిని తీసుకోవడం బెస్ట్ ఛాయిస్ అని న్యూట్రిషియనిస్టులు చెబుతున్నారు. వీటిలో విటమిన్‌ఇ, కాల్షియం, శరీరానికి మేలు చేసే కొవ్వులు, పీచు పదార్థాలు, రైబోఫ్లోవిన్, మాంగనీస్, కాపర్ కూడా ఎక్కువ మోతాదులో ఉంటాయి.
- ❖ రోజూ గుప్పెడు (దాదాపు 23) బాదం గింజలను స్నాక్స్‌గా తీసుకుంటే.. 161 కెలోరీల శక్తి శరీరానికి అందుతుంది. 2.5 గ్రాముల కార్బోహైడ్రేట్స్ అందు



తాయి. వీటిలో మోనోశాచ్యురేటెడ్ ఫ్యాట్స్, ఫైబర్, ప్రొటీన్లు, ముఖ్య పోషకాలు ఉంటాయి.
- ❖ బాదం గింజలు యాంటీ ఆక్సిడెంట్లు. కణాలు దెబ్బతినకుండా ఇవి కాపాడతాయి. కణాలు దెబ్బతినడం ద్వారా త్వరగా వృద్ధాప్యం దరి చేరడంతోపాటు జబ్బుల బారిన పడతారు. స్మోకింగ్ చేసేవారు బాదం గింజలు తింటే ఆక్సిడేటివ్ స్ట్రెస్ తగ్గుతుంది.
- ❖ బాదంలో విటమిన్‌ఇ అధిక మోతాదులో ఉంటుంది. గుండె జబ్బులు, కేన్సర్, అల్జీమర్స్ ముప్పు తగ్గడానికి.. విటమిన్‌ఇ ఎక్కువగా తీసుకోవడానికి మధ్య సంబంధం ఉందని పరిశోధనల్లో తేలింది.

శాకాహారం తీసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలున్నాయి. కేన్సర్ లాంటి రోగాలకు దూరంగా ఉండటతోపాటు.. బీపీ, షుగర్ వ్యాధులను అదుపులో ఉంచుకోవచ్చు.

శాకాహారం ఆరోగ్యానికి ఎంతో మంచిది. మాంసంతో పోలిస్తే.. వెజిటేరియన్ ఫుడ్ త్వరగా జీర్ణం అవుతుంది. అదీగాక జీవ హింస పాపం అని మనం భావిస్తుంటాం. మాంసం వినియోగం పెరిగే కొద్దీ వనరుల వాడకం ఎక్కువవుతుంది. కాబట్టి చాలా మంది ఇప్పుడు వెజిటేరియన్లుగా మారిపోతున్నారు. విదేశాల్లోనూ యువత శాకాహారానికి ఓటేస్తున్నారు.

# వెజ్ ఫుడ్డే వెరీ గుడ్డు

## కేన్సర్‌కు చెక్.. బీపీ, షుగర్ కంట్రోల్‌లో!



### హృదయం పదిలం..

శాకాహారం వల్ల మీ గుండె పదిలంగా ఉంటుంది. హృదయ సంబంధ సమస్యలు దూరంగా ఉంటాయి. వెజిటేరియన్ ఫుడ్ బీపీని తగ్గిస్తుంది. హార్ట్ ఎటాక్ వచ్చే ముప్పును తగ్గిస్తుంది. బీన్స్, కూరగాయలు, పప్పులు, బటాణీలు తీసుకోవడం వల్ల శరీరానికి పొటాషియం, ఫైబర్, ఐరన్ సమృద్ధిగా అందుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి శాకాహారం బెస్ట్ ఆప్షన్. వయసు పెరిగే కొద్దీ వచ్చే అనారోగ్యం, జీర్ణ సంబంధ సమస్యలను తగ్గించడానికి వెజిటేరియన్ ఫుడ్ ఉపయోగపడుతుంది.

> కొందరికి మాంసాహారం అంటే తెగ ఇష్టం. ఇలాంటి వారికి ముక్కలేనిదే ముద్ద దిగదు. మరి కొందరికేమో శాకాహారమే ముద్దు. మాసం వాసనొస్తేనే వీరికి వాంతికొస్తుంది. ఇంతకూ మాంసాహారం మంచిదా? లేదంటే శాకాహారమా? అని చాలా మంది కన్ఫ్యూజ్ అవుతుంటారు. మాంసాహారంలో ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి నాన్ వెజ్ తప్పకుండా తీసుకోవాలని అనుకుంటారు.

### కేన్సర్‌కి చెక్..

మాంసాహారులతో పోలిస్తే శాకాహారుల్లో కేన్సర్ బారిన పడే ముప్పు 40 శాతం తక్కువట. శాకాహారంలో ఉండే ఫైబర్, విటమిన్లు, ఫైటోకెమికల్స్ కేన్సర్ రాకుండా అడ్డుకుంటాయి. వెజిటేరియన్లలో కేన్సర్ కణాలతో పోరాడేందుకు ప్రత్యేకంగా తెల్ల రక్త కణాలు ఉంటాయట.

### కండరాలకు మంచిది..

ఆరోగ్యంగా ఉండటానికి శరీరంలో మంచి బ్యాక్టీరియా ఉండటం అవసరమనే సంగతి తెలిసిందే. రోగనిరోధక వ్యవస్థ మెరుగ్గా పని చేయడానికి ఇది అవసరం. శాకాహారం కండరాల్లో ఉండే మంచి బ్యాక్టీరియాపై సానుకూల ప్రభావం చూపుతుంది. కూరగాయలు, ఆకుకూరలతోపాటు పెరుగు తినడం వల్ల ఉదర సంబంధ సమస్యలు దూరమవుతాయి. శాకాహారంతో చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది.

### డయాబెటిస్ కంట్రోల్‌లో..

ప్రపంచాన్ని భయపెడుతున్న సమస్య డయాబెటిస్. 40 ఏళ్లు దాటిన వారిలో ఎక్కువ మంది షుగర్ వ్యాధి బారిన పడుతున్నారు. రోజూ ఎక్సర్‌సైజ్ చేస్తూ.. తక్కువ ఫ్యాట్ ఉండే వెజిటేరియన్ డైట్ తీసుకోవడం వల్ల డయాబెటిస్‌ను నియంత్రించొచ్చు. ఒక్కోసారి డయాబెటిస్‌ను తగ్గించొచ్చు కూడా. కార్బోహైడ్రేట్లు, పీచు పదార్థాలు ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవడం వల్ల ఇన్సులిన్ ఉత్పత్తి మెరుగవుతుంది. శాకాహారంతో డయాబెటిస్ రోగులు గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించుకోవచ్చు. మాంసం తరచుగా తినే వారు టైప్2 డయాబెటిస్ బారిన పడే ముప్పు అధికం.

### మంచి మూడ్..

శాకాహారం తీసుకునే వారిలో మూడ్ బాగుంటుంది. మానసికంగా ఆరోగ్యంగా ఉంటారు. మాంసాహారంలో ఉండే అరాకిడోనిక్ యాసిడ్ మూడ్‌ను డిస్ట్రబ్ చేస్తుంది. మాంసం, చేపలు, గుడ్లను దూరం పెట్టడం వల్ల మూడ్ బాగుంటుందని బెనెడిక్టైన్ యూనివర్సిటీ పరిశోధనలో వెల్లడైంది.

### నో సైడ్ ఎఫెక్ట్స్:

శాకాహారం తీసుకోవడం వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. వెజ్ డైట్‌లో విటమిన్ బి12, విటమిన్ డి లోపిస్తుందని చాలా మంది భావిస్తుంటారు. పండ్లు, కూరగాయలు తీసుకోవడం వల్ల విటమిన్ బి12 లోపాన్ని నివారించొచ్చు.

బొప్పాయితో బరువు తగ్గండి..

# అందం పెంచుకోండి!

మన దగ్గర విరివిగా లభించే పండ్లలో బొప్పాయి ఒకటి. చౌకగా లభించే ఈ పండులో విటమిన్లు, ఖనిజ లవణాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పండ్లను రోజూ తినడం వల్ల బోలెడు ఆరోగ్య ప్రయోజనాలను సొంతం చేసుకోవచ్చు.

- మన దగ్గర విరివిగా లభించే పండ్లలో బొప్పాయి ఒకటి.
- చౌకగా లభించే ఈ పండులో విటమిన్లు, ఖనిజ లవణాలు పుష్కలంగా ఉంటాయి.
- ఈ పండ్లను రోజూ తినడం వల్ల బోలెడు ఆరోగ్య ప్రయోజనాలను సొంతం చేసుకోవచ్చు.



పల్లెటూళ్లలో దాదాపు ప్రతి ఇంట్లో బొప్పాయి చెట్లు ఉంటాయి. వీటి పండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇంగ్లిష్‌లో 'ఫ్రూట్ ఆఫ్ ఏంజెల్స్'గా పిలిచే బొప్పాయిలో శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. బొప్పాయిలో కెరోటిన్స్, ఫ్లేవనాయిడ్స్, విటమిన్ సి, విటమిన్ కె అధిక మోతాదులో ఉంటాయి. పీచు పదార్థం, మెగ్నీషియం కూడా విరివిగా లభిస్తాయి. బొప్పాయి వల్ల లభించే ప్రయోజనాలేంటో చూద్దాం..

### జీర్ణక్రియ మెరుగవుతుంది:

జీర్ణ సంబంధ సమస్యలు ఉన్నవారికి బొప్పాయి తినడం ప్రయోజనకరం. వీటిలో అల్సర్లను తగ్గించే గుణాలుంటాయి. ఇందులో ఉండే పపైన్ అనే ఎంజైమ్ జీర్ణశక్తిని పెంపొందిస్తుంది. మలబద్ధకాన్ని బొప్పాయి నివారిస్తుంది.

### బరువు తగ్గడం

బరువు తగ్గాలనుకుంటున్న వారికి బొప్పాయి మంచి ఆహారం. ఇందులో పీచుపదార్థాలు అధికంగా, కేలరీలు తక్కువగా ఉంటాయి. బొప్పాయి ఆకలిని నియంత్రిస్తుంది. ఎక్కువ సేపు కడుపు నిండిన భావన కలిగిస్తుంది. కాబట్టి త్వరగా బరువు తగ్గుతారు.

### మంటను తగ్గిస్తుంది

ఇందులోని పపైన్, కిమోపపైన్ ఎంజైమ్‌లు కడుపులో మంటను తగ్గిస్తాయి. గాయాలను కూడా త్వరగా మానేలా చేస్తాయి.

### రోగనిరోధక శక్తి పెరుగుతుంది:

రోగనిరోధక వ్యవస్థ సరిగా పని చేయడం కోసం విటమిన్‌ఎ, విటమిన్‌సి అవసరం. బొప్పాయిలో ఉండే ఈ విటమిన్లు ఇమ్యూనిటీని పెంచుతాయి. జలుబు, ఫ్లూ రాకుండా బొప్పాయి అడ్డుకుంటుంది.

### కంటి చూపు తగ్గకుండా..

రోజూ బొప్పాయి తినడం వల్ల కంటి చూపు తగ్గకుండా ఉంటుంది. ఇందులో ల్యూటిన్, జియాక్సాన్థిన్, క్రిప్టాక్సాన్థిన్ అనే ఫ్లేవనాయిడ్స్ ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ నుంచి సంరక్షిస్తాయి. ఫ్రీ రాడికల్స్ వల్ల త్వరగా వయసు మీద బడటంతోపాటు జబ్బుల బారిన పడే ప్రమాదం ఉంది.

### కేన్సర్‌తో పోరాడుతుంది..

పెద్ద పేగు, ప్రొస్టేట్ కేన్సర్లను తగ్గించే గుణం బొప్పాయికి ఉంది. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, ఫ్లేవనాయిడ్లు, ఫైటోన్యూట్రియెంట్స్ ఉండటమే దీనికి కారణం.

### చర్మానికి..

చర్మ సంరక్షణకు బొప్పాయి ఎంతో ఉత్తమం. దీన్ని చర్మానికి రాసుకుంటే.. పపైన్ అనే ఎంజైమ్ వల్ల శరీరం కాంతివంతం అవుతుంది. మొటిమలు తగ్గుముఖం పడతాయి. చర్మం ముడతలు పడకుండా ఉంటుంది.

ఆహార అలవాట్లతో

# డయాబెటిస్ ముప్పు..

భారతీయులను డయాబెటిస్ ముప్పు భయపెడుతోంది. 3040 ఏళ్ల వయస్కులు కూడా షుగర్ వ్యాధి బారిన పడుతున్నారు. కదలకుండా గంటల తరబడి కూర్చోవడం, ఒబేసిటీ, ఒత్తిడి, ఆహార అలవాట్లు, నిద్ర లేమి మొదలైనవి డయాబెటిస్ బారిన పడటానికి ప్రధాన కారణాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. నోయిడాలో ఉత్తర ప్రదేశ్ డయాబెటిస్ అసోసియేషన్ 17వ సదస్సు నిర్వహించారు. ఇందులో దేశ రాజధాని ప్రాంతం, ఉత్తర ప్రదేశ్ నుంచి 500 మందికిపైగా డాక్టర్లు పాల్గొన్నారు.

'గత కొన్నేళ్లుగా డయాబెటిస్ బారిన పడుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. భారత్ ప్రపంచ డయాబెటిస్ రాజధానిగా మారుతోంది' అని ఈ సదస్సు ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ అమిత్ గుప్తా తెలిపారు. కదలకుండా కూర్చోవడం, ఒత్తిడి పెరగడం, సరిగా నిద్రించకపోవడం, ఆహారం అలవాట్లు డయాబెటిస్‌కు దారి తీస్తున్నాయన్నారు.

శరీరం ఇన్సులిన్ స్థాయిలను నియంత్రణలో ఉంచలేకపోవడం వల్ల కణాలు దెబ్బతినడం, అవయవాలు విఫలమవడం లాంటి పరిస్థితి తలెత్తుతుందని డాక్టర్ ఆర్‌ఆర్ సింగ్, అమితేష్ అగర్వాల్ తెలిపారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం డయాబెటిస్ భారత్‌కు ఛాలెంజ్‌గా మారుతోంది. మనదేశంలో డయాబెటిస్ సోకిన వారిలో 8.7 శాతం మంది 2030 ఏళ్ల మధ్య వయస్కులే కావడం ఆందోళన కలిగిస్తోంది. పట్టణీకరణ, కూర్చొనే చేసే ఉద్యోగాలు, అనారోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, పొగాకు వాడకం, ఆయుర్దాయం పెరగడం లాంటివి డయాబెటిస్, ఇతర వ్యాధులు పెరగడానికి కారణం అవుతున్నాయని డబ్ల్యూహెచ్‌వో రిపోర్ట్ వెల్లడించింది.

# పబ్‌జీతో మానసిక సమస్యలు?

- పబ్‌జీ అంటే 'ప్లేయర్ అన్‌నోన్స్ బ్యాటిల్ గ్రౌండ్' (PubG) అని అర్థం. దక్షిణ కొరియాలోని ఓ గేమింగ్ సంస్థ ఈ మల్టీ ప్లేయర్ గేమింగ్ యాప్‌ను రూపొందించింది.
- ప్రపంచవ్యాప్తంగా 20 కోట్ల మంది ఈ ఆట ఆడుతున్నారని, ఇందులో సుమారు 4 కోట్ల మంది నిత్యం యాక్టివ్‌గా ఉంటున్నారని తెలిసింది.

> పిల్లలను, యువతను బానిసలుగా చేసుకుంటున్న మరో ఆట 'పబ్‌జీ'. ఈ గేమ్ ఆడుతున్న వ్యక్తులు.. ఇప్పుడు పిచ్చివాళ్లలా ప్రవర్తిస్తున్నారు. అంతేకాదు, డిస్టబ్ చేస్తే హత్యలూ చేస్తున్నారు. ఇంతకీ ఈ ఆట ఏమిటీ? దీన్ని ఎందుకు బ్యాన్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు?

మొన్నటి వరకు పోకేమాన్ అంటూ రోడ్డున పడ్డ యువత.. ఆ తర్వాత బ్లూవేల్‌కు బానిసలై ఆత్మహత్యలు చేసుకోవడం మొదలుపెట్టారు. నెమ్మదిగా దాని పీడ వదిలింది కదా అనుకుంటే.. మొమో సూసైడ్ ఛాలెంజ్ మరోసారి వణికించింది. తాజాగా 'పబ్‌జీ' అంటూ వచ్చిన మరో గేమ్.. యువతను బానిసలుగా చేసుకుంటోంది.

ఇటీవల ఈ గేమ్ ఆడొద్దని చెప్పినందుకు ఢిల్లీలో ఓ యువకుడు తన సోదరిని కత్తితో పొడిచి చంపాడంటూ వార్తలు వస్తున్న నేపథ్యంలో 'పబ్‌జీ' గేమ్‌పై సర్వత్రా చర్చ జరుగుతోంది. అంతేకాదు, ఈ గేమ్ తమ పిల్లలను బానిసలుగా చేసుకుంటుందంటూ పెద్దలు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంతకీ 'పబ్‌జీ' అంటే ఏమిటీ? దీనికి యువత ఎందుకు బానిసలవుతున్నారు. దీనివల్ల కలిగే ప్రమాదం ఏమిటీ?

### 'పబ్‌జీ' అంటే?:

పబ్‌జీ అంటే 'ప్లేయర్ అన్‌నోన్స్ బ్యాటిల్ గ్రౌండ్' (PubG) అని అర్థం. దక్షిణ కొరియాలోని ఓ గేమింగ్ సంస్థ ఈ మల్టీ ప్లేయర్ గేమింగ్ యాప్‌ను రూపొందించింది. ఈ గేమ్ ఆడాలంటే ముందుగా పబ్‌జీ యాప్‌ను మొబైల్‌లోకి డౌన్లోడ్ చేసుకోవాలి. డౌన్లోడ్ తర్వాత ఐడీ లభిస్తుంది. అయితే, ఈ ఆటను సింగిల్‌గా కాకుండా జట్టుగా ఆడితేనే మజా ఉంటుంది. దీంతో కొంతమంది టీమ్‌లుగా ఏర్పడి మరీ ఈ గేమ్ ఆడుతున్నారు. ఈ గేమ్ ఆడే వ్యక్తి.. ఆ ఆటలో సైనికులుగా మారిపోతారు. ఆ తర్వాత వందకు పైగా శత్రువులతో పోరాడాల్సి ఉంటుంది. ఒకసారి ఆట మొదలైందంటే.. యుద్ధంలో ఉన్నట్లే. అప్రమత్తంగా లేకపోతే శత్రువులు చంపేస్తారు. దీంతో ఈ ఆట ఆడేవారు పరిసరాలను మరిచిపోయి అందులో లీనమైపోతారు. ఈ ఆట పీసీ, ఎక్స్‌బాక్స్ వన్, ఐఓఎస్, ఆండ్రాయిడ్ ఫోన్లల్లో అందుబాటులో ఉంది.

ఈ ఆటలో లీనమైతే మళ్లీ బయటకు రావడం కష్టమే. పైగా గ్రూప్‌తో కలిసి ఆడినప్పుడు మరింత ఆసక్తికరంగా ఉంటుంది. ఈ ఆట ఆడేవారు తమని తాము సైనికులుగా భావిస్తారు. అందులో శత్రువుల నుంచి తప్పించుకోడానికి బంకర్లు కూడా ఉంటాయి. బాంబులు, గన్‌లు ఇలా రకరకాల ఆయుధాలు ఉంటాయి. యుద్ధంలో గాయపడితే చికిత్స కోసం మెడికల్ కిట్ కూడా ఉంటుంది. ఇది గ్రూప్ వాయిస్ గేమ్ కావడంతో ఆ ఆటలో యుద్ధం చేస్తుంది తామే అనే అనుభవం ఏర్పడుతుంది. బైకులు, కార్లు, బోట్లలో తిరుగుతూ దాడులు చేస్తారు. అలా ఆ నూరు మందిలో ప్రాణాలతో మిగిలే వారే విజేతలుగా నిలుస్తారు. ఈ ఆటలో ఒక్కసారి చనిపోతే గేమ్ పూర్తయినట్లే. అయితే, యుద్ధంలో ఎలాగైనా గెలవాలనే పట్టుదలతో చాలామంది పదే పదే ఈ ఆటను ఆడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా 20 కోట్ల మంది ఈ ఆట ఆడుతున్నారని, ఇందులో సుమారు 4 కోట్ల మంది నిత్యం యాక్టివ్‌గా ఉంటున్నారని తెలిసింది. ఇటీవల జమ్మూలో ఓ ఫిట్‌నెస్ ట్రైనర్ పబ్‌జీకి బానిసై పిచ్చివాడై పోయాడు. అతన్ని అతను గాయపరుచుకున్నాడు. దీంతో అక్కడి ప్రభుత్వం పబ్‌జీని నిషేదించింది.



## పిచ్చికి పరాకాష్ట ఈ ఆట!



### పబ్‌జీతో వస్తున్న సమస్యలేమిటీ?:

ఈ ఆట ఆడుతున్న సమయంలో వారు ఎవరినీ పట్టించుకోరు. గేమ్ నుంచి దృష్టి మరల్చితే శత్రువుల చంపేస్తారనే భయంతో పరిసరాలను మరిచిపోతున్నారు. ఆ సమయంలో ఎవరైనా ఫోన్ చేసినా, పిలిచినా పట్టించుకోరు. ఎవరైనా డిస్టబ్ చేస్తే అసహనం ప్రదర్శిస్తారు. కొంతమంది కోపంతో ఊగిపోతారు. ఈ ఆటకు బానిసలైన యువత నిద్రలేమి, కంటి సమస్యలతో బాధపడతున్నారని వైద్యులు చెబుతున్నారు. ఒకే చోట కూర్చొని ఉండటం వల్ల నరాల సంబంధిత వ్యాధులకు గురవ్వుతున్నారు. కోపం, చిరాకు, హింసాత్మక ప్రవర్తన అలవడుతోందని, చదువులో ఏకాగ్రత లోపిస్తోంది.


### ఇండియాకు పాకిన జాడ్యం:

ఈ ఆట ఇప్పుడు ఇండియాకూ పాకింది. రోజుకు 8 నుంచి 10 గంటలు ఆడడం వల్ల జీవితంలో అన్ని పనులను వదులుకునే స్థాయికి వస్తున్నారు. దీంతో కొన్ని రాష్ట్రాలు ఈ గేమ్‌పై నిషేదం విధించాయి. తాజాగా గుజరాత్ ప్రభుత్వం స్కూళ్లలో ఈ ఆటను నిషేదిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది. విద్యార్థులను స్కూళ్లకు స్మార్ట్ ఫోన్లు తీసుకెళ్లరాదని ఆదేశించింది. వెల్లూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (వీఐటీ) సైతం ఈ గేమ్‌పై నిషేదం విధించింది. మహారాష్ట్ర హైకోర్ట్ కూడా ఈ గేమ్‌ను నిషేదించింది. దేశవ్యాప్తంగా ఈ గేమ్‌పై నిషేదం విధించాలని, ఆ ఆట సర్వర్ లింక్‌లను తొలగించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## స్వర్ణ నారసింహుని

# తొలి బ్రహ్మోత్సవం

హరేకృష్ణ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్మితమై, కిందటి ఏడాది హైదరాబాద్‌లో ప్రారంభమైన స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి స్వర్ణ దేవాలయం వార్షికోత్సవాలు శుక్రవారం మొదలయ్యాయి. స్వర్ణ దేవాలయంలోని స్వామి వారికి అయిదురోజుల వార్షిక బ్రహ్మోత్సవాలతో పాటు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి మూడు రోజుల చతుర్దశ మహోత్సవాలను కూడా నిర్వహిస్తున్నారు. ఈ



ఉత్సవాల్లో భాగంగా హోమాలు, పల్లకి సేవలు, కల్యాణోత్సవం, నామ సంకీర్తన, భాగవతోపదేశం ఉంటాయి. సాంస్కృతిక కార్యక్రమాలనూ, ఆధ్యాత్మిక ప్రవచనాలనూ కూడా ఏర్పాటు చేశారు.

మే 17 నుంచి 19 వరకు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి చతుర్దశ మహోత్సవాలు

**ఎక్కడ?:** హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12లో

**ఇదీ విశిష్టత:** రాతిపై నిలిచిన ఆకృతిలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి స్వయంభువుగా ఇక్కడ వెలిశాడని పెద్దలు చెబుతారు. ఆలయంలో స్వామి వారి మూల విరాట్టు సుమారు 1300 ఏళ్ళ కిందటిదని భావిస్తున్నారు. కాగా, 400 ఏళ్ళ నుంచీ ఇక్కడ స్వామి భక్తులతో పూజలందుకుంటున్నారు. పంతొమ్మిదివందల తొంభై మూడు నుంచి దేవాదాయ శాఖ పరిధిలో, రెండువేల రెండు నుంచి యాదగిరిగుట్ట ఆలయ యాజమాన్యంలో ఉన్న ఈ ఆలయ పరిరక్షణ బాధ్యతలను హరేకృష్ణ మూవ్‌మెంట్ స్వీకరించింది. పురాతన ఆలయాన్ని రూ. పదిహేను కోట్ల రూపాయలతో పునరుద్ధరించి, స్వర్ణ దేవాలయంగా తీర్చిదిద్దింది.

## భక్తితో సమర్పించేదే

# భగవంతుడికి భోజనం

**పత్రం పుష్పం ఫలం తోయం యో మే భక్త్యా ప్రయచ్ఛతి**
**తదహం భక్త్యుపహృతం అశ్నామి ప్రయతాత్మనః**

"పత్రం కానీ, పుష్పం కానీ, ఫలమునుగానీ, జలమునుగానీ.. ఎవరైతే నాకు భక్తితో సమర్పిస్తారో వాటిని నేను ఆరగిస్తాను" అన్నాడు భగవంతుడు. భగవంతునికి మనం భక్తితో ఇచ్చేదే భోజనం. నిజానికి పత్రమైనా, పుష్పమైనా, ఫలమైనా, జలమైనా.. అన్నీ ఆయన ప్రకృతిద్వారా మనకి ప్రసాదించినవే కదా! ఆయన వస్తువులను ఆయనకే భోజ్య పదార్థ రూపంలో మనం ఇవ్వడమేమిటి? ఆయన స్వీకరించడం ఏమిటి? మనల్ని కృతార్థులను చేయడమేంటి? అంటే.. అది ఒక దివ్యమైన అనుభూతి అంతే. పైన పేర్కొనబడిన ఆకులు, పువ్వులు, పండ్లు, నీరు సర్వసామాన్యంగా సంవత్సరం పొడవునా లభించేవే. ఆయన ఇచ్చినవాటిని ఆయనకే సమర్పించడం అంటే మన కర్మ ఫలాన్ని త్యాగం చేయడమే.

భగవంతుడికి మనం సమర్పించేవాటిలో పత్రం (ఆకు) మనసుకు ప్రతీక. ఆకులాగే మనసు అల్లల్లాడుతూ ఉంటుంది. అటువంటి చపలమైన మనసుని స్థిరుడైన దేవునికి అర్పించడమే పత్రసమర్పణలో అంతరార్థం. భార రహితమైన ఆకుతో.. అతిసూక్ష్మంగా కనపడే తులసిదళంతో.. రుక్మిణి సాక్షాత్తు శ్రీకృష్ణ రూపంలోని భగవంతుడిని తూచలేదా. 'భక్తి భావ భారము' అనంతమని విశదపడలేదా. నీ 'ఆర్తియే' భగవంతుడి ఆకలిని తీర్చగలదు. ప్రేమ తత్వరూప భక్తుడికి 'ఇవ్వడమే' తెలుస్తుంది. ఏ విధమైన ఫలితాన్నీ ఆశించకుండా (ఫలాపేక్ష రహితం) ఉండడమే భగవత్ తత్వం. సమర్పించడంలో భక్తి శాతము అధికమై ఉండాలి. భక్తుని 'ముద్ర' అతని సౌశీల్యతయే కదా. 'అలా సమర్పించబడిన దానిని నేను ప్రేమతో స్వీకరించి ఆరగిస్తాను' అన్నాడు గీతాచార్యుడు. ధనమున్న వ్యక్తి ఆర్భాటంగా చేసిన భోజన పదార్థాలని భగవంతుడు స్వీకరించడు.



అట్టహాసంగా ఆహ్వానించిన దుర్యోధనుని ఆహ్వానాన్ని శ్రీ కృష్ణుడు మన్నించక సామాన్యుడైన విదురుని ఇంటికి వెళ్లి అతడు భక్తి ఆవేశంలో తబ్బిబ్బై పరధ్యానంగా ఇచ్చిన అరటి తొక్కలను ఆప్యాయంగా ఆనందంగా తృప్తిగా స్వీకరించలేదా? సుధాముని వద్ద అటుకులను లాక్కొని మరీ స్వీకరించలేదా? ద్రౌపది సమర్పించిన ఆకుకి అంటిన అన్నం మెతుకును ఆస్వాదించి అక్షయ పాత్రను ఇవ్వలేదా? శబరి తన్మయత్వంతో ఇచ్చిన ఎంగిలి ఫలములను తృప్తిగా స్వీకరించలేదా? 'ఇదే నా యావదాస్తి' అంటూ రంతిదేవుడు సమర్పించిన గుక్కెడు జలాన్ని స్వీకరించలేదా? భక్తి భావంతో భగవంతుడిని కట్టివేయగలంగానీ.. రత్నరాశులతో కాదని దీని అర్థం.

దేవుడు మన తృప్తి కోసం భుజిస్తున్నాడుగానీ ఆయనకు ఆకలి ఉంటుందా. భగవంతుడు 'దృష్ట్వా తృప్యతి' అన్నది మనమెరిగినదే. మనం సమర్పించినదానిని ఆ స్వామి అలా చూపులతోనే స్వీకరించి ఆఘ్రాణిస్తాడు. దానిని తన ప్రసాదంగా మారుస్తాడు. విద్యార్థి పద్య భాగాన్ని కంఠస్థం చేసిన తరువాత కూడా ఆ పాఠం, పాఠ్యాంశములో ఏ విధంగా మార్పు ఉండదో అదే విధంగా మనం సమర్పించిన భోజ్య పదార్థాలనైనా భగవంతుడు స్వీకరించాక పరిమాణంలో ఎలాంటి మార్పులూ ఉండవు. పైగా అది ప్రసాదంగా పరమోత్కృష్టంగా పరిణతి చెంది భక్తులకు కృతార్థత చేకూరుస్తుంది.

# దైవానుగ్రహం పొందాలంటే...

ఫ మహమ్మద్ వహీదుద్దీన్



**అత్యంత శుభప్రద మాసమైన రమజాన్‌కు అనేక విశిష్టతలు ఉన్నాయి. పవిత్ర అంతిమ దివ్య ఖుర్‌ఆన్, జకాత్ దానాలు అవతరించినదీ, రోజా వ్రతాన్ని ముస్లింలకు విధిగా నిర్ణయించినదీ, వెయ్యి మాసాల కన్నా విలువైన రాత్రి లైలతుల్ ఖద్ర్‌ను కలిగి ఉన్నదీ, ఫిత్రా ఆదేశాలు అమలులోకి వచ్చినదీ, తరావీహ్ నమాజులు ఆచరించేదీ ఈ నెలలోనే. పవిత్రమైన ఈ మాసంలో ఎవరు ధర్మనిష్టతో, ఆత్మ పరిశీలనతో, పరలోక ప్రతిఫలాపేక్షతో రమజాన్ రోజాలు పాటిస్తారో, వారు గతంలో చేసిన పాపాలను అల్లాహ్ మన్నిస్తాడు.**

### సహనం, నిగ్రహం పాటించాలి

రమజాన్ మాసం సహనాన్నీ, నిగ్రహాన్నీ పాటించవలసిన నెల. సహనానికి ప్రతిఫలం స్వర్గం. సమాజంలోని ఉపేక్షితుల పట్ల, బాధితుల పట్ల సానుభూతిని చూపించాలి. ఆరాధనలు, ఉపవాసాలు, గ్రంథ పారాయణలు మనిషి ఆంతర్యంలో పరివర్తన తెస్తాయి. మనిషి ఆలోచించే తీరు మారుతుంది. ఉన్నత ప్రమాణాలు అలవడతాయి. ఫలితంగా మనిషి ప్రవర్తనలో నైతికత, మంచితనం, ప్రశాంతత, నిష్ఠ, సదాచారం చోటు చేసుకుంటాయి. మానవాళి సర్వతోముఖాభివృద్ధికి, ఆధ్యాత్మికతకూ రమజాన్ మాసం దారి చూపిస్తుంది.

### ఖుర్‌ఆన్ అవతరణ

విశ్వప్రభువు సందేశమైన దివ్య ఖుర్‌ఆన్‌ను మానవాళికి ఈ మాసం అందించింది. ఖుర్‌ఆన్ అవతరణ సాధారణ విషయం కాదు. అజ్ఞానాంధకారంలో మగ్గుతున్న ఆనాటి అరబ్బులను విజ్ఞాన పథంలోకి మార్చి, వారిని విద్యాపోషకులుగా, క్రమశిక్షణ దురంధరులుగా, సంస్కారవంతులుగా చేసింది. బాధితుల కోసం, అణగారిన వారికోసం పోరాడేలా మనుషుల్ని తీర్చిదిద్దింది. అవసరార్థుల కోసం ప్రేరణాత్మకమైన, విప్లవాత్మకమైన జీవన విధానాన్నీ, నిరాడంబరమైన నైతిక జీవితాన్నీ ప్రపంచానికి అందించింది.

'సదఖా' అంటే దాన ధర్మాలు: "విశ్వసించిన ప్రజలారా! మీరు సంపాదించిన ధనంలో, మేము మీకొరకు నేల నుండి ఉత్పత్తి చేసిన దానిలో మేలైన భాగాన్ని దైవమార్గంలో ఖర్చు పెట్టండి. (పవిత్ర అంతిమ దివ్య ఖుర్‌ఆన్ 2.:267)

"అల్లాహ్ ప్రజలపై సదఖాను విధించాడు. అది ధనికుల నుంచి వసూలు చేసి, నిరుపేదలకు తిరిగి అందజేయడం జరుగుతుంది" అని అంతిమ దైవప్రవక్త ప్రబోధించారు.

### తరావీహ్ నమాజ్:

రమజాన్ నెలలో తరావీహ్ నమాజ్ పుణ్యం రీత్యా ఎంతో ఘనమైనది. దాన్ని నెరవేర్చాల్సిందిగా హదీసుల్లో తాఖీదు చేయడం జరిగింది. అప్పట్లో అది కేవలం నఫిల్ నమాజు మాత్రమే. దాన్నే 'రమజాన్ నమాజు'గా పేర్కొన్నారు. తరువాత కాలంలో అది 'తరావీహ్ నమాజు'గా నామాంతరం చెందింది. 'తరావీహ్' అనేది 'తర్వీహా' అనే పదానికి బహువచనం. దానికి 'విశ్రాంతి', 'విరామం' అని అర్థం. మహా ప్రవక్త అనుచరులు ఆయన సంప్రదాయానుసారం చాలాసేపు నిలబడి నమాజు చేసేవారు. నాలుగు రకాతులు చేశాక, కాసేపు విశ్రాంతి తీసుకొనేవారు.

### లైలతుల్ ఖద్ర్:

'లైలతుల్ ఖద్ర్' అంటే 'సౌభాగ్యాల, దౌర్భాగ్యాల నిర్ణయం జరిగే రాత్రి' లేదా 'అదృష్టాలను మెరుగుపరిచే లేదా వాటిని చెరిపివేసే రాత్రి' అని అర్థం. రమజాన్ చివరి పది రాత్రులలోని బేసి రాత్రులు 21, 23, 25, 27, 29 రాత్రులను 'లలైతుల్ ఖద్ర్'గా పాటిస్తారు.

### ఏతెకాఫ్:

రమజాన్ మాసంలోని చివరి పదిరోజులు ఒక నిర్ణీత సమయంలో దైనందిన కార్యక్రమాలన్నిటికీ దూరమై, ఉపవాసంతో మస్జిద్‌లోనే ఉండి, తన హృదయాన్నీ, ఆత్మనూ కలిపి ఏకాగ్రతలో



మునిగిపోవడమే 'ఏతెకాఫ్'. దైవ ప్రవక్త ఈ మాసంలోని చివరి పదిరోజులూ ఏతెకాఫ్ చేసేవారు.

### 'తఖ్వా' (దైవభీతి) అంటే ఏమిటి?

పవిత్ర రమజాన్ మాసం వచ్చిందంటే విశ్వాసి హృదయం నిష్ఠతో, తఖ్వా (దైవభక్తి)తో నిండిపోతుంది. దైవ ప్రవక్త తన ఛాతీ వైపు చూపుతూ మూడుసార్లు "అత్తక్వా హాహునా" అని అన్నారు. అంటే అది హృదయంలో ఉంటుందని అర్థం.

**ఉపవాస విధి:** ఉపవాసాన్ని అరబ్ భాషలో 'సౌమ్' అంటారు. 'ఆగిపోవడం', 'నియంత్రించుకోవడం' అని ఆ పదానికి అర్థం. ఈ నెలలో ఆహార పదార్థాలకు కొంచెం దూరంగా ఉండడమే కాదు, తమను తాము చెడు నుంచీ దూరంగా ఉంచుకోవాలి.

**సహరీ అంటే...:** రాత్రి నలుపురేఖల నుంచి ఉషోదయపు ధవళ రేఖలు ప్రస్ఫుటం అయ్యే వరకూ ఏదైనా తినవచ్చు, తాగవచ్చు. తరువాత వీటన్నిటినీ త్యజించి, చీకటి పడే వరకూ ఉపవాసాన్ని కొనసాగించి, పూర్తి చేయాలి. ఆ ఉపవాస ప్రారంభ సమయాన్ని 'సహరీ' అంటారు.

**ఇఫ్తార్ అంటే...:** సూర్యుడు అస్తమించిన తరువాత ఉపవాసాన్ని విరమించడాన్ని 'ఇఫ్తార్' అంటారు. సూర్యుడు అస్తమించినట్టు తెలిస్తే, ఉపవాసాన్ని వెంటనే విరమించాలి. అనవసరంగా ఆలస్యం చెయ్యడం ధర్మ సమ్మతం కాదు.

**ఫిత్రా... నిరుపేదల హక్కు:** ఫిత్రా దానం పేదల పాలిట పెన్నిధి. వారు పండగ పూట పస్తులు ఉండకుండా, అందరితో పాటు వారు కూడా సంతోషంగా గడపడం కోసం దైవం దీన్ని విధిగా చేశాడు. ఫిత్రా దానం వల్ల మూడు ప్రయోజనాలు కలుగుతాయి. మొదటిది విశ్వాసి ఫిత్రా చెల్లించి, తన ఆనందాన్ని ప్రటిస్తూ, అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలుపుకొంటాడు. రెండవది: ఉపవాస స్థితిలో జరిగిన పొరపాట్లు ఫిత్రా చెల్లించడం వల్ల దూరం అవుతాయి. మూడవది: ఇది నిరుపేదల ఇళ్ళలో సంతోషాన్నీ, ఆనందాన్నీ నింపుతుంది. వారు సంతోషంగా పండగ జరుపుకోవడానికి ఉపయోగపడుతుంది.

**అసమానతలను తొలగించే సాధనం జకాత్:** 'జకాత్ అనే' మాట 'జక' నుంచి వచ్చింది. 'జక' అంటే 'పెరగడం', 'ఎదగడం', 'వృద్ధి చెందడం', 'వ్యాపించడం' అనే అర్థాలు ఉన్నాయి. ఇస్లాంలోని అయిదు మూల స్తంభాలలో జకాత్ ఒకటి. 'జకాత్' అంటే ప్రతి ధనవంతుడు తన ధనంలోంచి కొంత భాగాన్ని అవసరమైన వారికి ఇవ్వడం. నిర్ణీత సమయంలో, నిర్ణీత మొత్తంలోంచి, నిర్ణీత ప్రజలకు ఇచ్చే ధనమే జకాత్.

# క్షమించమని కోరదాం!

**యేసు ప్రతిపాదించిన, బోధించిన క్షమ, ప్రేమ సిద్ధాంతం 'సూక్ష్మ స్థాయిలో వ్యక్తిని, అతని ద్వారా మరో వ్యక్తిని!' అన్న అత్యంత ఆచరణాత్మక విధానంలో క్షేత్ర స్థాయి నుండే ఉద్యమంగా నిర్మితమయింది. అది మొత్తం సమాజమంతా వ్యాపించాలన్నదే యేసు ప్రభువు ఆత్మీయ వ్యూహం.**

**ఒకవైపు యేసుప్రభువు ఆత్మసమర్పణ చేసుకొని, సర్వలోక పాప పరిహారార్థం మొదలెట్టిన క్షమా ఉద్యమంలోకి... ఆయనకు కుడివైపున శిలువ వేసిన ఒక గజదొంగ ప్రభువును వేడుకొని, మొదటి సభ్యుడుగా చేరిపోయి, పరలోక ప్రవేశార్హతను పొందాడు. ప్రభువుకు అత్యంత సన్నిహితుడు, ఆయన శిష్యుడు అయినా, పశ్చాత్తాపం పొంది ఆ ఉద్యమంలో చేరే అవకాశం ఉన్నా దాన్ని వాడుకోలేకపోయిన అభాగ్యుడయ్యాడు యూదా. పశ్చాత్తాపంతో మళ్ళీ యూదుల వద్దకు పరుగెత్తే బదులు శిలువలో ఉన్న యేసు వద్దకు పరుగెత్తుకొని వచ్చి ఉంటే యూదాకు కూడా క్షమాపణ, పరలోక భాగ్యం తప్పక దొరికేవి కదా!!**

చాలాసార్లు అవిశ్వాసమే పాపం చెయ్యడానికి మూలకారణమవుతుంది. యూదా ఇస్కరియోతు అనే శిష్యుడు యేసుప్రభువును ముప్ఫై వెండి నాణేలకు అమ్మేయడానికి కారణం, మూడున్నరేళ్లు ఆయనతో కలిసి జీవించినా ప్రభువుపట్ల, ఆయన బోధలపట్ల అతనికి విశ్వాసం కలుగకపోవడమే! అందుకే అతను ప్రభువుకు ద్రోహం ఒడిగట్టి, పాపం చేశాడు. యేసుక్రీస్తుకు ఉన్న ప్రజాదరణ, జనాకర్షణ శక్తి సాయంతో రోమా సామ్రాజ్యాన్ని ఎలా కూలదోయాలన్న దురాశే తప్ప ... పగ, ప్రతీకారం, హింసావాదంతో నిండిన లోకాన్ని ప్రేమ, క్షమాపణతో నింపి ఒక దైవరాజ్యాన్ని సృష్టించాలన్న సదాశయంతో సాగుతున్న యేసుప్రభువు ఆత్మీయోద్యమ సన్నాహాలు, ప్రయాస అంత సన్నిహితంగా ఉన్నా యూదా బుర్రకు ఎక్కలేదు. రోమా సామ్రాజ్యాన్ని కూలదోస్తే మొత్తం సమాజం మారిపోతుందా? ప్రజలంతా శాంతితో నిండిపోతారా? అంతకన్నా దుర్మార్గమైన, దౌర్జన్యపూరితమైన మరో సామ్రాజ్యం వస్తుంది. కాని ప్రజల ఇక్కట్లు మాత్రం తీరవు, వారి పరిస్థితులు మారవు కదా? 'తిరుగుబాటుతో, దురాక్రమణతో, దౌర్జన్యంతో, హింసాత్మకతతో, అధికారంతో, ఆయుధాలతో సామ్రాజ్యాల్ని నిర్మించాలి కానీ, క్షమాపణ, ప్రేమతో నిర్మించడమేమిటి? అవి బలహీనుల లక్షణాలు కదా? ఇంతేనా ఇతనికి తెలిసింది?' అనుకున్నాడు యూదా. యేసు చెడ్డవాడని అతను ఎప్పుడూ అనుకోలేదు. కాకపోతే ఆయన బలహీనుడు, ఆయనవి రోమా మహా సామ్రాజ్యం ముందు దూదిలాగా తేలిపోయే సిద్ధాంతాలనుకున్నాడు. యేసు వల్ల ఇక లాభం లేదనుకొని ఆయన్ని అమ్మేశాడు. పైగా రోమా పాలకులు, యూదు మత నాయకులు కుమ్మక్కై యేసుకు మరణ శిక్ష విధిస్తారని కూడా అతడు అనుకోలేదు. ఎందుకంటే యూదు లేఖనాలు బాగా ఎరిగిన మేధావిగా... మరణశిక్షకు తగిన నేరమేదీ యేసు ప్రభువు ఏమీ చెయ్యలేదని యూదాకు బాగా తెలుసు. కాని ఆయనకు మరణ శిక్ష విధించి అత్యంత క్రూరంగా శిలువ వేసి అమలు జరుపుతుంటే, కొరడాలతో కొట్టేవారిని, మొహం మీద ఉమ్మేసేవారిని, అన్యాయంగా దుయ్యబట్టేవారిని అంతకన్నా దౌర్జన్యపూరితంగా ఎదురాడి దూషించడం ఎంత సులభమో, 'వారిని క్షమించ'మంటూ దేవుణ్ణి ప్రార్థించడం ఎంత కష్టమో కొద్ది గంటల్లోనే అతనికి అర్థం అయింది!! తాను



చేసిన దానికి చింతిస్తూ వెంటనే యూదు అధికారుల వద్దకు పరుగెత్తుకెళ్ళి, నేను నిరపరాధి రక్తాన్ని చిందించానంటూ, ఆ ముప్ఫై నాణేలు వారికి తిరిగి ఇచ్చేసి, ఎంతగా ప్రాధేయపడినా లాభం లేకపోయింది. అప్పటికే బాగా ఆలస్యమైందని గ్రహించి, తన పాపానికి ప్రాయశ్చిత్తం లేదన్న భావనతో యూదా ఉరివేసుకొని చనిపోయాడు.

ఒకవైపు యేసుప్రభువు ఆత్మసమర్పణ చేసుకొని, సర్వలోక పాప పరిహారార్థం మొదలెట్టిన క్షమా ఉద్యమంలోకి... ఆయనకు కుడివైపున శిలువ వేసిన ఒక గజదొంగ ప్రభువును వేడుకొని, మొదటి సభ్యుడుగా చేరిపోయి, పరలోక ప్రవేశార్హతను పొందాడు. ప్రభువుకు అత్యంత సన్నిహితుడు, ఆయన శిష్యుడు అయినా, పశ్చాత్తాపం పొంది ఆ ఉద్యమంలో చేరే అవకాశం ఉన్నా దాన్ని వాడుకోలేకపోయిన అభాగ్యుడయ్యాడు యూదా. పశ్చాత్తాపంతో మళ్ళీ యూదుల వద్దకు పరుగెత్తే బదులు శిలువలో ఉన్న యేసు వద్దకు పరుగెత్తుకొని వచ్చి ఉంటే యూదాకు కూడా క్షమాపణ, పరలోక భాగ్యం తప్పక దొరికేవి కదా!!

మరో శిష్యుడైన పేతురు ఈ విషయంలోనే యూదా కన్నా తెలివైవాడు, ఆత్మీయ పరిజ్ఞానం కలవాడినని నిరూపించుకున్నాడు. యేసు ఎవరో తాను ఎరుగనంటూ ఆ రాత్రి కోడి కూయక ముందు ముమ్మారు బొంకిన పేతురు... ప్రభువు చూసిన ఒక్క చూపుతో తన పాపాన్ని తెలుసుకొని, సంతాపపడి, బయటికి వెళ్లి విలపిస్తూ ఏడ్చాడు (లూకా 22:62) తప్పు చేశానని యూదా బాధపడ్డాడు. తాను పాపం చేశానని పేతురు పశ్చాత్తాపంతో ఏడ్చాడు. అదే వారిద్దరికీ తేడా. క్షమాపణకు అదే అర్హత! గొప్ప మేధావి అయినా యూదాకు యేసు బోధల ఆంతర్యం, ప్రభువు హృదయం అర్థం కాలేదు. కాని పామరుడైనా యేసు హృదయాన్ని అర్థం చేసుకున్న పేతురు ప్రభువు సామ్రాజ్యంలో భాగం అయ్యాడు. యేసు హృదయం అర్థం కాకపోతే ఆయన ఉద్యమంలో భాగం కాలేము.. ఆయన ఉద్యమంలో భాగం కాకుండా విశ్వాసులం అసలే కాలేము.

# ఐకాన్‌స్టార్‌కు వైజాగ్‌లో గ్రాండ్ వెల్‌కమ్



పుష్ప చిత్రం ప్రపంచవ్యాప్తంగా సాధించిన బ్లాక్‌బస్టర్ విజయంతో పాటు ఆ చిత్రంలో ఐకాన్‌స్టార్ నట విశ్వరూపంకు ఫిదా అవ్వని వారు లేరు. ఈ చిత్రంతో ఆయనకు లభించిన పాపులారిటీతో ప్రపంచంలో ఏ మూలాన వెళ్లిన అల్లు అర్జున్ ఫ్యాన్స్ తారసపడతారు అనడంలో అతిశయోక్తి లేదు. అందుకే ఐకాన్‌స్టార్ ఎక్కడికి వెళ్లిన ఆయనకు అభిమానుల చేత గ్రాండ్ వెలకమ్ లభిస్తుంది. తాజాగా ఆయన నటిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్ షూటింగ్ ఏకధాటిగా జరుగుతుంది. బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటోన్న ఈ చిత్రాన్ని సుకుమార్ రైటింగ్స్ అసోసియేట్‌తో మైత్రీమూవీ మేకర్స్ నిర్మిస్తుంది. నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ నిర్మాతలు. కాగా ఈ చిత్రం తాజా షెడ్యూల్ ఈ రోజు నుంచి వైజాగ్‌లో ప్రారంభమైంది. అత్యంత కీలకంగా భావించే ఈ షెడ్యూల్‌లో కోసం వైజాగ్ వెళ్లిన ఐకాన్‌స్టార్‌కు అల్లుఅర్జున్‌కు అక్కడి అభిమానులు, గ్రాండ్ వెల్‌కమ్ చెప్పారు. ఎయిర్ పోర్టు నుంచి అభిమానులు బైక్ ర్యాలిగా బయలుదేరి తమ అభిమాన హీరో కనివినీ ఎరుగని వెల్‌కమ్ చెప్పారు. దారి పొడవున పూలవర్షం కురిపించారు. అభిమానులు ఆప్యాయతను చూసి ఐకాన్‌స్టార్ ఫిదా అయిపోయారు.




### ఎఫ్ఎన్‌సిసిలో శంకర్ జైకిషన్ డైమండ్ జూబ్లీ సందర్భంగా

# మ్యూజికల్ నైట్

ఇటీవలే హైదరాబాద్ ఫిలిం నగర్ లోని ఎఫ్ ఎన్ సి సి క్లబ్ లో ఆల్ ఇండియన్ బ్రిడ్జి 12వ టోర్నమెంట్ సందర్భంగా శంకర్ జైకిషన్ మధుర గీతాలను తలుచుకుంటూ ఓక కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎఫ్ ఎన్ సి సి ప్రెసిడెంట్ జి. ఆదిశేషగిరిరావు గారు, వైస్ ప్రెసిడెంట్ తుమ్మల రంగారావు గారు, సెక్రెటరీ ముళ్ళపూడి మోహన్ గారు, జాయింట్ సెక్రెటరీ వి. వి. ఎస్. ఎస్. పెద్దిరాజు గారు, ట్రెజరర్ బి. రాజశేఖర్ రెడ్డి గారు, మెంబర్స్ కాజా సూర్యనారాయణ గారు, బాలరాజు గారు, ఏడిద సతీష్ (రాజా) గారు, వరప్రసాద రావు గారు, సామా ఇంద్రపాల్ రెడ్డి గారు, ఫార్మర్ ప్రెసిడెంట్ డాక్టర్ కే. ఎల్. నారాయణ గారు, డైరెక్టర్ బి. గోపాల్ గారు, కల్చరల్ కమిటీ చైర్మన్ తమ్మిరెడ్డి భరద్వాజ్ గారు, శంకర్ జైకిషన్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఇంటర్నేషనల్ ఆర్గనైజర్ లక్ష్మి గారు, లక్ష్మి నారాయణ గారు, గురువారెడ్డి గారు తదితరులు పాల్గొన్నారు. శంకర్ జైకిషన్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఇంటర్నేషనల్ ఆర్గనైజర్ లక్ష్మి గారు మాట్లాడుతూ : ఫిలిం నగర్ కల్చరల్ సెంటర్ వారికి ఇంత అందమైన వేదిక ఇచ్చి ఈ కార్యక్రమం జరగడానికి సాయం చేసినందుకు ధన్యవాదాలు. శంకర్ జైకిషన్ అభిమాన సంగం 2014 లో స్థాపించడం జరిగింది. కారణం నేటి సినిమా పాటలలో మెలోడీ పాటలు తగ్గిపోయాయి. పాత రోజుల్లో పాటలు ఎంత మధురంగా ఉండేవో నేటి యువతకి తెలిసేలా చేయాలి. గోల్డెన్ ఎరా లో అన్ని పాటలు బావుండేవి, అందరూ బాగా చేసే వారు. వారిలో ఒకరైన శంకర్ జైకిషన్ పేరు పెట్టుకున్నాము. ఈ ఆర్గనైజేషన్ ద్వారా ప్రజలకు వైద్య సాయం చేయడం లాంటి ఎన్నో సేవ కార్యక్రమాలు చేస్తున్నాము. భారత దేశం లో ఓ యుద్ధ సమయంలో ఇందిరా గాంధీ గారు ఫండ్స్ అడిగినప్పుడు మొదటిగా శంకర్ జైకిషన్ గారు ముందుకు వచ్చారు. అందుకే ఆయన అంటే మాకు అభిమానం. అదేవిధంగా ఎంతోమందికి ఆపరేషన్ల కోసం సహాయం చేశారు. ఆలా ఆయన గురించి చెప్పాలి అంటే ఎన్నో ఉన్నాయి. అదే బాటలో మేము గతంలో కొన్ని కొంతమందికి సహాయం చేయడం జరిగింది. ఈ సంవత్సరం ఈశ్వర్ చంద్ర హాస్పిటల్స్ ద్వారా ప్లాస్టిక్ సర్జరీస్ ఆపరేషన్ కి సహాయం చేయాలనుకుంటున్నాం. ఒకపక్క మంచి మెలోడీ సాంగ్స్ అందిస్తూనే శంకర్ జై కిషన్ కష్టాల్లో ఉన్నవారికి పేదలకు చేసిన సహాయాన్ని కొనియాడారు. గురువారెడ్డి గారు చాలా మంచి వైద్యులు అంటూ ఆయన సేవలను మెచ్చుకున్నారు.

# "ఫ్యామిలీ స్టార్" సెకండ్ సింగిల్ లిరికల్

స్టార్ హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న క్రేజీ ఫిల్మ్ "ఫ్యామిలీ స్టార్". ఈ సినిమాలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్ గా నటిస్తోంది. "ఫ్యామిలీ స్టార్" సినిమాను ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ లో స్టార్ ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. హోల్ సమ్ ఎంటర్ టైనర్ గా సక్సెస్ ఫుల్ డైరెక్టర్ పరశురామ్ పెట్ల రూపొందిస్తున్నారు. "ఫ్యామిలీ స్టార్" చిత్రానికి క్రియేటివ్ ప్రొడ్యూసర్ గా వాసు వర్మ వ్యవహరిస్తున్నారు. ఈ సినిమా ఏప్రిల్ 5వ తేదీన గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఇవాళ ఈ సినిమా సెకండ్ సింగిల్ అనౌన్స్ మెంట్ చేశారు.

"ఫ్యామిలీ స్టార్" సెకండ్ సింగిల్ 'కళ్యాణి వచ్చా వచ్చా..' లిరికల్ సాంగ్ ను రేపు విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ పాట వెడ్డింగ్ సెలబ్రేషన్స్ లో విజయ్ దేవరకొండ, మృణాల్ ఠాకూర్ పై చిత్రీకరించిన బ్యూటిఫుల్ డ్యూయెట్ గా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజ్ చేసిన టైటిల్ గ్లింప్స్, పోస్టర్స్, నందనందనా లిరికల్ సాంగ్ కు ఆడియెన్స్ నుంచి హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్ టైనర్ గా తెరకెక్కిన "ఫ్యామిలీ స్టార్" సినిమా థియేటర్స్ లో ఎంజాయ్ చేసేందుకు అన్ని వర్గాల ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు



# 'గామి' మంచి చిత్రాలు చేయగలమనే నమ్మకాన్ని ఇచ్చింది

### నిర్మాత కార్తీక్ శబరీష్

మాస్ కా దాస్ విశ్వక్ సేన్ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 'గామి'. విద్యాధర్ కాగిత దర్శకత్వంలో కార్తీక్ కుల్ట్ క్రియేషన్స్‌పై కార్తీక్ శబరీష్ నిర్మించిన ఈ చిత్రంలో చాందినీ చౌదరి కథానాయిక. ఈ సినిమాకు క్రౌడ్ ఫండ్ చేశారు. వి సెల్యులాయిడ్ సమర్పణలో మార్చి 8నప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులని అద్భుతంగా అలరించి, విమర్శకుల ప్రశంసలని అందులోని ఘన విజయాన్ని సాధించింది. 'గామి' ప్రస్తుతం అద్భుతమైన కలెక్షన్స్ తో అన్ని చోట్లా సక్సెస్ ఫుల్ గా రన్ అవుతున్న నేపధ్యంలో నిర్మాత కార్తీక్ శబరీష్ విలేకరుల సమావేశంలో పాల్గొని చిత్ర విశేషాలని పంచుకున్నారు. మా లాంటి కొత్త వారికి సినిమా చేసిన తర్వాత అది విడుదల చేయడమే పెద్ద విజయం. లాంటింది 'గామి'కి అన్ని చోట్లా నుంచి అద్భుతమైన ప్రశంసలు దక్కడం చాలా బలాన్ని ఇచ్చింది. సినిమా విజయం సాధించడంతో ప్రశంసలు దక్కడం మరిన్ని మంచి చిత్రాలు చేయగలమనే నమ్మకాన్ని ఇచ్చింది. ఈ సందర్భంగా ప్రేక్షకులందరికీ ధన్యవాదాలు. నేను తమాడ మీడియంలో షో ప్రొడ్యూసర్ గా షార్ట్ ఫిలిమ్స్ కి పని చేసేవా%న%డిని. అక్కడ చాలా మంది ఎన్ఆర్ఐ లు తమ పేరు చూసుకోవాలనే ఇష్టంతో షార్ట్ ఫిల్మ్ ని నిర్మించేవారు. ఇలాంటి వారందరిని ఒక్క చోటికి చేర్చి ఒక సినిమా తీస్తే బావుటుందనే ఆలోచన వచ్చింది. 'మను' అలా చేసిన చిత్రమే మను. గామి చిత్రానికి కూడ అదే స్ఫూర్తి. అంతకుముందు దర్శకుడు విద్యాధర్ తో



షార్ట్ ఫిలిమ్స్ చేశా. తనతో మంచి అనుబంధం వుండేది. కలసి 'గామి' సినిమా చేయాలని నిర్ణయించుకోవడంతో ఈ జర్నీ మొదలైయింది.




# "షరతులు వర్తిసాయి" లిరికల్ సాంగ్

చైతన్య రావు, భూమి శెట్టి జంటగా నటించిన చిత్రం "షరతులు వర్తిస్తాయి". కుమారస్వామి(అక్షర) దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని స్టార్ లైట్ స్టూడియోస్ బ్యానర్‌పై నాగార్జున సామల, శ్రీష్ కుమార్ గుండా, డాక్టర్ కృష్ణకాంత్ చిత్తజల్లు నిర్మించారు. "షరతులు వర్తిస్తాయి" సినిమా ఈ నెల 15న థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఇవాళ ఈ సినిమా నుంచి 'తురుమై వచ్చేయ్..' లిరికల్ సాంగ్ ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేతుల మీదుగా రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ – "షరతులు వర్తిస్తాయి" సినిమా పోస్టర్స్, సాంగ్స్ చూపించారు. కంటెంట్ చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంది. కరీంనగర్ నేపథ్యంగా సినిమా చేయడం సంతోషకరం. తెలంగాణ నేపథ్యంగా మరిన్ని సినిమాలు రావాలని ఆశిస్తున్నా. ఈ సినిమాలోని తురమై వచ్చేయ్ పాట రిలీజ్ చేశాను. ఈ పాట వినగానే నచ్చేలా ఉంది. "షరతులు వర్తిస్తాయి" సినిమా హిట్ కావాలని కోరుకుంటున్నా. మూవీ టీమ్ కు ఆల్ ది బెస్ట్. అన్నారు.

హీరో చైతన్య రావ్ మాట్లాడుతూ – మా "షరతులు వర్తిస్తాయి" సినిమా నుంచి తురుమై వచ్చేయ్ లిరికల్ సాంగ్ ను కేటీఆర్ గారి చేతుల మీదుగా రిలీజ్ చేసుకోవడం హ్యాపీగా ఉంది. ఈ పాటకు సినిమాలో మంచి ఇంపార్టెన్స్ ఉంటుంది. సమస్యను ఎదిరించే క్రమంలో హీరో ఎలాంటి తెగువ చూపించాడు అనేది ఈ పాటలో ఇన్ స్పైరింగ్ గా తెరకెక్కించారు. అన్నారు.

### జరిగిన చరిత్రను తెరపైకి తీసుకు రావాలనే

# ప్రయత్నం చేశాను : యాటా సత్యనారాయణ

బాబీ సింహా, వేదిక, అనుష్య త్రిపాఠి, ప్రేమ, ఇంద్రజ, మకరంద్ దేశ్ పాండే నటీనటులుగా సమర్ వీర్ క్రియేషన్స్ బ్యానర్‌పై యాటా సత్యనారాయణ దర్శకత్వంలో గూడూరు నారాయణ రెడ్డి నిర్మించిన చిత్రం 'రజాకార్'. మార్చి 15న ఈ చిత్రాన్ని దక్షిణాది భాషలైన తెలుగు, తమిళ, కన్నడ, మలయాళంతో పాటు మరాఠీ, హిందీ భాషల్లోనూ సినిమాను విడుదల చేయనున్నారు. తాజాగా ఈ చిత్రా నికి సంబంధించిన విశేషాలను దర్శకుడు యాటా సత్యనారాయణ మీడియాతో పంచు కున్నారు. ఆయన చెప్పిన సంగతులివే.. చరిత్ర ఆధారంగా ఈ చిత్రాన్ని తీశాను. మన జీవిత చరిత్రను ఉన్నది ఉన్నట్టుగా తీశాం. అలాంటి సినిమాకు, అలాంటి చరిత్రకు రేటింగ్ ఇవ్వడం కరెక్ట్ కాదని పించింది. అందుకే రేటింగ్స్ ఇవ్వొద్దు అన్నాను. సినిమా నచ్చలేదని, దర్శకుడు బాగా చేయలేదని విమర్శించే హక్కు అందరికీ ఉంటుంది.

చిన్నతనం నుంచీ నాకు సినిమాలంటే పిచ్చి. పైగా మన చరిత్రను చెప్పాలని కోరిక ఉండేది. నాకు ఈ నిర్మాతతో పదేళ్ల నుంచి పరిచయం ఉంది. కానీ ఆయనకు సినిమాల్లోకి రావాలనే కోరిక లేదు. కానీ కొన్నేళ్లకు ఓ మంచి సినిమా తీయాలని, చరిత్రలో నిలిచిపోవాలనే సినిమా తీయాలని అన్నారు. రజాకార్ సినిమా చేద్దామని అన్నాను. ఆయన కూడా ఓకే అన్నారు. బడ్జెట్ సెట్ అవ్వదేమో అనుకున్నా. కానీ ఆయనే పట్టుబట్టి తీద్దామని అన్నారు. అలా రజాకార్ మొదలైంది. మా నిర్మాత ఓ రాజకీయ నాయకుడు కాబట్టి కొందరు కాంట్రవర్సీ చేస్తున్నారేమో. కానీ నేను ఓ క్రియేటర్‌గా అలా ఆలోచించడం లేదు. చరిత్రను చూపించాను. మన చరిత్ర చెప్పాలనుకున్నాను.. తెరపైకి తీసుకొచ్చాను. రేపు సినిమా చూశాక అది కాంట్రవర్సీ కాదని అందరికీ అర్థం అవుతుంది.



## వివేకా హత్య కేసులో కీలక పరిణామం

### దేవిరెడ్డికి షరతులతో బెయిల్ మంజూరు

హైదరాబాద్,మార్చి11(వెలుతురు): మాజీ మంత్రి వైఎస్ వివేకా హత్య కేసులో కీలక నిందితుడు దేవిరెడ్డి శివశంకర్ రెడ్డికి బెయిల్ మంజూరు అయ్యింది. దేవిరెడ్డికి తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రెండు లక్షల పూచీకత్తు సమర్పించాలని ధర్మాసనం ఆదేశించింది. ప్రతి సోమవారం సీబీఐ పోలీస్ స్టేషన్ ముందు హాజరుకావాలని తెలిపింది. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోకి ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రవేశించొద్దని హైకోర్టు షరతు విధించింది. వీటితో పాటు దేవిరెడ్డి పాస్ పోర్ట్‌ను సరెండర్ చేయాలని హైకోర్టు ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో మంగళవారం దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి జైలు నుంచి విడుదలయ్యే అవకాశం ఉంది.

## రామానాయుడు స్టూడియో భూముల అమ్మకం

### స్టే పొడిగించిన సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ,మార్చి11(వెలుతురు): విశాఖ రామానాయుడు స్టూడియోపై సుప్రీంకోర్టు స్టే పొడిగించింది.ఈ మేరకు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. స్టూడియో భూముల అమ్మకాలపై సుప్రీంకోర్టులో సోమవారం నాడు విచారణ జరిగింది. విచారణలో భాగంగా స్టూడియో భూముల అమ్మకాలపై పలు అంశాలను కోర్టు దృష్టికి పిటీషనర్లు తీసుకువచ్చారు. వాదనలు విన్న అనంతరం స్టూడియో భూముల అమ్మకాలపై స్టేను పొడిగించింది. తదుపరి విచారణను ఆరు వారాలకు సుప్రీం ధర్మాసనం వాయిదా వేసింది. రామానాయుడు స్టూడియోకి ఇచ్చిన భూముల అమ్మకానికి ఏపీ ప్రభుత్వం ప్రయత్నాలపై గతంలో సుప్రీం స్టే విధించింది.

రామానాయుడు స్టూడియో భూములపై ఏపీ ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసింది. ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌పై సమాధానమిచ్చేందుకు సమయం కావాలని పిటీషనర్ వెలగపూడి తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. అంతవరకూ గతంలో ఇచ్చిన స్టేని కొనసాగించాలని కూడా పిటీషనర్ వెలగపూడి కోరారు. వెలగపూడి అభ్యర్థనను జస్టిస్ అభయ్‌ఓకా నేతృత్వంలోని ధర్మాసనం అంగీకరించింది. దాంతో తదుపరి విచారణను 6 వారాలకు సుప్రీం ధర్మాసనం వాయిదా వేసింది.

## పేదల కష్టాలు తెలుసుకున్న రాహుల్

### ఎస్సీ, ఎస్టీ, బీసీలకు న్యాయం జరగాలి : మీడియా సమావేశంలో విహెచ్

న్యూఢిల్లీ,మార్చి11(వెలుతురు): ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పాదయాత్రలో రైతులు, పేదల కష్టాలు తెలుసుకుంటూ ముందుకు వెళ్తున్నారని కాంగ్రెస్ మాజీ ఎంపీ. వి హనుమంతరావుతెలిపారు. సోమవారం నాడు ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఎస్సీ, ఎస్టీ, బీసీలకు న్యాయం జరగాలని రాహుల్ గాంధీ చెప్పారన్నారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేస్తే మన జీవితాలు బాగుంటాయని చెప్పారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 50 శాతం రిజర్వేషన్ డెడ్ లైన్ తీసేసి, రిజర్వేషన్ పెంచుతామని రాహుల్ చెప్పారని అన్నారు. ఆయన తీసుకున్న నిర్ణయాన్ని గ్రామ గ్రామానికి తీసుకెళ్లాలని తెలిపారు. తెలంగాణలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పర్యటిస్తారని తెలిసింది. తెలంగాణలోని బీసీలకు ప్రధాని మోదీ ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో పర్యటించే ముందు బీసీలకు రిజర్వేషన్లపై సరైన హామీ ఇవ్వాలని కోరారు. గతంలో ప్రధానిని తాను కలిసిన సమయంలో బీసీలకు రిజర్వేషన్లు గురించి మాట్లాడితే ఇంతవరకు ఎలాంటి హామీ ఇవ్వలేదని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఓబీసీల రిజర్వేషన్ పెంచాలని హనుమంతరావు డిమాండ్ చేశారు.

## బ్రెయిన్ డెడ్‌కు గురయిన ఇద్దరు వ్యక్తులు

### అవయవ దానానికి ముందుకు వచ్చిన కుటుంబాలు


హైదరాబాద్,మార్చి11(వెలుతురు): ఇద్దరు వ్యక్తులు బ్రెయిన్‌డెడ్‌కు గురయ్యారు. వారిద్దరికి చెందిన అవయవాలను దానం చేసి వారి కుటుంబ సభ్యులు గొప్ప మనసు చాటుకున్నారు. బ్రెయిన్ డెడ్‌కు గురైన వారిలో ఒకరు రైతు కాగా, మరొకరు పోలీసు కానిస్టేబుల్. కరీంనగర్ జిల్లాకు చెందిన హెడ్ కానిస్టేబుల్ గంగాధర అంజయ్య(49) మార్చి 2వ తేదీన బైక్ ప్రమాదానికి గురయ్యాడు. దీంతో అంజయ్యను కరీంనగర్‌లోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడ్నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం సోమాజిగూడ లోని యశోద ఆస్పత్రికి తరలించారు. ఐసీయూలో నాలుగు రోజులు ఉంచి చికిత్స అందించారు. మార్చి 10వ తేదీన మధ్యాహ్నం 12:15 గంటల సమయంలో అంజయ్య బ్రెయిన్‌డెడ్‌కు గురైనట్లు వైద్యులు నిర్ధారించారు. నల్లగొండ జిల్లాలోని దోనకల్ గ్రామానికి చెందిన 28 ఏండ్ల యాశ చిత్తరంజన్ రెడ్డి డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. అతను రైతు కూడా. మార్చి 5వ తేదీన ఆయనకు తీవ్రమైన తలనొప్పి రావడంతో కుటుంబ సభ్యులు నల్లగొండలోని ఓ ఆస్పత్రికి తరలించారు. అక్కడ్నుంచి మలక్‌పేటలోని యశోదకు తరలించారు. నాలుగు రోజుల పాటు ఐసీయూలో ఉంచినప్పటికీ అతని ఆరోగ్యం మెరుగుపడలేదు. మార్చి 9వ తేదీన మధ్యాహ్నం 2:05 గంటలకు బ్రెయిన్ డెడ్‌కు గురైనట్లు వైద్యులు తెలిపారు. ఇక ఈ ఇద్దరు బ్రెయిన్ డెడ్‌కు గురి కావడంతో వారి అవయవాలను దానం చేసేందుకు జీవన్ దాన్ సంస్థ కుటుంబ సభ్యులను ఒప్పించింది. ఇద్దరికి సంబంధించిన కిడ్నీలు, కార్నియాతో పాటు లివర్‌ను దానం చేసేందుకు కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారు. ఇద్దరి నుంచి 9 అవయవాలను దానం చేసి గొప్ప మనసు చాటుకున్నారు.

## స్వామి సన్నిధిలోనే భట్టికి అవమానం

### సిఎం రేవంత్ క్షమాపణలు చెప్పాల్సిందే

### ఎమ్మెల్సీ కవిత డిమాండ్

నల్లగొండ,మార్చి11(వెలుతురు):
సీఎం రేవంత్‌రెడ్డి యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కొండా సురేఖను అవమానించారని బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. ఇది చాలా దౌర్భాగ్యమని.. సీఎం వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. నల్గొండ జిల్లా కేంద్రంలో ఆమె సోమవారం మీడియా సమావేశం



నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అసెంబ్లీ లో పూలే విగ్రహం పెట్టాలని స్పీకర్‌కు వినతిపత్రం ఇస్తే ఆనాడు కూడా దళితుడుకి వినతిపత్రం ఇచ్చారని రేవంత్ అవమానించారని గుర్తు చేశారు. అప్పుడు ఓపికపట్టామని.. ఇవాళ సాక్షాత్తు యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సాక్షిగా భట్టి విక్రమార్కను అవమానించారన్నారు. సీఎం వెంటనే భట్టి విక్రమార్క, కొండా సురేఖలకు క్షమాపణలు చెప్పాలన్నారు. ఇవాళ మహిళలకు 47శాతం రిజర్వేషన్లతో ఉద్యోగాలు ఇచ్చామని రేవంత్‌రెడ్డి అబద్దాలు చెప్పారన్నారు. గురుకులాల్లో 85శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ఆనాడు కేసీఆర్ జీవో ఇచ్చారని.. దాన్ని కాంగ్రెస్ తీసివేసిందన్నారు. సీఎం చెప్పేవన్నీ అబద్ధాలేనని.. యువతను మభ్యపెట్టాలని చూస్తున్నారన్నారు. విద్యార్థులను మోసం చేయొద్దని.. బీసీలకు మేనిఫెస్టోలో చెప్పిన విధంగా రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అందు కోసమే రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కులగణన విషయంలో కాలయాపన చేయొద్దని.. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిందేనన్నారు. ఖచ్చితంగా లోకల్ బాడీ ఎన్నికలకు ముందే 42శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. అందరికీ అండగా తాము అండగా ఉంటామని.. జై భీం.. జై బీసీ, జై పూలే నినాదంతో ముందుకెళ్తామని స్పష్టం చేశారు.

# హుస్సేన్‌సాగర్ అలలపై లేజర్ ఆధారిత సౌండ్ అండ్ లైట్ షో

### ప్రజలకు అంకితం కానున్న మరో కొత్త ప్రాజెక్టు

హైదరాబాద్,మార్చి11(వెలుతురు):
కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చొరవతో భాగ్యనగరంలో పర్యాటకానికి సంబంధించిన మరో కొత్త ప్రాజెక్టు ప్రజలకు అంకితం కానుంది. అత్యాధునిక సాంకేతికతతో వాటర్ స్క్రీన్, మ్యూజికల్ ఫౌంటేన్ పై లేజర్ ఆధారిత సౌండ్ అండ్ లైట్ షోను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నేడు సాయంత్రం 5 గంటలకు ప్రారంభించనున్నారు. ఈ లైట్ అండ్ సౌండ్ షోలో.. ప్రపంచంలోనే అత్యంత ఆకర్షణీయమైన 'కోహినూర్' వజ్రం గురించిన కథ కూడా ఉంటుంది. తెలంగాణ భూముల్లోనే కోహినూర్ వజ్రం లభించిన సంగతి తెలిసిందే. తెలంగాణ నుంచి మొదలైన కోహినూర్ కథ.. భిన్న సంస్కృతులు, వివిధ ఖండాలను దాటి చేసి ప్రయాణాన్ని వాటర్ స్క్రీన్ పై రంగుల రంగుల లేజర్ వెలుతురులో వివరించనున్నారు. ఈ కథను రాజ్యసభ ఎంపీ, సినీ రచయిత శ్రీ విజయేంద్ర ప్రసాద్ పర్యవేక్షణలో.. ప్రముఖ రచయిత SS కంచి రాశారు. ప్రముఖ నేపథ్య గాయని (ప్లే బ్యాక్ సింగర్) శ్రీమతి సునీత గాత్రాన్ని అందించగా.. ప్రముఖ సంగీత దర్శకుడు వందేమాతరం శ్రీనివాస్ సంగీతాన్ని అందించారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో అక్కడి చారిత్రక ప్రాధాన్యతను వివరిస్తూ.. సౌండ్ అండ్ లైట్ షోస్ ఉన్నాయి. కానీ.. ఓ చెరువు అలలపై లేజర్ ఆధారిత సౌండ్ అండ్ లైట్ షో ఏర్పాటు చేయడం దేశ చరిత్రలోనే ఇది మొదటిసారి. కోహినూర్ కథతోపాటుగా.. తెలంగాణ కథ, ఇక్కడి సంస్కృతి, దేశ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ ఈ షోను డిజైన్ చేశారు. ఈ షో పర్యాటకులను అమితంగా ఆకట్టుకోనుంది. దీంతోపాటుగా ఈ లేజర్ షోకు వచ్చే పర్యాటకులకు సరైన సైనేజెస్ (సూచికలు), 800 నుంచి 1000 మంది కూర్చునేలా సీటింగ్ ఏర్పాట్లున్నాయి. ఇందుకోసం అన్ని వసతులతో కూడిన గ్యాలరీని ఏర్పాటుచేశారు. దీన్ని కూడా కేంద్రమంత్రి ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక మంత్రి జూపల్లి కృష్ణారావు, ఇతర అధికారులు పాల్గొనను న్నారు.రొబోటిక్ నాజిల్స్ అండ్ లైటింగ్: వెయ్యికి పైగా రొబోటిక్ నాజిల్స్, DMX ప్రొటోకాల్‌తో కూడిన అడ్వాన్స్‌డ్ అండర్ వాటర్ లైటింగ్ సిస్టమ్స్ ద్వారా అద్భుతమైన రంగు రంగుల లైట్లు ఆకర్షణీయంగా కనిపిస్తాయి. లేజర్ టెక్నాలజీ: ఆకర్షణీయమైన లేజర్ రంగుల కోసం.. మూడు 40%ఔ =+దీ% లేజర్స్ ను ఏర్పాటుచేశారు. గ్యాలరీ, రూఫ్ టాప్ రెస్టారెంట్: 800 నుంచి 1000 మంది కూర్చునేలా సీటింగ్



గ్యాలరీ, సంజీవయ్య పార్క్, మల్టీ మీడియా షోను పనోరమిక్ వ్యూ కోసం రూఫ్ టాప్ రెస్టారెంట్ ఏర్పాటుచేశారు. %ఎణ% ప్రొజెక్షన్: ఒక్కొక్కటి 34వేల ల్యుమెన్స్ సామర్థ్యం గల 3 HD ప్రొజెక్టర్స్ ద్వారా.. వాటర్ స్క్రీన్ పై స్పష్టమైన, ఆకర్షణీయమైన ప్రొజెక్షన్ ఉండేలా ఏర్పాట్లున్నాయి. బీమ్ మూవింగ్ హెడ్‌లైట్స్ ద్వారా.. విజువల్ ఎఫెక్ట్ అందంగా ఉండనుంది.కథాపరమైన వర్ణణ: కోహినూర్ వజ్రానికి సంబంధించన కథ, ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు, దేశ స్వాతంత్ర్య సంగ్రామం వంటి ఘట్టాలను సాగర్ అలలపై అందమైన లైటింగ్ ప్రొజెక్షన్ ద్వారా.. పర్యాటకులను ఆకట్టుకునేలా వివరిస్తారు. దీనికితోడు 5.1 డాల్బీ స్టయిల్ సరౌండ్ సౌండ్ సిస్టమ్ ద్వారా ఆడియో ఎక్స్‌పీరియన్స్ కూడా చాలా స్పష్టంగా ఉండబోతోంది. రికార్డ్–బ్రేకింగ్ వాటర్ ఫౌంటేన్: 260 అడుగుల ఎత్తు, 540ఐ130 డైమెన్షన్ తో దేశంలోనే.. అతిపెద్ద, అతి ఎత్తయిన వాటర్ ఫౌంటేన్.. ఈ ప్రాజెక్టులో వినియోగిస్తున్నాయి.

## కొత్త ఎన్నికల కమిషనర్ల నియామకంపై సుప్రీంకోర్టులో కాంగ్రెస్ పిల్

న్యూఢిల్లీ,మార్చి11(వెలుతురు): సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ ముందు ఎన్నికల కమిషనర్ అరుణ్ గోయెల్ రాజీనామా చేయడంతో కొత్త వివాదం తెరపైకి వచ్చింది. గత నెలలో మరో ఎన్నికల కమిషనర్ అనూప్ చంద్ర పాండే పదవీ విరమణ చేశారు. దీంతో ప్రస్తుతం కేంద్ర ఎన్నికల కమిషనర్‌గా రాజీవ్ కుమార్ ఒక్కరే మిగిలారు. ఈ వారంలోనే లోక్ సభ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో మార్చి 15లోపు ఇద్దరు ఎన్నికల కమిషనర్లను నియమించాలని కేంద్రం భావిస్తోందని తెలుస్తోంది. ఎన్నికల కమిషనర్ల ఖాళీలను భర్తీ చేసేందుకు కసరత్తు ప్రారంభించింది. సాధారణంగా ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో కమిటీ .. కొత్త ఎన్నికల కమిషనర్లను నియమిస్తోంది. ఈ కమిటీలో ప్రధానితోపాటు లోక్ సభలో ప్రతిపక్ష నేత, కేంద్ర మంత్రి సభ్యులుగా ఉన్నారు. ప్రధాని మోదీ, కాంగ్రెస్ లోక్ సభా పక్ష నేత అధీర్ రంజన్ చౌధరి, కేంద్ర మంత్రి కొత్త కమిషనర్లు ఎంపిక చేయాల్సి ఉంది. అయితే ఈ ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ అభ్యంతరం తెలుపుతోంది. 2023లో ఇచ్చిన సుప్రీంకోర్టు తీర్పును పాటించాలని కోరుతోంది. ఈ క్రమంలోనే కాంగ్రెస్



సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఎన్నికల కమిషనర్ల నియామకంపై మధ్య ప్రదేశ్ కు చెందిన కాంగ్రెస్ నాయకుడు జయా ఠాకూర్ సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. 2023లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారమే ఈ నియామకాలు చేపట్టాలని కోరారు.ఎన్నికల కమిషనర్ల నియామకాలపై 2023 మార్చిలో సర్వోన్నత న్యాయస్థానం కీలక తీర్పు ఇచ్చింది. ఈ ప్రక్రియపై పార్లమెంట్ లో చట్టం చేసే వరకు ప్రధాని, లోక్ సభ విపక్ష నేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కలిసి సీఈసీ, ఈసీలను ఎంపిక చేయాలని ఆదేశాలు ఇచ్చింది. 2023 డిసెంబర్ లో ఎన్నికల కమిషనర్ల నియామకాలపై కేంద్ర కొత్తం చట్టం అమల్లోకి తీసుకొచ్చింది. ఈసీల ఎంపిక కమిటీలో సీజేఐ స్థానంలో కేంద్ర మంత్రికి స్థానం కల్పించింది. అయితే ఈ చట్టాన్ని ప్రతిపక్ష పార్టీలు వ్యతిరేకించాయి. కేంద్ర ప్రభుత్వానికి అధికారం ఎక్కువగా ఉంటే ఎన్నికల సంఘానికి స్వేచ్ఛ ఉండదని మండిపడ్డాయి. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ వేశాయి. దీనిపై ఏప్రిల్ లో సుప్రీంకోర్టు విచారణ చేపట్టనుంది.

## 42 స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించిన మమతా బెనర్జీ

బహరామ్‌పుర్,మార్చి11(వెలుతురు):
పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి మమతాబెనర్జీ సంచలన నిర్ణయం తీసుకున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఒంటరిగా వెళ్లాలని నిర్ణయించుకున్న దీదీ.. రాష్ట్రంలోని 42 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. అందులో మాజీ క్రికెటర్ యూసఫ్ పఠాన్, ప్రస్తుత ఎంపీ మహువా మొయిత్రా పేర్లు కూడా ఉన్నాయి. మొత్తం 8 మంది సిట్టింగ్ ఎంపీలకు తిరిగి దక్కలేదు. టికెట్ దక్కని వారిలో ఎంపీ నుస్రత్ జహాన్ కూడా ఉన్నారు. బహరామ్‌పుర్ నుంచి మాజీ క్రికెటర్ యూసుఫ్ పఠాన్ బరిలో దిగనున్నారు. హుగ్లీ నుంచి నటి రచనా బెనర్జీకి అవకాశం కల్పించారు. ఆమె తెలుగులో బావగారు బాగున్నారా..?తో పాటు మూవీస్‌లో హీరోయిన్‌గా నటించారు. ఇక అవినీతి ఆరోపణలపై పార్లమెంటు సభ్యత్వం కోల్పోయిన మహువా మొయిత్రా



మరోసారి కృష్ణానగర్ నుంచి పోటీ చేయనున్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో ఒక స్థానం నుంచి పోటీకిగానూ సమాజ్‌వాదీ అధినేత అఖిలేశ్ యాదవ్‌తో చర్చలు జరుపుతున్నట్లు మమతా తెలిపారు. అస్సాం, మేఘాలయాలోనూ పోటీ చేస్తామన్నారు. లోక్‌సభ ఎన్నికల కోసం పశ్చిమబెంగాల్‌లో ఎవరితోనూ పొత్తులు లేవని మమతాబెనర్జీ స్పష్టం క్లారిటీ ఇచ్చారు. రాష్ట్రంలోని మొత్తం 42 పార్లమెంట్ నియోజకవర్గాల్లో టీఎంసీ అభ్యర్థులు పోటీలో ఉంటారన్నారు. అదేసమయంలో మమతాబెనర్జీ ఆదివారం లోక్‌సభ ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో మెగా ర్యాలీ ద్వారా మమతా బెనర్జీ ఎన్నికల ప్రచార శంఖారావాన్ని పూరించారు. దీదీ ర్యాలీకి రాష్ట్ర నలుమూలల నుంచి లక్షలాది మందిని టీఎంసీ సమీకరించింది. కేంద్ర ప్రభుత్వం బెంగాల్‌కు బకాయిలు విడుదల చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందంటూ ఫైర్ అయ్యారు. బెంగాలోని 42 స్థానాల్లో బీజేపీని ఓడించి తీరుతామని దీదీ శపథం చేశారు.

## టీ-శాట్ సీఈఓగా బాధ్యతలు చేపట్టిన వేణుగోపాల్ రెడ్డి

హైదరాబాద్,మార్చి11(వెలుతురు): తెలంగాణ స్కిల్, అకడమిక్ అండ్ ట్రైనింగ్ టి–శాట్ నెట్వర్క్ ఛానళ్ల చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ ఐటీ శాఖ అదనపు కార్యదర్శి కిరణ్ కుమార్, ఇతర సీనియర్ జర్నలిస్టుల సమక్షంలో జరిగిన కార్యక్రమంలో వేణుగోపాల్ రెడ్డి.. బాధ్యతలు తీసుకున్నారు. ప్రభుత్వ రంగ ఛానళ్లలో నెంబర్ వన్‌గా టీ–సాట్ ను తీర్చిదిద్దడమే లక్ష్యమని వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. ప్రజా ప్రభుత్వ ఆకాంక్షలు నెరవేర్చే దిశగా ఛానల్ విస్తరణ ఉంటుందని ఆయన తెలిపారు. ఇప్పటికే అకడమిక్, కాంపిటేటివ్ రంగాల్లో అందిస్తున్న సేవల్ని మరింత విస్తృతపర్చటం సహా.. విద్య, వైద్యం, వ్యవసాయం, శాస్త్ర, సాంకేతికత రంగాల్లోకి టి–సాట్ నెట్వర్క్ తీసుకెళ్తామని తెలిపారు, ప్రస్థుతం నడుస్తున్న నిపుణ, విద్యా ఛానళ్లకు అదనంగా మరిన్ని చానళ్లను తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తామన్నారు వేణుగోపాల్ రెడ్డి.ప్రభుత్వరంగ ఛానళ్లలో నెంబర్ వన్‌గా టీ–సాట్‌ను తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు వేణుగోపాల్‌రెడ్డి.

తెలంగాణ స్కిల్, అకడమిక్ అండ్ ట్రైనింగ్ టి–శాట్ నెట్వర్క్ ఛానళ్ల చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా ఆయన బాధ్యతలు స్వీకరించారు. ప్రజాప్రభుత్వ ఆకాంక్షలు నెరవేర్చే దిశగా ఛానల్ విస్తరణ ఉంటుందని బిగ్‌టీవీ ఇంటర్వ్యూలో తెలిపారు. నిపుణ, విద్యా ఛానళ్లకు అదనంగా మరిన్ని చానళ్లను తీసుకువస్తామని తెలిపారు. బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి సీనియర్ జర్నలిస్ట్. జర్నలిజంలో ఆయనకు 17 సంవత్సరాల అనుభవం ఉంది. నాగర్ కర్నూల్ జిల్లా ఉప్పునూతల మండలం కొరటికల్ ఆయన స్వగ్రామం. విద్యార్థిగా ఉన్నపుడే ఆయన తెలంగాణ యూనివర్సిటీలో ఎన్ఎస్ యూఐ అధ్యక్షుడిగా పనిచేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలోనూ క్రియాశీలకంగా వ్యవహరించారు.

## షెహబాజ్ షరీఫ్ కేబినెట్‌లో 19 మందికి చోటు!

కరాచీ,మార్చి11(వెలుతురు):
పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తన మంత్రివర్గంలో చేర్చుకోవడానికి 19 మంది పేర్లను అధ్యక్షుడు అసిఫ్ అలీ జర్దారీకి సిఫార్సు చేశారు. మీడియా నివేదికల ప్రకారం, ఈ పేర్లను అధ్యక్షుడు అసిఫ్ అలీ జర్దారీ ఆమోదించినట్లయితే, వారు త్వరలో మంత్రిగా ప్రమాణం చేయవచ్చు.

డాన్ వార్తాపత్రిక ప్రకారం, అధ్యక్షుడు జర్దారీకి పంపిన లేఖలో 19 మంది పేర్లు ఉన్నాయి, ఇందులో 12 మంది జాతీయ అసెంబ్లీ సభ్యులు, ముగ్గురు సెనెటర్లు ఉన్నారు. ఒక రోజు ముందు కేబినెట్‌కు సంబంధించి ప్రధాని షరీఫ్ మారథాన్ సమావేశాన్ని నిర్వహించారు. డాన్ వార్తాపత్రిక కథనం ప్రకారం, పేర్లను ఖరారు చేయడానికి సమావేశం ఆదివారం అర్ధరాత్రి వరకు కొనసాగింది. 19 మంది సభ్యులతో కూడిన మంత్రివర్గాన్ని నియమించాల్సిందిగా అధ్యక్షుడు అసిఫ్ అలీ జర్దారీకి ప్రధాని షెహబాజ్ షరీఫ్ సూచించారు.సోమవారం లేదా మంగళవారం నాటికి కొత్త మంత్రుల జాబితాకు ఆమోదం లభిస్తే, ఈ మంత్రులు తక్షణమే ప్రమాణ స్వీకారం చేస్తారని ప్రధాన మంత్రి వర్గాలు పేర్కొన్నాయి.

మాజీ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్, మాజీ ఆర్థిక మంత్రి ఇషాక్ దార్, మాజీ ప్రణాళిక మంత్రి అహ్సాన్ ఇక్బాల్, మాజీ న్యాయ మంత్రి అజం నజీర్ తరార్, పెట్రోలియం శాఖ మాజీ సహాయ మంత్రి ముసాదిక్ మాలిక్ పేర్లు జాబితాలో ఉన్నాయి. ఇస్తేకామ్-ఎ-పాకిస్థాన్ పార్టీ నాయకుడు అలీమ్ ఖాన్, ముత్తాహిదా క్వామీ మూవ్‌మెంట్-పాకిస్తాన్‌కు చెందిన ఖలీద్ మక్బూల్ సిద్ధిఖీ కూడా మంత్రుల పేర్లలో ఉన్నారు.దీంతో పాటు మంత్రి పదవికి షాజా ఫాతిమా ఖ్వాజా పేరు కూడా ఉంది.

కేబినెట్‌లో చేర్చుకోవడానికి సిఫార్సు చేసిన ఏకైక మహిళ ఫాతిమా. పాకిస్థాన్ 24వ ప్రధానిగా పాకిస్థాన్ ముస్లిం లీగ్ అధ్యక్షుడు షెహబాజ్ షరీఫ్ మార్చి 4న ప్రమాణ స్వీకారం చేసిన సంగతి తెలిసిందే. అధ్యక్షుడు ఆరిఫ్ అల్వీ ఆయనతో పదవీ ప్రమాణం చేయించారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com